Pubilshed from Ananthapuramu
PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



మనిషి మనుగడలో
అతిముఖ్యమైనది
శాంతి, సుఖం,
సంతోషం, ఆర్థికాభివృద్ధి,
ఎదురుదల ఇలాంటివి
79970 39039
సాధించుటకు ఎదురయ్యే సమస్యలు, గృహవాస్తు,
జాతక దోషాలు, విద్య, పూజలు, హోమాలు ఇలా అనేక సందేహాల
నివృత్తి కోసం చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ శర్మగారు
లలితాంబిక పీఠ వ్యవస్థాపకులు,
మహామంత్రోపాసకులు, వాస్తు, జ్యోతిష్య పండితులు


అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 Vol.No.03 | సంచిక : 51 Issue No.51 | శనివారం Saturday | అక్టోబరు 18, 2025 18 October 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 18 Pages 18 | వెల : 3 రూ Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# ఖనిజాల విలువపై సమగ్ర అధ్యయనం చేయండి

## వడ్డెర్లకు మైనింగ్ లీజుల విధానం సిద్ధం చేయండి

- ఖనిజాలకు విలువ జోడింపుతోనే అదనపు ఆదాయం వస్తుంది
- శాటిలైట్, డ్రోన్ చిత్రాల ద్వారా విశ్లేషించండి
- ముఖ్యమంత్రి చంద్రబాబు

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :** రాష్ట్రంలో లభ్యం అవుతున్న ఖనిజాల విలువపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గనుల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఖనిజాలకు విలువ జోడింపుతోనే అదనపు ఆదాయం వస్తుందని సీఎం సూచించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో గనుల శాఖ, ఉచిత ఇసుక విధానంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మేజర్, మైనర్ మినరల్స్ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.3320 కోట్ల ఆదాయార్జనను లక్ష్యంగా పెట్టుకున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.



గతంతో పోలిస్తే 34 శాతం మేర అదనంగా గనుల శాఖ నుంచి ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మాంగనీస్ లాంటి మేజర్ ఖనిజాల ఉత్పత్తిలో 72 శాతానికి పైగా ఆదాయం వస్తోందని వివరించారు. దీనిపై స్పందించిన సీఎం ఏపీలో ఉన్న మినరల్ వెల్త్ విలువను అంచనా వేయాలని సూచించారు. ఒడిశా లాంటి రాష్ట్రాల్లో వాల్యూ ఎడిషన్ ద్వారా ఎక్కువగా ఆదాయాన్ని పొందుతున్నారని.. రూ.50 వేల కోట్ల ఆదాయం ఖనిజాల నుంచే వస్తోందని సీఎం తెలిపారు. ఏపీలోనూ అందుకు తగిన విజన్ ప్లాన్ తయారు చేసి విలువ జోడిస్తే రూ.20-30 వేల కోట్ల ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. పెండింగ్ లో ఉన్న 6500 దరఖాస్తులకు అనుమతు లు మంజూరు చేయాలని ఆదేశించారు.

2 పేజీలో..

# హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ రమేశ్ ప్రమాణ స్వీకారం



**అమరావతి ప్రజా భూమి ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తిగా జస్టిస్ దొనాడి రమేశ్ ప్రమాణ స్వీకారం చేశారు.ఈమేరకు శు క్రవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో జరిగిన కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ జస్టిస్ రమేశ్ చే న్యాయమూర్తిగా ప్రమాణం చేయించారు.గతంలో ఎపి హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేస్తూ జస్టిస్ రమేశ్ అలహాబాద్ హైకోర్టుకు బదిలీ అయ్యారు.మరలా ఎపి హైకోర్టుకు న్యాయమూర్తిగా తిరిగి బదిలీ కావడంతో ఆయనతో చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ న్యాయమూర్తిగా ప్రమాణం చేయించారు.ఈకార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయమూర్తులు,హైకోర్టు అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్,అదనపు సొలిసిటర్ జనరల్

- మిగతా 2లో..



# విజయ్ పార్టీకి గుర్తింపు లేదు

- మద్రాసు హైకోర్టుకు ఇసి

ప్రజా భూమి ప్రతినిధి : చెన్నై: తమిళ నటుడు విజయ్ స్థాపించిన రాజకీయ పార్టీ తమిళగ వెట్రి కజగం (టివికె)కు గుర్తింపు లేదని ఎన్నికల కమిషన్ (ఇసి) స్పష్టం చేసింది. కరూర్ ర్యాలీ తొక్కిసలాట కేసు విచారణ సందర్భంగా మద్రాసు హైకోర్టుకు ఇసి ఈ విషయాన్ని తెలియజేసింది. నిబంధనల ప్రకారం గుర్తింపు పొందిన రాష్ట్ర పార్టీగా టివికె అర్హత సాధించేందుకు అవసరమైన ప్రమాణాలను అందుకోలేదని ఇసి తరుపు న్యాయవాది నిరంజన్ రాజగోపాల్ కోర్టుకు వెల్లడించారు. ఒక రాజకీయ పార్టీ గుర్తింపు పొందాలంటే పోలైన చెల్లుబాటు ఓట్లలో కనీసం ఆరు శాతం ఓట్లు, అసెంబ్లీలో రెండు సీట్లు లేదా లోక్‌సభలో ఒక సీటు

- మిగతా 2లో..

# మోడీ గారి దీపావళి టపాకాయ తుస్సుమంది

- కాషాయ వేషం దేనికోసమో..
- వేసింది బీహార్ ఎన్నికల కోసమే ఈ వేషమా...
- మల్లన్న సాక్షిగా మోడీ అన్న మోసం చేసాడు...
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ : శ్రీశైలం మల్లన్న సాక్షిగా మోడీ అన్న ఏపీ ప్రజలను మోసం చేసాడని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు కురిపించారు.

- మిగతా 2లో..

# పాలన అనేది ఒక యజ్ఞంలా జగన్ భావించారు



**ఈ ఐదేళ్ళు కొనసాగి ఉంటే ఒక కొత్త జనరేషన్ తయారయ్యేది**

- వైఎస్సార్సీపీ ఒక బలీయమైన శక్తిగా రూపొందింది.
- దివ్యాంగుల కోసమే జగన్ ఆలోచన.
- రీవెరిఫికేషన్ పేరుతో దివ్యాంగులను వేధిస్తున్నారు
- క్యాలెండర్ ద్వారా జగన్ సంక్షేమ పథకాలు ఇచ్చారు...
- వైసీపీ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : దివ్యాంగులకు సంబంధించిన ప్రతి సమస్యపై మన నాయకుడు జగన్ క్షుణ్ణంగా తెలుసుకుంటూనే ఉన్నారని వైసీపీ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.వైయస్ జగన్ హయాంలో నిస్సహాయులుగా ఉన్న వర్గాలకు, దివ్యాంగులకు సమాన హక్కులు కల్పించడం, అంతిమంగా దివ్యాంగులకు ఎలా లబ్ధిచేయాలని తపించారని సాంకేతిక కారణాలతో దివ్యాంగులను ఇబ్బంది పెట్టకుండా, నిబంధనలు సరళీకృతం చేయాలని, అవసరమైన సవరణలు చేశారని సజ్జల చెప్పుకొచ్చారు.



2 పేజీలో..




# సంస్కరణలే భవిష్యత్‌కి మార్పు

- ఏదయినా సంస్కరణ మొదట ఇబ్బందే..
- కాలనుకులంగా ఫలితాలు అవే వస్తాయి...
- విద్యార్థులనుతో మాట...మంతిలో
- ముఖ్యమంత్రి చంద్రబాబు

2 లో

**ప్రజాభూమి ప్రతినిధి ,అమరావతి :** భవిష్యత్తును మార్చేది సంస్కరణలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా.. సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. జీఎస్టీ సంస్కరణలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ ప్రచారంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లోని విజేతలు శుక్రవారం ముఖ్యమంత్రిని రాష్ట్ర సచివాలయంలో కలిశారు. 13 ఉమ్మడి జిల్లాలకు చెందిన 17 మంది విద్యార్థినీ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా విజేతలకు సీఎం చంద్రబాబు సర్టిఫికెట్లను అందించారు.



# నైరుతి రుతుపవనాలతో ఈ ఏడాది 8శాతం మిగులు వర్షపాతం

**ప్రజా భూమి ప్రతినిధి, న్యూఢిల్లీ :** నైరుతి రుతుపవనాలతో ఈ ఏడాది 8శాతం మిగులు వర్షపాతం నమోదైనట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండి) శుక్రవారం వెల్లడించింది. సెప్టెంబర్ 30తో ముగిసిన మొత్తం నాలుగు నెలల రుతుపవనాల కాలంఓ భారతదేశంలో సాధారణ

- మిగతా 2లో..



# పేరు గొప్ప.. ఊరు దిబ్బ..

(పి శ్రీరామచంద్ర మూర్తి సూళ్లూరుపేట టౌన్ ప్రతినిధి )

సూళ్లూరుపేట పట్టణం పేరు చెబితే అంతరిక్ష చరిత్ర గుర్తొచ్చే ఊరు. ఒక వైపు శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం, మరోవైపు శ్రీసిటీ, మాంబట్టు పరిశ్రామిక వాడలు, చుట్టూ ఉద్యోగాలు, ప్రాజెక్టులు, పరిశ్రమల సందడి... కానీ మధ్యలో ఉన్న ఈ పట్టణం మాత్రం అభివృద్ధి దరిదాపుల్లోకి రాని దుస్థితిలో ఉంది. రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు ఉన్నా- అభివృద్ధిలో వెనుకబడిన పట్టణం సూళ్లూరుపేట పేరు దేశవ్యాప్తంగా ప్రతిష్ట పొందింది. ఇక్కడి నుంచి చంద్రయానాలు, రాకెట్ ప్రయోగాలు సాగుతుంటే, సమీపంలోని పులికాట్ సరస్సులో విదేశీ పక్షులు విహరిస్తుంటాయి. పరిశ్రమల వృద్ధిలో శ్రీసిటీ పాత్ర చెప్పనవసరం లేదు. కానీ ఈ ప్రాధాన్యత నిండిన ప్రాంతం మధ్యలో ఉన్న పట్టణం మాత్రం తాగునీరు కోసం, రోడ్ల కోసం, శుభ్రత కోసం ఇబ్బంది పడుతోంది


**సూళ్లూరుపేటకు ఒక వైపు శ్రీహరికోట అంతరిక్షకేంద్రం**

- మరోవైపు శ్రీసిటీ, మాంబట్టు పారిశ్రామిక వాడలు
- పేటలో ఎమ్మెల్యేలు మారుతున్నా
- మారని పట్టణ వాసులు బ్రతుకులు
- ఏళ్ల తరబడి తీరని తాగు నీటి కష్టాలు
- మురికి వాడల్లా పట్టణ విధిలు

2 పేజీలో..








**ఇంకా పూర్తి వివరాలోకి వెళ్ళితే..**

ప్రధానంగా సూళ్లూరుపేట పట్టణంలో నీటి కష్టాలు ఎప్పుడు తొలిగేను. ఎన్నోసార్లు మొర పెట్టుకున్నా స్పందనలేని అధికారులు, నాయకులు. సూళ్లూరుపేట మున్సిపాలిటీ 1వ వార్డు ప్రజల వేదన ఆవేదనగా మారింది. సూళ్లూరుపేట మున్సిపాలిటీ 1వ వార్డు ప్రజల గుండెల్లోంచి వినిపిస్తున్న ఈ మాటలు ఇప్పుడు పట్టణమంతా మార్మోగుతున్నాయి.

# సంపాదకీయం

## కాంగ్రెస్ ముసుగు తొలగుతోంది.!



రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తోంది. త్వరలోనే అంటే డిసెంబర్‌లో రెండేళ్ల వార్షికోత్సవాలు ఘనంగా జరుపుకోవాలని నిర్ణయించింది. ఈ క్రమంలో పార్టీలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ప్రభుత్వంలో,పార్టీలో ఎవరికి వారే యమునాతీరే అన్నచందంగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ అసలురంగు మెల్లగా బయలకు వస్తోంది. అధికారంలో ఉంటే అవినీతి అన్నది దానిచుట్టూ పెనవేసు కుంటుంది. మంత్రుల అవినీతిపై ఊరూవాడా గుసగుసలు ఎక్కువయ్యాయి. బిఆర్ఎస్ అవినీతి గురించి తిట్టిపోస్తున్నా... రెండేళ్ల కాలంలో ఒక్కటీ రుజువు చేయలేదు. ఒక్కరిపైనా చర్య తీసుకోలేదు. ప్రచారం కోసం మాత్రం అవినీతిని వాడుకుంటున్నారు. ఇకపోతే సిఎం రేవంత్ రెడ్డి కూడా తనమానాన తన పనులు చేసుకుంటూ పోతున్నట్లుగా ఉంది. ఇటీవల మంత్రుల మధ్య కులపంచాయితీ మొదలయ్యింది. పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ కుమార్ మధ్య పంచాయితీ సద్దుమణిగిందని అనిపించారు. అడ్లూరి, వివేక మధ్యన కూడా గొడవలు ఉన్నాయి. మంత్రుల్లో ఒకరంటే ఒకరికి గిట్టడం లేదు. ఇకపోతే బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో అట్టర్ ఫ్లాప్ అయ్యారు. అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన తరవాత జివో ఇవ్వడం, హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో కేసుల వేయడం ద్వారా కాంగ్రెస్ అపరిపక్వ విధానాలు తేటతెల్లం అయ్యాయి. ఓ రకంగా పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తూ ముందుకు సాగివుంటే ఇంత పంచాయితీ వచ్చేది కాదు. ఈ విషయంలో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేశారు. దీనిపై ఎంతధనం వెచ్చించారో ప్రజలకు చెప్పాలి. హైకోర్టు, సుప్రీంకోర్టు, లాయర్లు, మంత్రుల ఢిల్లీ పర్యటనల ఖర్చులు తెలియచేసి నిజాయితీ చూపాలి. ఇకపోతే ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అనర్హులకు కేటాయించారంటూ పలు జిల్లాల్లో ప్రజలు రోడ్డెక్కి నిలదీస్తున్నారు. కిలో రూపాయికి సన్న బియ్యం దాదాపు అందరికీ ముడుతున్నాయి. అందువల్ల పంచాయితీ రావడం లేదు. దుబారాను ఎలాగూ పట్టించుకోరన్నది తేలింది. ఇకపోతే మంత్రులపై వస్తున్న అవినీతిపైనా చర్చించాలి. కానీ చెప్పడం లేదు. ఇచ్చిన హామీలంటూ అనేకం అమలు చేయలేదు. కనీసం గ్రామస్థాయిలో ఉన్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలన్న బాధ్యతను కూడా ప్రభుత్వం ప్రదర్శించడం లేదు. వర్షాలకు రోడ్లు అధ్వాన్నంగా మారాయి. ఎక్కడా తట్టెడు మన్ను పోయడం లేదు. ఉద్యోగుల్లో అవినీతి పెరిగింది. డబ్బులు లేనిదే ఫైలు కదలడం లేదు. ఎసిబి నామమాత్రపు దాడులను ఉద్యోగులు లెక్కచేయడం లేదు. ఇక కొత్తగా కొండా సురేఖ వ్యవహారం ఇప్పుడు నడుస్తోంది.ఆమె అవినీతిలో కూరుకుపోతున్న వైనం బాహాటంగా వినవస్తోంది. ఇటీవల జరుగుతున్న వరుస పరిణామాలు చూస్తుంటే అవుననే అనిపిస్తున్నది. దీనికితోడు సిఎం, మంత్రులు తనపై కక్షకట్టారని కొండా దంపతులు, కుటుంబం కూడా ఆరోపిస్తోంది.తాజాగా కేబినేట్‌కు డుమ్మా కొట్టారు. మొన్నటికి మొన్న మేడారం సమీక్షకు కూడా దూరంగా ఉన్నారు. రేవంత్‌రెడ్డి బుధవారం పరామర్శ పేరుతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులందరూ హాజరైనా మంత్రి కొండా సురేఖ మాత్రం ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే పనుల్లో ఆమె ప్రమేయం లేకుండా ఇన్‌చార్జి మంత్రి పేరుతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నీ తానై వ్యవహరిస్తుండటం మంత్రి సురేఖకు ఆగ్రహం తెప్పించిందని అంటున్నారు. దీనికి తోడు మేడారం టెండర్ల లీకు వ్యవహారంలో సురేఖ ఓఎస్డీ సుమంత్ పాత్ర ఉన్నదనే అనుమానంతో ప్రభుత్వం ఆయనను ఆ పోస్టు నుంచి తొలగించింది. సుమంత్ కొండా సురేఖ నివాసంలోనే ఉన్నారన్న సమాచారంతో బుధవారం రాత్రి టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంత్రి ఇంటికి వెళ్లారు. ఈ పరిణామాలన్నింటి వెనుక సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఉన్నారని కొండా సురేఖ కుమార్తె సుస్మితాపటేల్ ఆరోపించారు. ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున కుటుంబంపై సురేఖ చేసిన వ్యాఖ్యల నుంచి ఆమె ఓఎస్డీ తొలగింపు వరకు చోటుచేసుకుంటున్న పరిణామాలు సంచలనంగా మారాయి. అయితే, ప్రతి ఘటనను తనకు అనుకూలంగా మలచుకున్న కొండా సురేఖ ఈసారి మాత్రం తమను 'రెడ్డి' సామాజికవర్గం టార్గెట్ చేసిందని ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి ముసలం పుట్టిందా అన్ని చర్చ సాగుతోంది. ఇన్నాళ్లూ గుట్టుగా సాగిన అవినీతి బయట ప్రజల్లో చర్చకు దారితీస్తోంది. మంత్రుల మధ్య వివాదాలు, కొండా సురేఖ వర్సెస్ పొంగులేటి, మేడారం టెండర్లు.. ఇలా కొన్నిరోజులుగా బయటికి వచ్చినవన్నీ కొన్ని మాత్రమే. కానీ, తెరవెనక అవినీతి అనకొండలు ఉన్నట్టు మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్ వ్యవహారంతో బయటపడింది. మేడారం టెండర్ల నేపథ్యంలో మంత్రుల మధ్య విభేధాలు బయటపడినట్టు కనిపిస్తున్నా..ఈ వ్యవహారం కొండా సురేఖ చుట్టే తిరిగిందని ప్రచారం జరుగుతున్నది. సూర్యాపేట జిల్లాలోని సున్నపురాయి గనులను నిబంధనలకు విరుద్ధంగా రెండు సిమెంటు కంపెనీలకు కట్టబెట్టడంతో వచ్చిన ముడుపుల వ్యవహారమని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇకపోతే దక్కన్ సిమెంట్ కంపెనీపై అక్రమ మైనింగ్ వ్యవహారంలో భారీ జరిమానా పడినట్టు సమాచారం. మైనింగ్‌లో గనులతో పాటు అటవీ శాఖకు కూడా సంబంధం ఉంటుంది. కంపెనీల వ్యవహారంపై కొంతకాలం కిందట మంత్రి కొండాకు ఉప్పందడంతో ప్రత్యేక దృష్టిపెట్టినట్టు తెలుస్తున్నది. ఈక్రమంలోనే సుమంత్ రంగంలోకి దిగి కంపెనీతో డీల్‌కు ప్రయత్నించాడనే ఆరోపణలున్నాయి. ఈ పరిణామాల వల్లే మేడారం పనుల్లో సురేఖను దూరం పెట్టడం, ఓఎస్డీని తొలగించి మంగళవారం రాత్రి కొండా నివాసానికి పోలీసులను ఉసిగొల్పినట్టు స్పష్టమవుతున్నది. ఇప్పుడు కొండా సురేఖ వ్యవహారం ఒక్కటే కనిపిస్తున్నా అనేక విధాలుగా అవినీతి గుప్పుమంటోంది. కెసిఆర్‌ను తిట్టిపోస్తూ ...వీరు కూడా అలాగే తయారయ్యారన్న ప్రచారం సాగుతోంది. పనులకు, బిల్లులకు పర్సెంటీజుల లేనిదే రావడం లేదంటున్నారు. కాంగ్రెస్ అవినీతి ఎప్పటికైనా బద్దలు కాక తప్పదని బిఆర్ఎస్ ధీమాగా ఉంది. తమ అవినీతి వ్యవహారం ఇక బయటకు రాదన్న భరోసా కూడా ఉంది.

## మోడీ గారి దీపావళి టపాకాయ తుస్సుమంది

శుక్రవారం ఆమె పాత్రికేయుల సమావేశం లో మాట్లాడుతూ"– బీహార్ ఎన్నికలను ప్రభావితం చేయడానికే ప్రధాని మోడీ కాషాయ వేషం వేసారని ఆయన కర్నూలు వేదికగా వేసిన దీపావళి టపాకాయి తుస్సుమందని ఎద్దేవా చేశారు.– శ్రీశైలం మల్లన్న సాక్షిగా నీచ రాజకీయలకు తెరలేపరన్నారు.మరోసారి రాష్ట్ర ప్రజలకు మోడీ చేసింది ఘరానా మోసమే చేసారన్నారు.మోడీ కి చిత్తశుద్ధి ఉంటే శ్రీశైలం మల్లన్న ఆలయ అభివృద్ధికి ఒక్క రూపాయి అయినా కేంద్రం నుంచి ఇచ్చారా అని ప్రశ్నించారు.రూ.1657 కోట్లతో పెండింగ్ మాస్టర్ ప్లాన్ మీకు కనబడలేదా అని నిలదీశారు.– ఉజ్జయిని, వారణాసి, గంగానది కారిడార్ల అభివృద్ధిపై చూపిన ప్రేమ మల్లన్న కారిడార్ పై ఎందుకు లేదని ,శ్రీశైలం క్షేత్ర కారిడార్ నిర్మాణ పనులకు కేంద్రం నుంచి అనుమతి ఇవ్వడానికి మనసు ఎందుకు రాలేదో చెప్పాలని డిమాండ్ చేశారు.ఇది మల్లన్నకు మీరు చేసిన ద్రోహం కాదా అంటూ 11 ఏళ్ల క్రితం తిరుపతి వేదికగా చెప్పిన పిట్టకథే మళ్ళీ చెప్పారని ఆరోపించారు .ఢిల్లీకి – రాష్ట్ర రాజధానికి లింక్ పెట్టారని అరకొర అప్పులు ఇస్తే ఢిల్లీతో అమరావతి పోటీ పడుతుందా అని ప్రశ్నించారు.అప్పులకు హామీలు ఇచ్చినంత మాత్రాన ప్రగతిలో పరుగులు పెడుతుందా నంటూ– రాజధానికి లక్ష కోట్ల అప్పులు తెస్తే రాష్ట్ర ముఖచిత్రం ఎలా మారుతుందన్నారు .ప్రగతి ద్వారాలు ఎలా తెరుచుకుంటాయని , ఆత్మనిర్భర్ భారత్ లో ఏపీ ఎలా కీలకం అవుతుందో తెలపాలన్నారు– ప్రత్యేక హోదాపై నోరు విప్పలేదని వెనుకబడిన రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీపై ప్రకటనే లేదని,– కడప స్టీల్ ఊసేలేదని, పారిశ్రామిక వాడల ఏర్పాటుపై ప్రస్తావనే లేదని,విశాఖ స్టీల్ కి భరోసా లేదని ,ఎన్నికలు ముగిసిన నాటి నుంచి 4 సార్లు మోడీ రాష్ట్ర పర్యటన చేసినా విభజన హామీలపై ఒక్కమాట లేదని ఆమె తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వినేవాడుంటే చెప్పేవాడు మోడీ అన్నట్లు – మోసం చేసేది మోడీ గారైతే..మోసపోయేది ప్రతిసారీ రాష్ట్ర ప్రజల వంతు అవుతుందని వైయస్ షర్మిల అన్నారు.

# ఖనిజాల విలువపై సమగ్ర అధ్యయనం చేయండి

**వడ్డెర్లకు మైనింగ్ లీజులు కేటాయింపుపై మార్గదర్శకాలు రూపోందించండి**

వడ్డెర్లకు మైనింగ్ లీజుల కేటాయింపు అంశంపై విధానాన్ని తయారు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వడ్డెర్లు, సొసైటీలకు 15 శాతం మేర గనుల్లో రిజర్వేషన్ కల్పించే అంశాన్ని వచ్చే కేబినెట్ లో చర్చించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వెనుకబడిన వర్గాలైన వడ్డెర్లకు ఆర్థిక ప్రయోజనాలు కలిగేలా లీజు కేటాయింపు విధానాన్ని రూపోందించాలని సీఎం స్పష్టం చేశారు. సీనరేజి, ప్రీమియం మొత్తాల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలని ఆదేశించారు. మైనింగ్ లీజుల కేటాయింపుతో పాటు వారు ఎంఎస్ఎంఈలుగా ఎదిగేందుకు కూడా ప్రస్తుతం ఉన్న పాలసీని అనుసంధానించాలని అన్నారు. రాష్ట్రంలో గనుల తవ్వకాలకు సంబంధించి శాటిలైట్ చిత్రాలు, డ్రోన్ ఆధారిత టెక్నాలజీతో విశ్లేషించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఇచ్చిన పర్మిట్లు, జరిగిన తవ్వకాలు ఎంత అనేది ఎప్పటికప్పుడు విశ్లేషించాలన్నారు. అనలటిక్స్ ను వినియోగించుకుని జరిగిన తవ్వకాలను అంచనా వేయాలన్నారు. బీచ్ శాండ్ మినరల్స్ లాంటి భార ఖనిజాల మైనింగ్ తో పాటు విలువ జోడింపు ద్వారా అధిక ఆదాయం సాధించేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. అలాగే కడపలో నిర్మించనున్న స్టీల్ ప్లాంట్ కు ముడి ఇనుము ఖనిజం సరఫరా పై కూడా అధ్యయనం చేయాలని సూచించారు.

**ఉచిత ఇసుకతో ప్రజలకే ప్రయోజనం దక్కాలి**

ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానం ద్వారా ప్రజలందరికీ ప్రయోజనం కలగాలని సీఎం స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగా ఉచిత ఇసుక సరఫరాను సమర్థవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వ్యవస్థలో ఉన్న లోపాలను వినియోగించుకుని దుర్వినియోగం చేసే అవకాశం లేకుండా నిబంధనలు కఠినంగా అమలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ సీజన్ కోసం 66.5 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను నిల్వ చేశామని.. ప్రస్తుతం అన్ని స్టాక్ పాయింట్లలోనూ 43 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై సీఎం స్పందిస్తూ చిట్టచివరి వ్యక్తికీ ప్రయోజనం దక్కేలా ఇసుక లభ్యత జరగాలని అన్నారు. ఇసుక లోడింగ్ తో పాటు రవాణాకు అతితక్కువ వ్యయం అయ్యేలా చూడాలని సీఎం సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ఇసుక లభ్యతపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల్లోని అన్ని రూట్లలో పెట్టిన సీసీ కెమెరాల నిఘాను మరింత పటిష్టం చేయాలని సీఎం సూచించారు. ఆర్టీజీఎస్ ద్వారా ఉచిత పంపిణీ విధానంపై పర్యవేక్షించాలని సీఎం అన్నారు. ఈ సమీక్షకు గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆ శాఖ ఉన్నతాధికారులు ముఖేష్ కుమార్ మీనా, ప్రవీణ్ కుమార్, ఆర్టీజీఎస్ అధికారులు హాజరయ్యారు.

# పాలన అనేది ఒక యజ్ఞంలా జగన్ భావించారు



వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అధ్యక్షతన శుక్రవారం పార్టీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర కమిటీ, అన్ని జిల్లాల అధ్యక్షుల ఆత్మీయ సమావేశం పార్టీ ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, దివ్యాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పులిపాటి దుర్గారెడ్డి, దివ్యాంగుల విభాగం నాయకులతో నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ" క్యాలెండర్ పెట్టుకుని జగనన్న పాలనలో ఏ నెలలో ఏం వస్తుందని సంక్షేమ లబ్ధిదారులకు హక్కుగా లభించేలా చేశారు. పాలన అంటే ఒక సార్ధకత దానిని నాడు వైఎస్సార్ ఆ తర్వాత జగన్ హయాంలో చూశారు. అసమానతలు తొలగించి రాజ్యాంగ స్ఫూర్తిని అమలుచేసింది జగన్ పాలనలోనే. మానవత్వంతో పాలన సాగించడం అనేది చూశాం. వైఎస్సార్‌సీపీ అనేది ప్రజల్లో నుంచి వచ్చిన పార్టీ కాబట్టి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకెళు తుంది. జగన్ పాలనకు పూర్తి వ్యతిరేకంగా చంద్రబాబు పాలన సాగుతుంది. ఏ రకంగా వడపోసి సంక్షేమ పథకాల లబ్ధిదారులను తగ్గించాలనేది చంద్రబాబు లక్ష్యం. చంద్రబాబు సంక్షేమం అంతా తనకోసం అయిన వారికే తప్ప నిజమైన లబ్ధిదారులకు కాదు. ఎల్లో మీడియా, ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీలు చంద్రబాబు చేతిలో ఉన్నాయి. ఊతకర్రల సాయంతో కల్లబొల్లిమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు. దివ్యాంగుల విషయంలో చంద్రబాబు రాక్షసంగా వ్యవహరిస్తున్నారు. దివ్యాంగులకు ఇచ్చే ఫించన్ లపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. సామాజిక భద్రత అనేది లేకపోతే పేద వర్గాలు ఏమవ్వాలి. దివ్యాంగులకు ఫించన్లు అవసరమా అనే చర్చ లేవనెత్తారు చంద్రబాబు. దానికి ఎల్లో మీడియా బాకా ఊదుతోంది. రీవెరిఫికేషన్ పేరుతో దివ్యాంగులను వేధిస్తున్నారు. వికలాంగుల విషయంలో జగన్ ఏనాడు పార్టీలు చూడలేదు. వారికి ఎలా చేయూత ఇవ్వాలి, వారు ఆత్మగౌరవంతో ఎలా బతకాలి అని ఆలోచించారు. జగన్ పాలన ఈ ఐదేళ్ళు కొనసాగి ఉంటే ఒక కొత్త జనరేషన్ తయారయ్యేది. ఒక మంచి వ్యవస్థలను జగన్ రూపొందిస్తే చంద్రబాబు దానిని కుప్పకూల్చారు. జగన్ పాలనలో నాడు నేడు పేరుతో స్కూల్స్ అభివృద్ది జరిగితే ఇప్పుడు ఏం జరుగుతుంది. కురుపాం, తురకపాలెం ఘటనలే ఇందుకు నిదర్శనం. ఇది క్రిమినల్ నెగ్లిజెన్స్ కాదా.? ప్రభుత్వం దృష్టికి ఇవి రాలేదా..? ఇవి వైఫల్యాలు కావా..? పాలన అనేది ఒక యజ్ఞంలా జగన్ భావించారు. జగన్ సంక్షేమ పథకాల డెలివరీ పెడితే చంద్రబాబు లిక్కర్ షాప్‌లు, బెల్ట్ షాపులు పెట్టి లిక్కర్ డెలివరీ చేస్తున్నారు. పోలీస్ వ్యవస్థను కూడా రెడ్ బుక్ పేరుతో నాశనం చేశారు. మళ్ళీ అధికారం రాదని తెలిసి చంద్రబాబు ఆయన కుమారుడు బరితెగించి వ్యవహరిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ఒక బలీయమైన శక్తిగా రూపొందింది. అందుకు ఉదాహరణే జగన్ పర్యటనలకు వస్తున్న లక్షలాది మంది జనమే. కోటి సంతకాల సేకరణలో మీ విభాగం కూడా సమన్వయంతో పనిచేయాలి. మీ పరిధిలో ఉన్నంత మేరకు వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషిచేయండి.

**మేరుగ నాగార్జున, మాజీ మంత్రి**


దేశ చరిత్ర లోనే దివ్యాంగులకు భరోసా, ఆత్మస్థైర్యం కల్పించింది జగనన్న పాలనలోనే. ఏపీలో కూటమి ప్రభుత్వం దివ్యాంగులను మోసగించింది. వెరిఫికేషన్ పేరుతో దివ్యాంగులను ఆసుపత్రుల చుట్టు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారు. పెన్షన్‌ల రీవెరిఫికేషన్ పేరుతో వారికి నరకయాతన చూపుతున్నారు. చంద్రబాబు ఇదేనా మానవత్వం. చంద్రబాబు దివ్యాంగుల పట్ల నువ్వు చేస్తున్నది మోసం, దగా కాదా అని ప్రశ్నిస్తున్నాం.

**పులిపాటి దుర్గారెడ్డి, దివ్యాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు**

చంద్రబాబు దివ్యాంగులను నిలువునా మోసం చేశారు. దివ్యాంగుల పెన్షన్లలో కోతలు, ఆంక్షలతో వేధిస్తున్నారు. చంద్రబాబు ఎన్నికల ముందు నువ్వు దివ్యాంగులకు ఇచ్చిన హామీ ఏంటి, ఇప్పుడు చేస్తున్నదేంటి. లక్షల మంది దివ్యాంగలకు నోటీసులు ఇచ్చి మా దివ్యాంగులను దొంగలుగా చిత్రీకరిస్తున్నావు. మా ఆత్మగౌరవాన్ని దెబ్బతీశావ్. జగన్ గారి హయాంలో తలెత్తుకు తిరిగిన మేమంతా ఇప్పుడు ఆత్మాభిమానం దెబ్బతిని బతుకీడుస్తున్నాం. అనేకమంది బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఇంత దుర్మార్గంగా వ్యవహరించడం మీకు సమంజసమా అని నిలదీస్తున్నా"మని వారు అన్నారు.

# పేరు గొప్ప ఊరు దిబ్బ..





పన్నులు కడుతున్న ప్రజలకు కనీస వసతులే లేవు. ప్రతి వాన చినుకు పడినా వీధులన్నీ చిత్తడే చిత్తడిగా మారిపోతున్నాయి. తాగునీరు, రోడ్లు వంటి మౌలిక వసతుల లోపంతో జీవనం సవాలుగా మారింది.

**నాయకులకు మొరపెట్టుకున్నా స్పందన లేదు**

గత కొన్నేళ్లుగా ప్రజలు నాయకుల దగ్గర, అధికారుల దగ్గర తమ సమస్యలు చెబుతూ మొరలు పెట్టుకున్నారు. కానీ ఎవరూ పట్టించుకోవడం లేదు. ఈరోజు నీరు వస్తుంది, రేపు వస్తుంది అంటూ మాటల్లోనే సాంత్వన లభిస్తోంది కానీ, సమస్య పరిష్కారం మాత్రం జరగడం లేదు

**పంచాయతీ నుంచి మున్సిపాలిటీకి..కానీ వసతులు మాత్రం గాలిలో**

ఒకప్పుడు పంచాయతీగా ఉన్న ఈ ప్రాంతం చుట్టూ లేఔట్లు అభివృద్ధి చెందడంతో మున్సిపాలిటీలోకి కలిపారు. పేరు మాత్రమే సూళ్లూరుపేట అయినా, పరిస్థితి మాత్రం పేటకీ పక్క ఊరికీ తేడా లేదు అంటున్నారు స్థానికులు. మున్సిపాలిటీలో ప్రధాన వార్డుగా ఉన్నప్పటికీ అభివృద్ధి మాత్రం కనపడడంలేదు.

**ప్రజల కష్టాలపై రాజకీయ నిశ్శబ్దం**

ఈ వార్డులో అన్ని పార్టీలకు చెందిన చిన్నా పెద్దా నాయకులు ఉన్నారు. కానీ ప్రజల సమస్యల విషయానికి వస్తే అందరూ నిశ్శబ్దం. ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చే వీరు ఓట్లు వేసిన ప్రజలను మరచిపోతున్నారు. ఎన్నికలప్పుడు మాకు మెహర్‌బానీ చూపిస్తారు... గెలిచాక కనపడరే అని ప్రజలు వ్యంగ్యంగా అంటున్నారు.

**ఆర్ అండ్ బి పనులు మధ్యలోనే ఆగిపోయాయి**

ఆర్ అండ్ బి శాఖ అధికారులు రింగ్రోడ్డుల పేరుతో పెద్ద ఎత్తున పనులు ప్రారంభించారు. కానీ మధ్యలోనే ఆపేశారు. ఇప్పుడు ఆ పనులు చిత్తడులో కలిసిపోయాయి. వర్షం పడితే ప్రజలు బయటకు రావడమే కష్టం. నడవడానికి మార్గం కూడా లేదు.

**గెలిచిన కౌన్సిలర్ మాయమయ్యాడు**

ఈ వార్డుకు గెలిచిన మున్సిపల్ కౌన్సిలర్ ప్రజలతో మమకారంగా ఉన్నాడు అనుకున్నారు ఓటర్లు. కానీ గెలిచిన వెంటనే కమర్షియల్ వ్యాపారాల వైపు మళ్లిపోయాడు. ప్రజలు ఇచ్చిన ఓట్లకు కృతజ్ఞత చూపించకుండానే గల్లీ కనపడడం లేదు అని వాపోతున్నారు స్థానికులు.

**కాల్వ పూడ్చి లేఔట్‌కి దారి అధికారుల నిర్లక్ష్యం**

గత ప్రభుత్వంలో చెరువు కాల్వ పూడ్చి ఓ నాయకుడు వేసిన లేఔట్‌కి రోడ్డు ఏర్పరచుకున్నారు. దీనిపై ఇరిగేషన్ అధికారులు కూడా కనీసం నోటీసు ఇవ్వలేదు. "కాల్వపైనే దారి వేయడం చూసినా ఎవరూ ఆపలేదు" అని ప్రజలు మండిపడుతున్నారు.

**నీటి ట్యాంక్ ఉన్నా నీరు లేదు**

ఈ వార్డులో ఓవర్ హెడ్ ట్యాంక్ ఉంది. నీటి పథకాలు కూడా ఉన్నాయి. కానీ తాగునీటి సరఫరా మాత్రం లేనట్టే. ప్రజలు రోజూ ఊరికి బయటకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి. పథకాలు కాగితాల మీదే ఉన్నాయి%ొ% చుక్క నీరుకూడా రావడం లేదు" అని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వాలు మారినా పేట కష్టాలు మారడం లేదు**

ఏ ప్రభుత్వం వచ్చినా అభివృద్ధి అన్న మాట వింటూనే ఉన్నామని, కానీ పేట కష్టాలు మాత్రం అలాగే ఉన్నాయని ప్రజలు అంటున్నారు. ప్రతి ప్రభుత్వం మాటల్లో మాత్రమే అభివృద్ధి చూపించిందని ఆరోపిస్తున్నారు.

**ఎమ్మెల్యే మేడం స్పందించండి**

ప్రజల చివరి ఆశ నియోజకవర్గ ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ. మేడం... మీరు అయినా మా కష్టాలపై దృష్టి పెట్టండి. తాగునీరు, రోడ్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించండి అని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



## హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ రమేశ్ ప్రమాణ స్వీకారం

ధనంజయ,అదనపు అడ్వకేట్ జనరల్ ఐ సాంబశివ ప్రతాప్,రిజిస్ట్రార్ జనరల్ వైవిఎస్బిజి పార్థసారధి,హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.చిదంబరం,ఎపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఎన్.ద్వారకానాథ్ రెడ్డి,పబ్లిక్ ప్రాసిక్యూటర్,పలువురు రిజిస్ట్రార్లు,బార్ అసోసియేషన్,బార్ కౌన్సిల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కరణలే భవిష్యత్‌కి మార్పు



ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే ప్రయోజనాలను అర్థం చేసుకున్నారా..? అని వారిని సీఎం అడిగారు. నిత్యావసరాల్లోని చాలా వస్తువులు సున్నా శాతం, 5 శాతం స్లాబ్ పరిధిలోకి వస్తున్నాయని.. దీని వల్ల చాలా వరకు ధరలు తగ్గుతాయని విద్యార్థులు చెప్పారు. నాటిన కొంత కాలానికి చెట్టు ఫలాలు ఇస్తున్నట్టు... సంస్కరణలను ఇప్పుడు అమలు చేస్తే కొన్ని రోజుల తర్వాత ఆ ఫలితాలు ప్రజలకు అందుతాయని సీఎం వివరించారు. జీఎస్టీ వంటి సంస్కరణలను అర్థం చేసుకుని వాటిపై ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లు, పెయింటింగ్, ఉపన్యాస పోటీల్లో పాల్గొనడం... వాటిల్లో విజేతలుగా నిలవడం అభినందించదగ్గ విషయమని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నైరుతి రుతుపవనాలతో ఈ ఏడాది 8శాతం మిగులు వర్షపాతం



వర్షపాతం 868.6మి.మీ కన్నా అధికంగా 937.2మి.మీ వర్షపాతం నమోదైందని, ఇది 8శాతం అదనపు వర్షపాతాన్ని ఇచ్చినట్లు తెలిపింది. దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాల తిరోగమనం గురువారంతో పూర్తయిందని పేర్కొంది. సాధారణంగా అక్టోబర్ 15 నాటికి నైరుతి రుతుపవనాలు తిరోగమనం పూర్తవుతుందని .. ఈ ఏడాది ఒకరోజు ఆలస్యమైనట్లు తెలిపింది. అదే సమయంలో ఈశాన్య రుతుపవనాలు తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్, కోస్తాంధ్ర, రాయలసీమ, కర్ణాటక దక్షిణ ప్రాంతాలు, కేరళ –మహేలోకి ప్రవేశించాయని ఐఎండి పేర్కొంది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు మే 24నాటికే కేరళను తాకిన సంగతి తెలిసిందే. 2009 తర్వాత మే నెలలో నైరుతి రుతుపవనాలు కేరళను తాకడం ఇదే మొదటిసారి.

## విజయ్ పార్టీకి గుర్తింపు లేదు

సాధించడం వంటి ఇసి నిర్దేశించిన ప్రమాణాలను అందుకోవాలని ఆయన వివరించారు.కాగా, సెప్టెంబర్ 27న తమిళనాడులోని కరూర్‌లో విజయ్ నిర్వహించిన ర్యాలీలో తొక్కిసలాట జరుగడంతో 41 మంది మరణించారు. ఈ ఘటనపై మధురై బెంచ్ న్యాయవాది హైకోర్టులో పిటిషన్ వేశారు. టివికె పార్టీ రిజిస్ట్రేషన్ లేదా గుర్తింపును రద్దు చేయాలని, విజయ్‌పై అదనపు అభియోగాలను ఎఫ్ఐఆర్‌లో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పిటిషన్ పై చీఫ్ జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవ, జస్టిస్ జీ అరుల్ మురుగన్‌తో కూడిన ధర్మాసనం శు క్రవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా విజయ్ పార్టీకి ఎలాంటి గుర్తింపు లేదని ఇసి తరుపు న్యాయవాది హైకోర్టుకు తెలియజేశారు.

ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

శనివారం ,అక్టోబరు 18, 2025



# బిల్లుల చెల్లింపుకు తక్షణ చర్యలు తీసుకోవాలి


జిల్లా కలెక్టర్ బాలాజీ

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం: వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి పూర్తి చేసిన పనుల బిల్లుల చెల్లింపుకు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్డబ్ల్యూఎస్) అధికారులతో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్), జిల్లా పరిషత్, జిల్లా ఖనిజ ఫౌండేషన్ ట్రస్ట్ (డీఎంఎఫ్టీ), ఎంపీలాడ్స్ తదితర నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, బిల్లుల చెల్లింపులపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ పూర్తి చేసిన పనులకు సకాలంలో బిల్లులు రూపొందించి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని, కాంట్రాక్టర్లకు తుది బిల్లు చెల్లించేంత వరకు అధికారులదే బాధ్యతని చెబుతూ, అశ్రద్ధ చేయకుండా బిల్లులు చెల్లింపులకు చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో మరుగు దొడ్ల నిర్మాణం, తాగునీటి సౌకర్యం ఏర్పాటుకు పైపు లైన్ నిర్మాణం, మైక్రో ఫిల్టర్ల ఏర్పాటు తదితర పనులకు డీఎంఎఫ్టీ, సీఎస్ఆర్, ఎంపీల్యాడ్స్ నిధులతో చేపట్టిన పనులను సత్వరమే పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా స్వచ్ఛభారత్ కింద జిల్లాకు మంజూరైన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలను వేగవంతం చేసి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం కార్యనిర్వాహణాధికారి సోమశేఖర్, మచిలీపట్నం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నటరాజన్, సిపిఒ భీమరాజు, గనుల శాఖ ఏడి కొండారెడ్డి, ఐసిడిఎస్ అధికారులు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



❖ ప్రతి విద్యార్థి జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి
❖ ప్రతిబంధకాలను అధిగమించినప్పుడే అశించిన స్థాయికి ఎదుగుతాం..
❖ ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఉన్నత శిఖరానికి చేరండి..
❖ కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.

# ఆత్మనూన్యత భావాన్ని విడనాడండి

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:- ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యార్థులు ఆత్మనూన్యత భావాన్ని ప్రజా భూమి ప్రతినిధి విడనాడి, జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ప్రతిబంధకాలను అధిగమించి ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఉత్తమ విద్యను అభ్యశించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ విద్యార్థులకు సూచించారు. సంక్షేమ వసతి గృహాల నిర్వహణ పరిశీలించేందుకు శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ గుణదల గంగిరెద్దుల దిబ్బ లో గల సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థినీ, విద్యార్థులతో కలసి అల్పాహారం చేశారు. తొలిత జిల్లా కలెక్టర్ గంగిరెద్దుల దిబ్బ లోని వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేశారు. 128 మంది ఇంటర్, పీజి విద్యార్థులకు గాను 114 మంది విద్యార్థులు హాజర య్యారు. మెను ప్రకారం పెసర పప్పుపొంగలి, పుట్నాల చెట్నీ, కోడిగుడ్డు, మిల్లెట్ చిక్కీ, విద్యార్థులకు అందించే తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసి నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలలో వసతి పొంది విద్యనభ్యశించే విద్యార్థులు ఆత్మనూన్యత భావాన్ని విడనాడాలన్నారు. పేద విద్యార్థులు ఉత్తమ విద్యను అభ్యశించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి అధునాతన మౌలిక వసతులు, పౌష్టికాహారాన్ని అందించేలా చర్యలు తీసుకుంటున్నా వ దం జరిగిందన్నారు. చిన్నతనంలో తాను కూడా హాస్టల్లో ఉంటూ విద్యను అభ్యశించి ఈ స్థాయికి ఎదిగిన వాడి నేనన్నారు.. అనుకున్న లక్ష్యాలను సాధించేం దుకు ఎదురయ్యే ప్రతిబంధకాలను అధిగమించాలని అప్పుడే అనుకున్న ఫలితాలు సాధించగలుగుతామన్నారు. ఎంతో మంది మహానుభావాలు వసతి గృహాలలో ఉండి చదువు కుని అత్యంత ప్రతిభావంతులయ్యారని వారిని ఆదర్శంగా తీసుకుని కష్టాన్ని ఇష్టంగా చేసుకుని శ్రమించాలని సూచించారు. విద్యార్థులకు స్టార్టప్, స్కిల్ డవలప్మెంట్ గురించి వివరించి వినూత్నంగా ఆలోచించేలా చర్యలు తీసుకోవాలని, ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ హబ్ను విద్యార్థులకు సందర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టల్ సంక్షేమ అధికారి విద్యార్థుల భవిష్యత్ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరచాలన్నారు. ముఖ్యంగా ఆరోగ్యం, క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు చైతన్యంతులను చేసి పట్టుదలతో మంచి విద్యను అభ్యశించేందుకు కృషి చేయాలన్నారు. సంక్షేమ వసతి గృహాలకు ప్రత్యేక అధికారులను నియమించి వారానికి ఒక రోజు హాస్టల్స్ను సందర్శించి నిర్వహణలో లోపాలను గుర్తిస్తే సరిచేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యంగా విద్యార్థుల ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ద పెట్టలని, కాచి చల్లార్చిన నీటిని వినియోగించాలన్నారు. హాస్టల్స్కు సరఫరా చేసే మినరల్ వాటర్ ప్లాంట్సును వాటర్ను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలన్నారు. వసతి గృహ నిర్వహణలో పచ్చదనం, పరిశుభ్రత, పారిశుధ్యానికి అత్యంత ప్రాదాన్యతనిచ్చి నిర్వహించినప్పుడు విద్యార్థులలో మానసిక ఉల్లాసం పెరిగి ఆరోగ్యంతో పాటు మెరుగైన విద్యను అభ్యశించేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. వసతి గృహాలలో కిచెన్ షెడ్ల నిర్వహణను నిశితంగా పరిశీలించాలన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతిగృహంలో లివింగ్ రూమ్, డైనింగ్ కిచెన్ షెడ్ నిర్వహణకు సరిపోవడం లేదని, సాంఘీక సంక్షేమ బాలికల హాస్టల్ కంపౌండ్ వాల్ పై ఇనుప కంచెను ఏర్పాటు చేయాలని ఆయా వసతి గృహాల సంక్షేమ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అవసరమైన చర్యలు చేపట్టేలా జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సంక్షేమ వసతి గృహ తనిఖీలలో వెనకబడిన తరగతుల వసతి గృహా సంక్షేమ అధికారిణి ఎ. విజయదుర్గ, సిబ్బంది ఎం. రాజశేఖర్, రెహమాన్, పి. రాజశేఖర్, సాంఘిక సంక్షేమ వసతి గృహ సంక్షేమ అధికారిణి ఎ.వనజా రమణి, సిబ్బంది ఎం.సమాదానం, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.





# జీఎస్టీ 2.0తో క్రీడారంగానికి కొత్త వెలుగులు

- క్రీడా సామగ్రి, ఆట బొమ్మలు మరింత చౌకగా లభ్యం
- జీఎస్టీ సంస్కరణలతో స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ దిశగా మరో ముందడుగు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ: జీఎస్టీ 2.0 సంస్కరణలతో క్రీడా రంగానికి కొత్త వెలుగులు వచ్చాయని.. ఈ రంగానికి మరింత ఊపు వచ్చేలా క్రీడా సామగ్రి, ఆట బొమ్మలు మరింత చౌకగా లభ్యమవుతున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానం వద్ద ప్రత్యేక ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ, జీఎస్టీ జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు దోహదం చేస్తాయని.. జీఎస్టీ సంస్కరణలతో ఎంఎస్ఎంఈలు కూడా క్రీడా పరికరాల తయారీ విభాగంలో పెట్టుబడులు పెట్టే అవకాశముందన్నారు. క్రీడల ఔత్సాహికులకు తక్కువ ధరల్లోనే క్రీడా సామగ్రి అందుబాటులోకి రావడం వారిని మరింత ఉత్సాహంగా ముందుకు నడుపుతుందన్నారు. ఈ సంస్కరణల వల్ల ఆనందం, ఆరోగ్యం.. రెండింటికీ ఆర్థిక మద్దతు లభిస్తోందని.. దేశీయ తయారీదారులకు ప్రో త్సాహం లభిస్తోందన్నారు. జీఎస్టీ సంస్కర ణల తో కలిగే ఆదాను కుటుంబ విద్య, ఆరో గ్యం, పెట్టుబడులు వంటివాటికి ఉపయోగించు కో వచ్చని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. జీఎస్టీ జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్పై విస్తృత అవగాహన కార్య క్రమా లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రికెట్ బ్యాటులు, బాల్స్, క్రీడా దుస్తులు, బ్యాడ్మిం టన్ రాకెట్, బ్యాటరీ రహిత బొమ్మలు తదిత రాలపై జీఎస్టీ తగ్గిందన్నారు. ఉదాహరణకు గతంలో రూ. 1,120 ఉన్న క్రికెట్ బ్యాటు ఇప్పుడు రూ. 1,050కే లభిస్తుందన్నారు. మన ఫిట్నెస్ను కాపాడుకునేందుకు అవసర మయ్యే సామగ్రి గతం కంటే తక్కువ ధరకు లభిస్తున్నాయని ప్రశాంత్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో డీఎస్డీవో ఎస్ఏ అజీజ్, జిల్లా యువజన సంక్షేమ అధికారి యు.శ్రీనివా సరావు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# ఏసీబీ వలలో..కమర్షియల్ తిమింగళం..!

❖ నగదుతో పట్టుబడ్డ ఉద్యోగి ❖ వేధిస్తూ అక్రమ వసూళ్లు ❖ వాణిజ్య శాఖలో అలజడి



ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:- కమర్షియల్ ట్యాక్స్ శాఖలో ఏళ్లుగా పాతుకుపోయిన అవినీతి తిమింగళాన్ని ఏసీబీ అధికారులు గురువారం సాయంత్రం వలపన్ని పట్టు కున్నారు. వాణిజ్య పన్నుల శాఖ గవర్నర్ పేట డివిజన్లో ఒక సాధారణ అటెండర్ స్థాయిలో విధులు నిర్వహించే కొండపల్లి శ్రీనివాస్ తరచూ వ్యాపారులను బెదిరిస్తూ.. వారి వద్ద నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు అవినీతి నిరోధక శాఖ అధికారులకు గతంలో అనేక మార్లు ఫిర్యాదులు అందాయి. పలు సందర్భాల్లో అతను ఏసీబీ అధికారులకు చిక్కినట్లే చిక్కి తృటిలో తప్పించుకున్నాడు. గురువారం సాయంత్రం సర్కిల్ ఆఫీసుకు సమీపంలోని అవంతి ట్రాన్స్ పోర్టు యజమానులను రైడ్ల సాకుగా వేధించి వేలల్లో నగదును వసూలు చేస్తుండగా కచ్చితమైన సమాచారంతో ఏసీబీ విజయవాడ డీఎస్పీ సుబ్బారావు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ బృందాలు వలపన్ని పట్టుకున్నాయి. అతని వద్దనుంచి 15 వేల నగదును స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు, రసాయనిక పరీక్ష ద్వారా అవినీతి వసూళ్లకు పాల్పడుతున్నట్లు నిర్ధారించారు. వివిధ చోట్లకు వసూళ్ల నిమిత్తం తీసుకెళ్లే వాహనాన్ని సైతం స్వాధీనం చేసుకొని కేసునమోదు చేసి తమ అధీనంలోకి తీసుకున్నారు. డివిజన్ లో విధులు నిర్వహించే ఒక అధికారి అండదండలతో నిందితుడు వ్యాపారులను వివిధ కారణాలు సాకుగా చూపి పలు రకాలుగా వేధించడం ద్వారా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. గతంలో కూడా నిందితుడు ఇదే తరహా అక్రమ వసూళ్లకు పాల్పడుతూ 2017 ప్రాంతంలో ఏసీబీ అధికారులకు పట్టుబడి.. ఏడాది పాటు సస్పెన్షన్ వేటుకు గురైన్నపటికి, ఏ మాత్రం మార్పు రాకపోవడంపై సహచర ఉద్యోగులు పలు రకాలుగా చర్చించు కుంటున్నారు. గతంలో శాఖాపరమైన చర్యల్లో భాగంగా .. విధినిర్వహణలో భాగంగా గ్రామీణ ప్రాంతాలకు మాత్రమే పరిమితం కావాలని నగర వ్యవహారాల్లో జోక్యం వద్దని రాత పూర్వకంగా హెచ్చరించినా వైఖరి మార్చు కోవడం లేదని సహోద్యోగులు వాపోతున్నారు. ఆ శాఖలోని కొందరు ఉన్నతాధికారుల రహస్య అండదండలతో కొనసాగుతున్న ఈ అక్రమ వసూళ్లపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో శాఖాపరమైన సమగ్ర విచారణకు ఆదేశిస్తే .. వాస్తవాలు వెలుగులోకి వస్తాయని.. ఒకరు కొకరు వత్తాసు పలుకుతూ సాగిస్తున్న రహస్య లావాదేవీల గుట్టు రట్టవుతుందని పలువురు పేర్కొంటున్నారు. చాలా ఏళ్ల తరువాత అక్రమ వసూళ్ల వ్యవహారం ఏసీబీ దాడులతో వెలుగులోకి రావడంతో నగర పరిధిలోని వాణిజ్య పన్నుల శాఖలో గుబులు మొదలైంది.

# సీబీసీ ఆధ్వర్యంలో గుంటూరులో స్వచ్ఛోత్సవ్



ప్రజాభూమి ప్రతినిధి, గుంటూరు: సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ గుంటూరు క్షేత్ర కార్యాలయం గుంటూరులోని ప్రభుత్వ అనుబంధ పాఠశాలల్లో రెండు రోజులపాటు "స్వచ్ఛత హీ సేవా" కార్యక్రమాలలో భాగంగా స్వచ్ఛోత్సవాలను నిర్వహించింది. SHS 2025 మరియు స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలలో భాగంగా సీబీసీ గుంటూరు కార్యాలయం నిర్వహించిన ఈ కార్యక్రమాలలో గుంటూరులోని సిల్వనస్ స్టాల్ గర్ల్స్ స్కూల్ మరియు లూర్డ్స్ హైస్కూల్లకు చెందిన వంద లాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి అడుగులోనూ స్వచ్ఛతను ఆచరిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఆర్. రమేశ్ చంద్ర విద్యార్థులకు పిలుపునిచ్చారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచడం కూడా విద్యార్థుల బాధ్యతేనని ఆయన గుర్తుచేశారు. పరిశుభ్రమైన పాఠశాలలు, శుభ్రతపరమైన అలవాట్లు విద్యార్థుల శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని రమేశ్ చంద్ర పేర్కొన్నారు.స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల భాగంగా, సీబీసీ గుంటూరు లూర్డ్స్ హై స్కూల్లో క్విజ్ పోటీలు, అలాగే స్టాల్ గర్ల్స్ హై స్కూల్లో శుభ్రతా కార్యక్రమాలు నిర్వహించింది. క్విజ్ విజేతలు మరియు శుభ్రతా కార్యక్రమాలలో పాల్గొన్న వాలంటీర్లకు సీబీసీ అధికారి రమేశ్ చంద్ర బహుమతులు ప్రదానం చేసారు. స్వచ్ఛ ఆంధ్ర మరియు స్వచ్ఛ భారత్ లక్ష్యాల సాధనలో భాగంగా విద్యార్థులు తమ పాఠశాల ప్రాంగణంలో కనీసం రెండు గంటల పాటు స్వచ్ఛందంగా శుభ్రతా కార్యక్రమాలలో పాల్గొంటామని స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. స్టాల్ గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పి. ఆనంద కుమారి మరియు లూర్డ్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎం. బాలశౌరి, పాఠశాల అధ్యాపకులు తమ తమ పాఠశాలల ప్రాంగణాలలో నిర్వహించిన SHS 2025 కార్యక్రమాలలో సీబీసీ సిబ్బంది సి హెచ్ కోటేశ్వర రావు, డి. సత్య శివప్రసాద్ లతో కలిసి శ్రమదానం చేశారు.

# విపత్తులపై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరం

ఆపత్సమయంలో సురక్షితంగా బయటపడటానికి

అనుసరించాల్సిన పద్ధతుల్ని అందరూ తెలుసుకోవాలి

విపత్తు సన్నద్ధతపై గొల్లపూడి లో నిర్వహించిన మాక్ డ్రిల్ విజయవంతం

విజయవాడ ఆర్ డి ఓ కావూరి చైతన్య

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ: వరదలు, భవనాలు కూలడం, అగ్ని ప్రమాదాలు వంటి విపత్తు సందర్భాలలో సురక్షితంగా బయట పడడానికి ఎలాంటి చర్యలు చేపట్టాలో ప్రజలకు తెలిపేందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆదేశం మేరకు మాక్ డ్రిల్ నిర్వహించినట్లు విజయవాడ ఆర్డిఓ కే చైతన్య చెప్పారు.రాష్ట్ర విపత్తు స్పందన దళం నేతృత్వంలో గొల్లపూడి ఘాట్ వద్ద నిర్వహించిన ఈ మాక్ ఎక్సర్సైజ్ లో... రెవిన్యూ, అగ్నిమాపక, పశుసంవర్ధక, పోలీస్, వైద్య, పంచాయతీరాజ్, మహిళ & శిశు సంక్షేమ శాఖల. సిబ్బంది పాల్గొన్నారు. ఆయా విపత్తుల సమయంలో సన్నద్ధత, తీసుకోవాల్సిన చర్యలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా వరదల సమయంలో నీటిలో మునిగిపోయిన వ్యక్తిని ఎలా రక్షించాలి, సి ఆర్ పి ఎలా చేయాలి అనే విషయాలను ప్రజలకు తెలియజేశారు. ప్రాణాపాయంలో ఉన్న వారిని ఎలా రక్షించాలో ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది చూపగా, సిఆర్పి చేసే విధానాన్ని వైద్య శాఖ సిబ్బంది వివరించారు. వరదల సమయంలో మనుషులతో పాటు పశువులను రక్షించే విధానాన్ని పశుసంవర్ధక శాఖ అధికారులు తెలియజేశారు.తుపానులు, వరదల సమయంలో పశువులను సురక్షితమైన, ఎత్తైన ప్రాంతంలో ఉండేలా చూసుకోవాలని, పశువులను కట్టివేసి ఉంచకుండా, స్వేచ్ఛగా వదిలి పెట్టాలని చెప్పారు. విపత్తుల సమయంలో పశువులు గొంతువాపు వ్యాధికి గురవుతాయని దీనిపై దృష్టి సారించాలని తెలిపారు. యంత్రాల సాయంతో పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించే పద్ధతిని ప్రజలకు వివరించారు. పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయటం, నిర్వహించడం, పిల్లలకు విద్య అందించడం వంటి అంశాలను కూడా మాక్ డ్రిల్ ద్వారా ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో సుహాసిని, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ హనుమంతరావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఏవి శంకర్రావు, విజయవాడ గ్రామీణ తహసిల్దార్ బి సుగుణ, ఎంపీడీవో విగ్గిన్స్, ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం: సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రహదారి భద్రత కమిటీ సమావేశం జరిగిం ది. రోడ్డు ప్రమాదాల స్థితిగతులు, రహదారులపై బ్లాక్ స్పాట్లకు తీసుకున్న చర్యలు, డ్రంక్ అండ్ డ్రైవ్, హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్ కేసులు, ప్రమాదాల నివారణకు సాంకేతిక పరిజ్ఞాన వినియోగం తదితర అంశాలపై ఆయన అధికారులతో చర్చిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల



నివారణకు అధికారులందరూ సమిష్టిగా కృషి చేయాలని, ముఖ్యంగా జిల్లాలోని మచిలీ పట్నం– విజయవాడ జాతీయ రహదారి నంబర్ 65, జాతీయ రహదారి 216లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రమాదాలకు నిలయమైన బ్లాక్ స్పాట్లను గుర్తించి సమస్యలను పరిష్కరించాలని, అవసరమైన చోట్ల ప్రమాదసూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఏఐ పవర్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎన్నిమార్లు చెప్పినా అమర్చకపోవడం పట్ల ఆయన జాతీయ రహదారుల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇది సరైనది కాదని హెచ్చరిస్తూ జాతీయ రహదారులపై జరిగే హిట్ అండ్ రన్ కేసులను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తాయని గుర్తు చేశారు.మచిలీపట్నం నగరంలోని ప్రధాన రహదారులపై యూ టర్న్ తీసుకుని వచ్చే వాహనాలు, అదేవిధంగా ఆ వాహనాలకు ఎదురుగా వచ్చే ఇతర వాహనాలు పరస్పరం ఢీకొని ప్రమాదాలు జరక్కుండా ఉండేందుకు అక్కడ ఏర్పాటు చేసిన బారికేడ్లకు బదులుగా ఎత్తు తక్కువగా ఉండే సిమెంట్ దిమ్మలు ఏర్పాటు చేయాలని, తద్వారా వాహనచోదకుడికి వచ్చే వాహనం కనిపించి ప్రమాదాలు జరక్కుండా ఉంటాయని అన్నారు. అదేవిధంగా జంక్షన్ల వద్ద పని చేయని ట్రాఫిక్ సిగ్నల్స్ ను గుర్తించి మరమ్మతులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్కు సూచించారు.వాహనం నడిపే సమయంలో డ్రైవర్ ఫోన్ మాట్లాడటం, స్టీరింగ్ సరిగా పట్టుకోకుండా నడపటం, మగతతో వాహనం నడిపినా అప్రమత్తం చేయగల ప్రత్యేక పరికరం పనితీరుపై గంగూరు ధనేకుల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఈ సందర్భంగా డెమో ద్వారా వివరించారు. ఆయన విద్యార్థులను అభినందించి, అవసరానికి తగిన విధంగా మరింతగా అభివృద్ధి చేసి పరికరాన్ని అందుబాటులోకి తీసుకురావాలని కళాశాల అధ్యాపకుడు డాక్టర్ సురేంద్రకు సూచించారు. వాహనాల్లో ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించే విధంగా ఉన్నతాధికారులతో మాట్లాడి పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా ప్రజా రవాణా అధికారికి సూచించారు.2025 సెప్టెంబరు నెలలో జిల్లాలోని వివిధ ప్రాంతాలలో మొత్తం 63 రోడ్డు ప్రమాదాలు సంభవించగా, వాటిలో 32 మరణాలు, 47 మంది గాయాలపాలయ్యారని, అత్యధికంగా జాతీయ రహదారులపై 20, రాష్ట్ర రహదారులు 5, ఇతర రహదారులపై 7 మరణాలు సంభవించినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. వీటిలో అత్యధికంగా ద్విచక్ర వాహనాలు వల్ల 12 మరణాలు, కార్లు, వ్యాన్లు, జీపులు వల్ల 10, లారీలు 5, ట్రాక్టర్లు వల్ల 3 మరణాలు సంభవించినట్లు తెలిపారు.సమావేశంలో అదనపు ఎస్పి వీవీ నాయుడు, జిల్లా రవాణా అధికారి ఎన్ యు ఎన్ ఎస్ శ్రీనివాస్, జెడ్పీ సీఈవో కన్నమనాయుడు, మచిలీపట్నం నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, రహదారులు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లోకేశ్వరరావు, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆర్ కుముదిని సింగ్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వెంకట్రావు, జిల్లా ప్రజా రవాణా అధికారి వెంకటేశ్వరులు, జాతీయ, రాష్ట్ర రహదారులు, పోలీసు తదితర శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాతృత్వ మరణాల నివారణకు వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం: జిల్లాలో మాతృత్వ మరణాలు సంభవించకుండా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వైద్యాధికారులను ఆదేశించారు.శుక్రవారం మధ్యాహ్నం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్లో వైద్యాధికారులతో సమావేశమై ప్రసూతి మరణాలపై సమీక్షించారు. ఈ క్రమంలో ఆయన జిల్లాకు సంబంధించిన రెండు ప్రసూతి మరణాల కేసులను విచారించి, వారి మరణానికి గల కారణాలను వారికి చికిత్స చేసిన వైద్యులను, ఘటనా వివరాలను బాధితుల బంధువులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాతృత్వ మరణాలను నివారించాల్సిన బాధ్యత వైద్యాధికారులపై ఉందన్నారు. ముఖ్యంగా హై రిస్క్ ప్రెగ్నెంట్ కేసుల విషయంలో వైద్యులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రాణనష్టం జరక్కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు వారి పరిధిలోని గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, వారు ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నప్పటికీ అవసరమైన వైద్య పరీక్షలు, ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు వాడుతున్నది లేనిది ఆరా తీయాలని సూచించారు. వారు తీసుకోవాల్సిన పోషకాహారం, ప్రత్యేక జీవనశైలి విధానంపై గ్రామాలు, పట్టణాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.సమావేశంలో డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వెంకట్రావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ శేషు, ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రేమ్ చంద్, జిజిహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ఇతర వైద్యులు, ఐసిడిఎస్ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

శనివారం , 18 అక్టోబర్, 2025


## మున్సిపల్ వర్కర్స్ సమస్యల పరిష్కారం కోరుతూ గాంధీ విగ్రహానికి వినతి




ప్రజాభూమి ఏలూరు

సుదీర్ఘకాలంగా మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏ.పీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు శుక్రవారం ఏలూరులో మున్సిపల్ కార్మికులు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏ.పి.,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏ.పి.,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పిలుపులో భాగంగా నవంబర్ 3 వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్త నెరవేదిక సమ్మెకు సమయతంగా అవుతున్నట్లు తెలిపారు.ఈ మేరకు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 13 న మున్సిపల్ కమిషనర్ కి సమ్మె నోటీసు ఇచ్చినట్లు పేర్కొన్నారు.కనీస వేతనం రూ.26వేలు అమల జరపాలని 12వ పిఆర్సి ప్రకటించి,30 శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఏ అప్పలరాజు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు,జిల్లా కోశాధికారి పి. కన్నబాబు, సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్, సహాయ కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి కిషోర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సభ్యులు బంగారు గురు ప్రసాద్, అంతరాజు కిరణ్ పాల్గొన్నారు.

## విద్యార్థులచే క్యాన్సర్ అవగాహన ర్యాలీ




ప్రజాభూమి, బుట్టాయగూడెం

బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి సౌజన్యంతో స్థానిక విద్యా రోహిణి హైస్కూల్ ఆధ్వర్యంలో గురువారం క్యాన్సర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ కొండేపాటి రామకృష్ణ మాట్లాడుతూ అక్టోబర్ నెల క్యాన్సర్ అవగాహన మాసం సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రానున్న నవంబర్ నెలలో కొయ్యలగూడెం జంగారెడ్డిగూడెం బుట్టాయిగూడెం మండల కేంద్రాలలో క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కోసం ప్రజా చైతన్య ర్యాలీ నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో క్యాన్సర్ హాస్పిటల్ వైద్యులు రవికుమార్, క్యాంపు ఇంచార్జ్ లక్ష్మణ్, లయన్స్ క్లబ్ నారాయణపురం సభ్యులు ప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలోని బాణసంచా విక్రయదారులు తప్పనిసరిగా నియమ నిబంధనలు పాటించాలి : ఇన్చార్జి డిఎఫ్ఓ టి శ్రీనివాస్



ప్రజాభూమి ఏలూరు

శుక్రవారం నాడు స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ నందు గల జిల్లా అగ్నిమాపక శాఖ ప్రధాన కార్యాలయం వద్ద ఇంచార్జ్ డి ఎఫ్ ఓ టి. శ్రీనివాస్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఇప్పటివరకు 240 తాత్కాలిక బాణాసంచా అమ్మకాల దుకాణాలకు అనుమతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఏలూరు మండలంలో 71, జంగారెడ్డిగూడెం 51, భీమడోలు 35, కైకలూరు 32, నూజివీడు 28, చింతలపూడి మండలంలో 23 తాత్కాలిక దుకాణాలకు అనుమతి ఇచ్చామన్నారు. ఆయా షాపుల వద్ద అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా గ్రూపు షాపులు పెట్టాలన్న ప్రతి దుకాణానికి మూడు అడుగుల దూరం పాటించాలని అప్పుడు ఎటువంటి ప్రమాదం జరిగిన దాని ప్రమాద తీవ్రత తక్కువగా ఉంటుందని, అలాగే ప్రతి దుకాణాల వద్ద డ్రమ్ములతో నీళ్లు రెండు బకెట్ల ఇసుక, అగ్నిమాపక యంత్రాన్ని దగ్గర ఉంచుకోవాలని తెలిపారు. అలాగే ప్రజలందరూ కూడా దీపావళి పండుగను ఆనందంగా తగు జాగ్రత్తలు తీసుకుంటూ జరుపుకోవాల న్నారు.

## ఆపదలో ఉన్న పార్టీ కార్యకర్తలకు కొండంత ధైర్యాన్నివ్వడమే తక్షణ కర్తవ్యం : ఎమ్మెల్యే బడేటి చంటి




ప్రజాభూమి ఏలూరు

ఆపదలో ఉన్న పార్టీ కార్యకర్తలకు కొండంత ధైర్యాన్నివ్వడమే తక్షణ కర్తవ్యంగా తెలుగుదేశం పార్టీ తొలినుండి ఆచరిస్తూ వస్తోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఉద్ఘాటించారు. పార్టీ సభ్యత్వాలతో కలిగే మేళ్ళు ఎంతో గొప్పవని ఆయన పేర్కొన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి శుక్రవారం బిజీబిజీగా గడిపారు. ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉన్న ఆయన తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించారు. వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకుని, నేనున్నానంటూ వారికి భరోసా కల్పించారు. అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. అనంతరం ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఇదేసమయంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన స్థానిక 39వ డివిజన్‌కు చెందిన టిడిపి కార్యకర్త మిండల చిన్నయ్య కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే బడేటి చంటిని కలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వం కలిగిన చిన్నయ్య మృతిచెందడంతో ఆయన భార్య మిండల వెంకటేశ్వరమ్మ బ్యాంక్ ఖాతాకు ప్రమాద బీమా కింద 5లక్షల రూపాయలు జమకావడంతో ఆమె ఎమ్మెల్యే చంటిని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈక్రమంలో వారికి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే చంటి సొంతింటిని కూడా కట్టించేందుకు కృషిచేస్తానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ పార్టీ సభ్యత్వమంటే కేవలం రాజకీయాలకు వ్యక్తులను ఉపయోగించుకోవడం కాదన్నారు. అదొక సైద్ధాంతిక పరమైన అండ అని అభివర్ణించారు. స్వార్థరాజకీయాలకు స్వస్థిపలికెలా తెలుదేశం పార్టీ ఎంతో హుందాగా ఆలోచించి, కార్యకర్తలకు, వారి కుటుంబాలకు భరోసా కల్పించే లక్ష్యంతో ఆపదకాలంలో బీమా సొమ్ములను అందించేలా చర్యలు చేపట్టడం ఎంతో ఆదర్శనీయమని ఎమ్మెల్యే చంటి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బెల్లపుకొండ కిషోర్, డివిజన్ ఇంచార్జ్ పలివేల లవ కిషోర్, ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏలూరు నగర టిడిపి అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కార్యదర్శి రెడ్డి నాగరాజు, పాల్గొన్నారు.

## ప్రతి నెల మూడవ శుక్రవారం నిర్వహించే సిబ్బంది సంక్షేమ కార్యక్రమము

### పోలీస్ సిబ్బంది సంక్షేమంపై ఏలూరు ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ సమీక్ష



ప్రజాభూమి ఏలూరు

స్థానిక జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం వద్ద సిబ్బంది సంక్షేమ కార్యక్రమము లో భాగంగా ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారు పోలీసు సిబ్బంది తో సమావేశం నిర్వహించారు.పోలీసు సిబ్బంది ఎదుర్కొంటున్న శాఖాపరమైన సమస్యల పరిష్కారం కొరకు ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం.ఈ సమావేశానికి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ లు, విభాగాలు, ఏ.ఆర్.సిబ్బంది, హోంగార్డు లలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది హాజరయ్యారు. సిబ్బంది వారి యొక్క సమస్యలను ఎస్పీకి లిఖిత పూర్వకంగా అంద చేసినారు.జిల్లా ఎస్పీ సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా అడిగి తెలుసుకున్నారు.సదరు సమస్యలపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని సిబ్బందికి భరోసా కల్పించారు.పోలీస్ ప్రధాన కార్యాలయ అధికారులకు ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం సిబ్బంది,హాజరైన పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భముగా పోలీసుల సంక్షేమానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఎస్పీ తెలియ చేశారు.

## డాక్టర్ల సమ్మె విజయవాడలో కొనసాగుతున్నాయి!

### వైరల్ ఫీవర్లు గ్రామాల్లో పెరుగుతున్నాయి!

### రోజులు గడుస్తున్న పట్టించుకోని ప్రభుత్వ గణం!నిద్ర మత్తులో జోగుతున్న వైద్య ఆరోగ్యశాఖ!

ప్రజాభూమి ప్రతినిధి, జీలుగుమిల్లి




గ్రామాలలో రోజురోజుకు వైరల్ ఫీవర్లు విజృంభిస్తున్నాయి. గిరిజన గ్రామాలలో ఏ బజార్ చూసిన, ఏ గూడెం చూసినా, విష జ్వరాలు తాండవ ఆడుతున్నాయి. డాక్టర్ల సమ్మె విజయవాడలో కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వ యంత్రాంగం గాని, కూటం ప్రభుత్వంలో నాయకులు గాని ప్రజలను పట్టించుకునే పాపను పోలేదని సర్వత్ర విమర్శలు తావిస్తోంది. సందిట్లో సడే మీ అని గ్రామీణ ప్రాంతంలోని ఆర్ఎంపీ డాక్టర్లు, పి.ఎం.పి డాక్టర్లు, ల్యాబ్ లకు పని చెప్తున్నారు. నీకెంత నాకెంత ముందుగా వడంబడికి చేసుకొని పరీక్షల మీద పరీక్షలు, ఇక్కడ కాకపోతే జంగారెడ్డిగూడెం, ఏలూరు,రాజమండ్రి కి పంపిస్తున్నారు. వైరల్ ఫీవర్ జ్వర పీడితులు చేసేది లేక ఆయన కాడికి చేతి చమురు వదిలించుకుంటున్నారు. మందులైన



సరియైన మొదతాదిలో చేస్తున్నారా అంటే అది లేదు. నిషేధిత మందులు, ఒక్కసారిగా హై పవర్ మందులు, వారి ఇష్టం ఏది రాస్తే అది అదేముందు అదే బ్రహ్మాస్త్రం. లేదంటే ఏముంది విష జ్వరం ముదిరింది బయటికి వెళ్ళండి అంటూ మెల్లగా చెబుతున్నారు. ఏ పేషెంట్ కి చూసిన కనీసం 5000 దగ్గర నుండి 10000 రూపాయల వరకు అవుతుందంటే గ్రామాలలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం అవుతుంది. టెస్టుల మీద టెస్టులు, కిట్లు మీద కిట్లు, ఎవరి ఇంటి దగ్గర వారికే సిలాయిన్ బాటిల్ ఎక్కించడం . ఒక్కొక్క పేషెంట్ ఐదు రోజుల నుండి 15 రోజులు వరకు నిరంతరం మందులు వాడవలసిన పరిస్థితి నెలకొంది. ఇంత వాడినా పరిస్థితి చేజారుతుంది దూరప్రాంతాలకు వెళ్ళండి అని చెప్పడం. వీటన్నిటికీ తోడు వాతావరణంలో మార్పు, అప్పుడే ఊక్క పోతే, అప్పుడే వర్షాలు, ఇప్పుడే హై టెంపరేచర్ ఎండలు, దీంతో గిరిజన గ్రామాలు అల్లాడిపోతున్నాయి. వైద్యం అందించే డాక్టర్ లేక, చేతిలో సరియైన డబ్బు లేక, దేవుడి మీద భారం వేసి గ్రామాలలో ఉన్న పీఎంపీలు ఆర్ఎంపిలే దేవుళ్ళుగా భావించి వేలాది రూపాయలతో ఒళ్ళు హోమం చేసుకునే పరిస్థితి నెలకొంది. ఏ గ్రామం చూసిన ఏముంది గర్వకారణం జ్వర పీడితులు తప్ప! ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ల సమస్యను కొలుకు తీసుకొచ్చి గ్రామాలలోని ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నారు. విద్య, వైద్యం ప్రభుత్వాల బాధ్యత అయినా వాటి నుండి పక్కకు జరిగే ప్రయత్నం చేస్తున్నాయి. డాక్టర్ లను సమ్మె వీరవింపజేసి గ్రామాలలో ప్రజల ప్రాణాలు నిలబెట్టాలని పలువురు కోరుతున్నారు. డాక్టర్ల సమ్మె ఏమోగానీ, పీఎంపీలు ఆర్ఎంపీలు తో పాటు, రక్త పరీక్ష కేంద్రాలకు మాత్రానికి కాసుల వర్షం కురిపిస్తున్నాయి. వేలుకు వేలు బయట ప్రదేశాలకు వెళ్లి డబ్బులు పోసే దానికన్నా, ఇంటి వద్ద వైద్యం చేయించుకోవడం గుడ్డిలో మెల్లగా ఉంది. సంపాదన మాట ఏమో గాని పీఎంపీలు,ఆర్ఎంపీలు మాత్రం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం డాక్టర్ల సమ్మెను విరమింప చేసి ప్రజలను కాపాడాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

## జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్జీవో సంఘ నాయకులు



ప్రజాభూమి ఏలూరు

ఏలూరు కలెక్టరేట్ లో ఇటీవల ఏలూరు జిల్లా కి జాయింట్ కలెక్టర్ గా బాధ్యత లను తీసుకున్న అభిషేక్ గౌడ ఐ ఎ ఎస్ ని కలిసి శాలువా తో సత్కరించి పూల మొక్క ని ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏపీ ఎన్జీజివోస్ అసోసియేషన్ అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్, కార్యదర్శి నెరుసు వెంకట రామారావు,జిల్లా తాలుకా ఎన్జీజీవోస్ అసోసియేషన్ నాయకులు, మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎన్జీవో సంఘ నాయకులని కోరారు.

## డ్రోన్కి చిక్కిన మందుబాబులు ఓపెన్ డ్రింకింగ్



ప్రజాభూమి జంగారెడ్డిగూడెం

జంగారెడ్డిగూడెంలో ఓపెన్ డ్రింకింగ్ చేస్తున్న వారిని గురువారం డ్రోన్ ద్వారా గుర్తించి పోలీసులు చర్యలు తీసుకున్నారు పబ్లిక్ ప్రదేశాల్లో మద్యం తాగడం చట్టవిరుద్ధమని పోలీసులు హెచ్చరికలు చేశారు సామాజిక శాంతిభద్రత కోసం అందరూ చట్టాలను పాటించాలని విజ్ఞప్తి చేశారు బహిరంగంగా మద్యం తాగితే కేసులు నమోదు చేస్తామన్నారు ఇలాంటి ఉందని హెచ్చరిక జారీ చేశారు

## అనధికార దీపావళి సామాగ్రినీ పట్టుకున్న ఎస్ఐ క్రాంతి కుమార్



ప్రజాభూమి, జీలుగుమిల్లి

ప్రభుత్వపరంగా అనేక ప్రకటనలు ఇస్తూ పోలీసు యంత్రంగా ఎప్పటికప్పుడు అప్ర మొత్తంగా ఉన్న దీపావళి సామలు ఎక్కడికక్కడే నిల్వలు చేస్తున్నారు. పోలీసులన్నా, ప్రకటన, వ్యాపారస్తులకు కించెత్తు భయం లేదని చెప్పడానికి దర్భగూడెంలో దీపావళి సామాగ్రిని పట్టుకున్న జీలుగుమిల్లి చేసే క్రాంతి కుమార్. జీలుగుమిల్లి మండలం దర్భగూడెం గ్రామంలో అనధికారికంగా నిల్వచేసిన బాణాసంచా సామాగ్రి పట్టుకున్న ఎస్ఐ క్రాంతి కుమార్, తనకొచ్చిన సమాచారం మేరకు మెరుపు దాడి నిర్వహించి బాణాసంచా సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. గ్రామానికి చెందిన కంచర్ల సుబ్బారావు అనే వ్యక్తి పై కేసు నమోదు చేశారు. మండల వ్యాప్తంగా ఉన్న అనధికారి కొట్లు పైన కూడా దాడులు నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

## అక్టోబర్ 25 లోపు పంట నమోదు తప్పనిసరి: ఎం రత్న మాల

ప్రజాభూమి, కామవరపుకోట

రైతులు అందరు తప్పకుండా వారు పండించే పంటల వివరాలను గ్రామాలలో ఉండే రైతుసేవా కేంద్రం సిబ్బంది తో ఈ క్రాప్ – పంట నమోదు చేయించుకోవాలి ఉద్యాన శాఖ అధికారిని ఎం రత్న మాల అన్నారు . ప్రభుత్వం ప్రకటించే ఇన్సెంటివ్స్, మద్దతు ధర మరియు విపత్తుల సమయంలో నష్ట పరిహారం ఇవ్వటానికి ఈ పంట నమోదున ఆధారం గా తీస్కోబడుతుంది.కావున కోకో, అరటి సాగు చేస్తున్న రైతులు మరియు ఇతర ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులందరు ఈ పంట నమోదు తప్పకుండా ఈ అక్టోబర్ 25 లోపు చేసుకోవాల్సినదిగా ఆమె కోరారు.

## మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాభూమి, కామవరపుకోట

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తడికలపూడి శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ మెగాక్యాంపు ఏలూరు గుడ సమరిటన్ మరియు శంకర్ నేత్రాలయ హాస్పటల్ వారిచే ఏర్పాటు చేసి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పావులూరు చంద్రలాల్ గాంధీ గ్రామ సర్పంచ్ గూడపాటి కేశవరావు ఉచిత వైద్య శిబిరంను ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరం నందు జనరల్ పేషెంట్స్ 85 మందికి మరియు కంటి వైద్య పరీక్షలు 66 మందికి మొత్తం 151 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మెడిసిన్ అందజేశారు . ఇటీవల గ్రామంలో మరణించిన కనసాని గోవిందమ్మ కుటుంబ సభ్యులకు ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా తడికలపూడి మానవత శాఖ నుంచి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మానవత జిల్లా కార్యవర్గ సభ్యులు నక్కలపూడి సురేష్ బాబు, చైర్మన్ కరుటూరి గంగాధర ప్రసాద్ , విలేజ్ కన్వీనర్ గూడపాటి శ్రీనివాసరావు, జాదం నరేష్, నందిగం రాంబాబు, డైరెక్టర్స్ కోలా శ్రీనివాసరావు , అత్యం వెంకటేశ్వ రావు,సెక్రటరీ వాడపల్లి నాగ శివమల్లేశ్వరరావు, మోటేపల్లిశ్రీను గ్రామ పెద్దలు మద్దిపాటి చంటి గ్రామస్తులు పాల్గొన్నారు.



## అధిక వర్షాలు వల్ల పొగునాటులు ఆలస్యం

### నారుమడులు అంటుకోక అష్ట కష్టాలు పడుతున్న రైతన్న


### ఏజెన్సీలో ప్రధాన పంట వర్జీన్యపుగాకే

### బైర్లు పంట వద్దంటారు బ్యాంకులు లోన్ ఇస్తాయి

ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి

ఏజెన్సీ ప్రాంతంలో వాణిజ్య పంటలలో ప్రధానమైనది వర్జిన్య పొగాకు పంట. ఈ పంట పైన వేలాదిమంది రైతులు, రైతు కూలీలు ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. గతంలో లేని విధంగా రెండు సంవత్సరాల నుండి కేజీ 500 రూపాయల వరకు అమ్మడంతో రైతులలో ఉత్సాహం రెట్టింపయింది. దీంతో పలు గ్రామాలలో గుల్ల బేరన్లు ఎక్కడికి అక్కడే నిర్మాణం సాగించారు. ప్రతి గ్రామంలో పుట్టకొకుల్లా పుట్టుకొచ్చాయి. ఇదంతా ఒక ఎత్తు అయితే ఈ ఆడది అధిక వర్షాలు వల్ల సుమారు మూడు వారాల పైబడి పొగతోటలు వేయడం ఆలస్యం అవుతుంది. అధిక వర్షాల వల్ల నారుమల్లు అంటుకోకపోవడంతో ఆలస్యం మరింత పెరుగుతుంది. నూటిన మొక్క నిలబడకపోవడంతో ఏముంది పిచికారి చేయాలో పిచికారి చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. ఇప్పటివరకు పొగాకు నారు మాత్రమే దేవరపల్లి, కోయిలగూడెం, పల్లంట్ల, గౌరీపట్నం, దుద్దుకూరు వంటి గ్రామాల నుండి తెచ్చుకునేవారు

కానీ నేడు వీటన్నిటికీ భిన్నంగా నూటుకోదని కూడా అక్కడి నుండి



మొక్కలు కొనుగోలు చేసి తీసుకుని వచ్చి నూటుకునే పరిస్థితి నెలకొంది . ఎకరానికి 1700 నుండి కొనుగోలు చేసి ఏజెన్సీ ప్రాంతానికి తీసుకురావడానికి, మొక్కలు తయారు చేయడానికి అధిక మొత్తంలో హెచ్చించవలసి వస్తుందని రైతాంగం వాపోతున్నారు. కూలీల రేట్లు కూడా పెరగడం, వాతావరణంలో మార్పు వల్ల ఆకు నిలబడకపోవడం, వెరసి ఈ ఏడాది చాంతాడంతా అయ్యే పరిస్థితి నెలకొందని రైతులంటున్నారు. ఏది ఏమైనా ఈ యాడాదున్న రేట్లు వచ్చే ఏడాది ఉంటే చాలు అనే పరిస్థితి నెలకొంది. ఏజెన్సీ ప్రాంతంలో రాను రాను, వర్జీనియా పొగాకు తోటలను





పామాయిల్ తోటలు ఆక్రమించడంతో కౌలు భారీగానే పెరుగుతుంది. బ్యాంకులు కూడా లోన్ సకాలంలో ఇవ్వడంతో రైతులు ఉత్సాహంగా ముందడుగు వేస్తున్నారు. ఏది ఏమైనా రైతులు బాగుండాలి అందులో మనం ఉండాలని పరిస్థితి ఏజెన్సీ ప్రాంతంలో ఉంది.

ప్రజాభూమి

కాకినాడ, కోనసీమ 5

శనివారం , 18 అక్టోబర్, 2025

## మౌలిక సదుపాయాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### - రూ.27 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రపురం.

ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనలకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. శుక్రవారం రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ రాజు, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, డిఈ శ్రీకాంత్, కూటమి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక 4, 28 వార్డుల్లో రూ. 27 లక్షల రూపాయలతో నిర్మించనున్న అభివృద్ధి పనులకు అధికారులతో కలిసి అయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక 4 వార్డులో అసంపూర్తిగా ఉన్న డ్రైన్ నిర్మాణం కోసం రూ. 20 లక్షలు, 28వ వార్డులోని శ్యామల సూపర్ మార్కెట్ దగ్గర రూ.7 లక్షలతో నిర్మించనున్న గ్రావెల్ రోడ్డుకు శంకుస్థాపన చేశామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు, గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి పనులు శరవేగంతో జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం నియోజవర్గం పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ నిధులు మంజూరుకు కృషి చేస్తూ అభివృద్ధి, సంక్షేమ సమపాళ్లలో చేపట్టారని ప్రస్తుతించారు. గడచిన 15 నెలల కాలంలో నియోజవర్గ పరిధిలో సుమారు రూ.140 కోట్లుతో అభివృద్ధికి చేయడం జరిగిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో 4, 28 డివిజన్ కౌన్సిలర్లు, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, గరికపాటి సూర్యనారాయణ, కడియాల రాఘవన్, కంచుమర్తి బాబురావు, కవల నానాజీ, దాసు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల తీరు చట్ట విరుద్ధం

యు కొత్తపల్లి ప్రజా భూమి



సాక్షి కార్యాలయానికి పోలీసుల రావడం చట్ట విరుద్ధమైన చర్యని పాత్రికేయులు తీవ్రంగా ఖండించారు. నెల్లూరులో సాక్షి కార్యాలయానికి పోలీసులు వచ్చి ఎడిటర్ ఆర్ ధనుంజయ రెడ్డికి నోటీసులు ఇవ్వడం, ఇబ్బందికర పరిస్తితిని సృష్టించడం, అక్రమ కేసులు బనాయించడంపై కొత్తపల్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం మండల పాత్రికేయులు ఆందోళన నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ మురళీకృష్ణ కి వింత పత్రాన్ని అందించారు. పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, పాత్రికేయులపై అక్రమ కేసును బలయించడం, ఇబ్బంది పెట్టడం అనేది పత్రికా స్వేచ్ఛను ఇబ్బంది పెట్టినట్టే అన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఎం వీర వెంకటరమణ, సూర్యనారాయణ మూర్తి, సిహెచ్ సతీష్, ఎం రవి, ఎం చక్రధర్ రావు, ఏ గంగా, కే సతీష్, జీ కిరణ్, జయ రాంబాబు, గోవిందు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావును మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ శాలివాహన సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్.

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



రావులపాలెం – ఆంధ్రప్రదేశ్ శాలివాహన (కుమ్మరి) సంక్షేమ %ు% అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ శుక్రవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ను మర్యాద పూర్వకంగా రావులపాలెం క్యాంప్ కార్యాలయం నందు కలిశారు. ఎమ్మెల్యే బండారు ఆయనకు దుశ్శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాలివాహన సంఘం అభివృద్ధికి తన సహకారం ఉంటుందని అన్నారు.

## రావులపాలెంలో శ్రీకృష్ణదేవరాయలకు వర్ధంతి :ఘన నివాళులు

### శ్రీకృష్ణదేవరాయుల పాలన స్వర్ణయుగం

### - కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం – విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించిన శ్రీకృష్ణదేవరాయుల పాలన స్వర్ణయుగమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం లోని శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపంలో శ్రీకృష్ణదేవరాయుల 496వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చరిత్రలో ప్రజల మన్ననలు పొందిన గొప్ప చక్రవర్తులలో శ్రీకృష్ణదేవరాయులు ఒకరన్నారు. ఆయన పాలనా కాలంలో ప్రజలు సుభిక్షంగా, సుఖసంతోషాలతో జీవించారని వ్యాఖ్యానించారు. ఆయన కాలంలో రత్నాలు, వజ్రాలు బజార్లలో రాశులుగా పోసి అమ్మేవారని చరిత్ర చెబుతుందన్నారు. తెలుగు భాషకు ఆయనచేసిన సేవ చిరస్మరణీయమన్నారు. తన పాలనతో స్వర్ణ యుగాన్ని సృష్టించిన శ్రీకృష్ణదేవరాయులు మనందరికీ ఆదర్శమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రావులపాలెం లో శ్రీ కృష్ణదేవరాయల కాంస్య విగ్రహం ఏర్పాటు కి కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, నందం సత్యనారాయణ, గురవయ్య నాయుడు పాల్గొన్నారు.



## పటాసుల దుకాణాలను ఏర్పాటు చేసే వ్యాపారులు నియమాలను పాటించాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



దీపావళి పండుగ సమీపిస్తున్న సందర్భంలో పటాసుల విక్రయ దుకాణాలు స్థాపించుకునే వ్యాపారులు కింది భద్రతా నియమాలు, జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని శుక్రవారం చింతూరు ఐటీడీఏ పిఓ శుభం నొక్వాల్ అన్నారు. ప్రజలప్రాణ, ఆస్తి రక్షణ దృష్ట్యా ప్రతి వ్యాపారి మరియు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలనీ, పటాసుల విక్రయం కోసం ఫైర్ సర్వీస్ మరియు రెవెన్యూ శాఖల నుండి అనుమతులు తప్పనిసరిగా పొందాలనీ, గాలి సులభంగా ప్రవహించే తెరిచిన ప్రదేశంలో తాత్కాలిక షాపులు ఏర్పాటు చేయాలనీ, పాఠశాలలు, ఆసుపత్రులు, పెట్రోల్ బంకులు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు వంటి ప్రదేశాలకు దుకాణాలు దూరంగా ఉండాలనీ, ప్రతి షాప్ వద్ద అగ్నిమాపక పరికరాలు, ఇసుక బస్తాలు, నీటి బిందెలు తప్పనిసరిగా ఉంచాలనీ, దుకాణంలో ధూమపానం, వెలిగించిన దీపాలు, తెరిచిన అగ్ని వనరులు పూర్తిగా నిషేధించబడ్డాయని, విద్యుత్ కనెక్షన్ సురక్షితంగా ఉండాలిబీ తాత్కాలిక వైర్లు వాడరాదనీ, రాత్రి పూట విక్రయం చేయాలంటే స్థానిక అధికారుల అనుమతి తప్పనిసరి అని, పటాసుల నిల్వ పరిమిత పరిమాణంలో మాత్రమే ఉంచాలి అధిక నిల్వలు ప్రమాదకరం అని అన్నారు. అలాగే ప్రతి షాప్ ముందు( నో స్మోకింగ్ / ఫైర్ ప్రొహిబిటెడ్ ఏరియా) ధూమపానం / అగ్ని నిషేధిత ప్రాంతం అని బోర్డు ప్రదర్శించాలనీ, ఎటువంటి ప్రమాదం జరిగినా వెంటనే అగ్నిమాపక శాఖ మరియు పోలీసు శాఖలకు సమాచారం ఇవ్వాలనీ తెలిపారు. అదేవిధంగా ప్రజలకు పలు సూచనలు చేశారు, పటాసులు కొనుగోలు చేసేటప్పుడు లైసెన్స్ ఉన్న షాపుల నుంచే కొనుగోలు చేయాలనీ, పిల్లలు పటాసులు వెలిగించేటప్పుడు పెద్దల పర్యవేక్షణ తప్పనిసరి అని, పటాసులు వేలిగించేటప్పుడు నీటి బకెట్ లేదా ఇసుక దగ్గర ఉంచుకోవాలనీ, ఉపయోగించిన పటాసులను మళ్లీ వెలిగించకండనీ, భద్రతను కాపాడుతూ సంతోషంగా దీపావళి పండుగను జరుపుకోండనీ, ప్రజల భద్రత మన అందరి బాధ్యత, పటాసుల వ్యాపారులు మరియు వినియోగదారులు పై సూచనలను కచ్చితంగా పాటించి సురక్షితంగా దీపావళిని జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రజా దర్బార్ వేదికగా సమస్యల పరిష్కారం

### 42 దఫాలుగా ప్రజాదర్బార్ నిర్వహణ:కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.





రావులపాలెం – ప్రజాదర్బార్ లో భాగంగా తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి 52 పిర్యాదులు, వినతులను స్వీకరించారు. పలు సమస్యలను అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ప్రజల నుంచి అందిన వినతులు, ఫిర్యాదుల అంశంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, పరిష్కారానికి వెనువెంటనే కృషి చేయాలని ఆయన సూచించారు. గత 42 దఫాలుగా నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ ద్వారా ప్రజల సమస్యలు అనేకం పరిష్కారమైనట్లు ఆయన తెలిపారు.

## దళిత న్యామూర్తి పైదాడికి ఎంఆర్పీఎస్ లు నిరసన ర్యాలీ

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



సుప్రీం కోర్టు ప్రధాన దళిత న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై అక్టోబర్ 6న చోటుచేసుకున్న చెప్పు విసరడం ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు కారణమైంది, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా జరిగిన ఈ చర్యకు శుక్రవారం వి.ఆర్.పురం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ, ధర్నాను చేపట్టారు."దళిత న్యాయమూర్తిపై దాడి రాజకీయ కుట్ర", "రాజ్యాంగ పరిరక్షణే ప్రజాస్వామ్య రక్షణ" వంటి నినాదాలతో వీధులు మార్మోగాయి, సాధారణ ప్రజలు, మహిళా సంఘాలు, యువజన నాయకులు ఈ నిరసనల్లో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నేతలు మాట్లాడుతూ, "చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదం. రాజ్యాంగం పట్ల గౌరవం ప్రతి పౌరుడి బాధ్యత" అని అన్నారు. వారు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం శాంతియుత మార్గంలో పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏఎస్ఆర్ జిల్లా




ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మోదుగు వెంకన్నబాబు మాట్లాడుతూ, "జస్టిస్ బీఆర్ గవాయ్ దళిత వర్గానికి చెందిన వ్యక్తి కావడమే ఈ దురాగతానికి కారణం, ఇది కేవలం వ్యక్తిపై దాడి కాదు, రాజ్యాంగంపై దాడి" అని వ్యాఖ్యానించారు. అలాగే, "కోర్టులో జరిగిన దాడి చట్టానికి అవమానం, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచే చర్యలపై దేశవ్యాప్తంగా చైతన్యం రావాలి" అని హెచ్చరించారు. జిల్లా నాయకులు అల్లూరి సీతారామరాజు వీరుడి త్యాగస్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ,"అన్యాయం ఎదురైనా రాజ్యాంగ బద్ధంగా పోరాడాలి, హింసకు తావివ్వకూడదు" అని పిలుపునిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు సామూహిక చైతన్యం అవసరమని పేర్కొన్నారు. అనంతరం రేఖపల్లి తహసిల్దార్ కార్యాలయం వద్ద సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిటి కి అందించారు. ఈ నిరసన కార్యక్రమంలో బింగి విష్ణుమూర్తి, గడ్డం వెంకటేశ్వర్లు, గడ్డం కృపారావు, మోదుగు నాగేశ్వరరావు, గడ్డం సుధాకర్ వంటి ఎమ్మార్పీఎస్ నాయకులతో పాటు మహిళా నాయకులు ములకలపల్లి సంధిపాము ఉషారాణి, ములకలపల్లి వెంకటమ్మ, గడ్డం నాగమణి, గడ్డం కుసుమ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## రావులపాలెంలో నిర్వహించిన బీజేపీ మండల కమిటీ సమావేశం

## పార్టీ సమావేశంలో ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్.

## నూతన జీఎస్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న నాయకులు.

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



రావులపాలెం – స్వదేశి వస్తువులను కొనుగోలు చేసి స్వదేశీ ఉత్పత్తులనే ప్రోత్సహించాలని బీజేపీ నేతలు అన్నారు భారతీయ జనతా పార్టీ రావులపాలెం మండల అధ్యక్షులు కొవ్వూరి వెంకట కృష్ణారెడ్డి అధ్యక్షతనతో శుక్రవారం ఆయన స్వగృహం వద్ద బీజేపీ మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు జిల్లా కార్యవర్గ సభ్యులు నాగిరెడ్డి స్వామి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండలంలోని ఈతకోట గ్రామానికి చెందిన మండవిల్లి సతీష్ బీజేపీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా వేసి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి స్వామి, కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ రావులపాలెం మండల కన్వీనర్లు గంద్రోతు వీరగోవిందరావు, మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో చేపట్టిన ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ ని ప్రజల్లోకి తీసుకెళ్ళలన్నారు. దేశంలో తయారవుతున్న స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిస్తే ఆ పరిశ్రమల అభివృద్ధి సాధిస్తాయని తద్వారా సమాజంలో అనేకమందికి ఉపాధి అవకాశాలు మెరుగుపడి ప్రతీ ఇంట స్వదేశీ ఇంటింటా స్వదేశీతో దేశం అభివృద్ధిపథంలో నడుస్తుందన్నారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జీఎస్టీ ఫలాలు ప్రతీ ఒక్కరికి అందాలంటే అవగాహనా అవసరమన్నారు. జీఎస్టీ సంస్కరణలతో అన్ని రంగాలకు లబ్ధిచేకురేలా ఎన్డియే ప్రభుత్వం జీఎస్టీని తగ్గించిందన్నారు. జీఎస్టీ 2.0 రాక ముందు వచ్చిన తర్వాత వస్తువుల ధరలను పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా మాజీ అధ్యక్షురాలు నందం శ్రీలక్ష్మి, మండల ప్రధానకార్యదర్శి మంచిగంటి కృష్ణ, మద్దింశెట్టి శ్రీనివాస్, కంకటాల వెంకటరత్నం (నాని ), బోర్రా ఆంజనేయులు, బుజ్జి, శ్రీను తదితరులు పాల్గొన్నారు



## నగర పాలక సంస్థ అభివృద్ధే లక్ష్యంగా పనిచేద్దాం

### రాజమహేంద్రవరం నూతన మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనాకు మంత్రి కందుల దుర్గేష్ సూచన

### బాధ్యతలు స్వీకరించిన అనంతరం మంత్రి కందుల దుర్గేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాహుల్ మీనా

రాజమహేంద్రవరం ప్రజా భూమి ప్రతినిధి



రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ అభివృద్ధే లక్ష్యంగా పనిచేద్దామని నూతన మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనాకు మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. ఇటీవల బదిలీపై రాజమహేంద్రవరం వచ్చిన రాహుల్ మీనా మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత శుక్రవారం రాజమహేంద్రవరంలోని నివాసంలో మంత్రి దుర్గేష్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాజమహేంద్రవరం నగర పాలక సంస్థలో నెలకొన్న సమస్యలకు పరిష్కార మార్గాలను, కార్పొరేషన్ అభివృద్ధి, గోదావరి పుష్కరాలపై చర్చించారు. రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ రాహుల్ మీనాకు సూచించారు.

## జస్టిస్ గవాయి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి




ప్రజా భూమి ప్రతినిధి, తాళ్లపూడి

తాళ్లపూడి మండల ఎం.ఆర్.పి.ఎస్ అధ్యక్షులు కొడమంచిలి బాబి మాదిగ ఆధ్వర్యంలో భారత అత్యున్నత న్యాయస్థానం జడ్జి జస్టిస్ గవాయి మీద జరిగిన దాడికి నిరసిస్తూ శుక్రవారం తాళ్లపూడి మండలం తహశీల్దార్ లక్ష్మీ లావణ్య కు దాడి చేసిన వ్యక్తి మీద కఠిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అంధ చేశారు. 78 ఏళ్ల స్వాతంత్ర భారత దేశంలో ప్రధాన మంత్రులు మారు తున్నారు ముఖ్యమంత్రులు మారుతున్నారు కానీ, ఈ భారతదేశంలో ఉండే దళితుల మీద దాడులు ఎప్పటికప్పుడు జరుగుతూనే ఉన్నాయి. ఇది అత్యంత శోచనీయం గా భావిస్తూ న్యాయ వ్యవస్థ పై నమ్మకం కలిగేలా ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా గెడ్డం వినోద్ మాదిగ, కొవ్వూరు నియోజకవర్గం ఇంచార్జ్ ముప్పిడి డానియల్ మాదిగ , చర్మకార సంక్షేమ సంఘం నాయకుడు సిర్రా రాజేంద్రప్రసాద్, కొడమంచిలి నగేష్, నితిన్, జాన్ బాబు, సుమన్, మెరిపో నాని, పొనుగుమాటి చిట్టిబాబు, రాజు , మల్లిపూడి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టాలు ఇచ్చారు : భూమి మరిచారు

ప్రజా భూమి ప్రతినిధి, తాళ్లపూడి



తాళ్లపూడి మండలం లోని తిరుగుడుమెట్ట గ్రామం లో పేద ప్రజలకు మంజూరు చేసిన ఇంటి స్థలాల కు పట్టాలిచ్చారు కానీ లబ్ధిదారులకు పొజిషన్ చూపించక పోవటం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామం లో 57 మందికి ఇంటి పట్టాలు ఇచ్చారు. వారికి పోజిషన్ చూపించాలని గ్రామానికి చెందిన నాయకులు శుక్రవారం తాళ్లపూడి తహసీల్దార్ లక్ష్మీ లావణ్యకు వినతి పత్రం అందచేసి, లబ్ధిదారులకు పొజిషన్ చూపించాలని కోరారు. తాళ్లపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, వైకాపా నాయకులు వల్లభ శెట్టి చిన్ని, వల్లభ శెట్టి శ్రీనివాస్, సాలి రాజు, బొంతా సాయి తహసీల్దార్ ను కలిసిన వారిలో వున్నారు.

## ఉద్యాన పంటల సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతు శిక్షణ కార్యక్రమం.



ప్రజాభూమి ప్రతినిధి జగ్గంపేట.:

కాకినాడ జిల్లా,జగ్గంపేటనియోజకవర్గం. జగ్గంపేట మండలంలో గుర్రంపాలెం గ్రామ పంచాయతీలోని బలభద్రపురం గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడి, జీడీ మామిడి, కూరగాయల సాగులో యాజమాన్య పద్ధతులపై మండల ఉద్యాన అధికారిని ఎ.శ్రీ వల్లి ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో క్రిషి విజ్ఞాన కేంద్రం కలవచర్ల శాస్త్రవేత ఎన్.వి. రఘునందన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీడీ మామిడి, మామిడిలో సమగ్ర ఎరువుల యాజమాన్యం, కత్తిరింపులు, సమగ్ర సస్యరక్షణ వంటి చర్యలు చెప్పట్టినట్లయితే నాణ్యమైన పంట దిగుబడులు పొందవచ్చనితెలిపారు. ముఖ్యంగా జీడిమామిడిలో ఎరువుల యాజమాన్యం గురించి మాట్లాడుతూ పశువుల ఎరువు 50 కేజీలు, యూరియా 1.1 కేజీ,సూపర్ 800 గ్రాములు,పోటాష్ 600 గ్రాములు మొక్కకి అక్టోబర్ నుండి నవంబర్ మధ్యలో వేసుకోవాలని సూచించారు. వీటితో పాటు సూక్ష్మ పోషకాలైన ఐరన్ 250 గ్రాములు ఒక ఎకరానికి చిగురుపూత వచ్చే దశల్లో రెండు దఫాలుగా వేసుకోవాలని సూచించడం జరిగింది. చీడ పీడలైన "టీ" దోమ నివారణకు లామ్డా సైహలొత్రిన్ 2ఎం ఎల్ / లీటర్ మరియు తాయోమిథాక్సిన్ 0.5ఎం.ఎల్. / లీటర్ చిగురు, పూత వచ్చే దశలో రెండు దఫలుగా పిచికారీ చెయ్యాలి అని అన్నారు. ఈ కార్యక్రంలో అనంతరం తోటల పరిశీలన చేసి ఎరువులు, కొమ్మల కత్తిరింపులు ఏ విధంగా చేయ్యాలో తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరోతి కృష్ణ, ఎర్ర పరమేశ్వరరావు, కట్టమూరి రామకృష్ణ ,రైతులు, ఉద్యాన సహాయకులు, పామ్ ఆయిల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

శనివారం 18, అక్టోబర్ 2025

# మార్చి ఆఖరికి 2300 టిడ్కో ఇళ్లు అందిస్తాం

- అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హామీ
- చిన్మయనగర్ సమీపంలోని టిడ్కో ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే





ప్రజాభూమి, అనంతపురము

వచ్చే ఏడాది మార్చి ఆఖరికి 2300 టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందిస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హామీ ఇచ్చారు. శుక్రవారం మున్సిపల్, టిడ్కో, హౌసింగ్ అధికారులతో కలసి ఎమ్మెల్యే టిడ్కో ఇళ్లను పరిశీలించారు. గతంలో చెప్పిన పనులు ఎంత వరకు వచ్చాయని అధికారులను ప్రశ్నించారు. సరైన సమాచారం ఇవ్వక పోవడంపై టిడ్కో హౌసింగ్ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు ఇప్పుడు జరగకూడదని సూచించారు. టిడ్కో ఇళ్లకు జగన్ రెడ్డి కేవలం రంగులు మాత్రమే మార్చారని ఎద్దేవా చేశారు. 2019లో తాము ఎక్కడి వరకు నిర్మాణాలు చేశామో అక్కడే అన్నీ ఆగిపోయాయని విమర్శించారు. "కనీసం ఒక్క డ్రైన్ వేయలేదు, ఒక్క కిటికీ కూడా ఏర్పాటు చేయలేదు. మొత్తం 48 బ్లాకులతో గత టీడీపీ ప్రభుత్వంలో నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. టీడీపీ హయాంలోనే 27బ్లాక్ లు పూర్తి స్థాయిలో నిర్మాణం జరిగింది. ఐదేళ్ల పాటు లబ్ధిదారులు బ్యాంకులకు ఈఎంఐలు, అప్పులు కట్టలేక ఇబ్బందులు పడ్డారు. వారికి ఇళ్లు దక్కలేదు... అప్పుల పాలయ్యేలా జగన్ హయంలో చేశారు. మళ్లీ మా ప్రభుత్వం వచ్చాక టిడ్కో ఇళ్ల నిర్మాణం పునఃప్రారంభమైంది. మొత్తం ఇళ్ల నిర్మాణాలకు రాష్ట్రంలో రూ.5వేల కోట్లు కావాలి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా రూ.4500కోట్లు రుణాలు తీసుకున్నాం. అర్బన్ నియోజకవర్గంలో 5100ఇళ్ల నిర్మాణం చేపట్టాము" అన్నారు. ఇంకా, ఆయన మాట్లాడుతూ, 2300 టిడ్కో ఇళ్లలో 1620 పూర్తి స్థాయిలో నిర్మాణం జరిగిందని, మిగిలిన ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని, వీటి నిర్మాణానికి రూ.68కోట్ల వరకు అవసరం ఉంటుందన్నారు. 2014-19 సమయంలో ఉన్న లబ్ధిదారులకు అన్యాయం జరగనివ్వమన్నారు. వైసీపీ హయాంలో అక్రమంగా జాబితాలో చేర్చిన వారికి ఇళ్లు ఇవ్వబడవవని, పేర్లు, స్కీంలు మార్చే పరిస్థితి మా ప్రభుత్వంలో ఉండవని, ప్రజలకు మంచి జరిగే అన్ని కార్యక్రమాలు కొనసాగుతాయిని తెలిపారు.

## సి. ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్‌కు ఘన స్వాగతం



ప్రజాభూమి, అనంతపురము

ఈ నెల 17, 18 తేదీల్లో అనంతపురం జిల్లా గ్రామీణ విలేకరులకు రాయదుర్గంలో అభ్యాసం కూసువిద్య పేరుతో నిర్వహిస్తున్న పునశ్చరణ తరగతుల నిర్వహణలో భాగంగా అనంతపురం జిల్లాకు రెండు రోజుల పర్యటన నిమిత్తం విచ్చేసిన రాష్ట్ర సి. ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ కు ఘన స్వాగతం లభించింది. శుక్రవారం ఉదయం అనంతపురం రైల్వేస్టేషన్ లో జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ తరఫున సహాయ పౌర సంబంధాల అధికారి (ఏపీఆర్ఓ )ఫక్రుద్దీన్.. చైర్మన్ ను కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చాలను అందించి స్వాగతం పలికారు. రైల్వే స్టేషన్లో స్వాగతం పలికిన వారిలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) అనంతపురం జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్, జాతీయ కౌన్సిల్ సభ్యులు పామాల రామకృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేపీ.కుమార్, పూల శెట్టి చలపతి, జిల్లా కోశాధికారి చౌడప్ప ఉన్నారు. అనంతరం అకాడమీ చైర్మన్ రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరి అనంతపురం రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహానికి చేరుకున్నారు. తాసిల్దార్ సుకుమార్ తో పాటు పలువురు గెస్ట్ హౌస్ వద్ద స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఏపీయూడబ్ల్యూజే నాయకులతో పలు అంశాలపై అకాడమీ చైర్మన్ చర్చించారు. అనంతరం రోడ్డు మార్గాన రాయదుర్గంకు బయలుదేరి వెళ్లారు.

## రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్నను కలిసిన పరిటాల శ్రీరామ్

-పావగడలో పలువురు నేతలతో కలిసి సోమన్నతో భేటి

-ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల్లో రైల్వే సమస్యలపై చర్చలు

-కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న మంత్రి సోమన్న





ప్రజా భూమి,ధర్మవరం

రైల్వేశాఖ సహాయ మంత్రి సోమన్నను ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ కలిశారు. ప్రస్తుతం రాయదుర్గం – టుముకూరు మధ్య జరుగుతున్న రైల్వే పనులను పరిశీలించేందుకు మంత్రి సోమన్న పావగడకు వచ్చారు. విషయం తెలుసుకున్న శ్రీరామ్ మంత్రితో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. శ్రీరామ్ తో పాటు హిందూపురం ఎంపీ పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, పావగడ ఎమ్మెల్యే వెంకటేష్ తో పాటు పలువురు నాయకులు భేటీలో పాల్గొన్నారు. ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాలలోని పలు రైల్వే సమస్యలను మంత్రి సోమన్న దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే వీటిపై వినతిపత్రాలు కూడా ఇచ్చినట్టు చెప్పారు. వీటిపై మంత్రి సోమన్న సానుకూలంగా స్పందించారు. అనంతరం పలు రాజకీయ ఇతర అంశాల గురించి చర్చించుకున్నారు. పరిటాల కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్న నేపథ్యంలో మంత్రి సోమన్న.. ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ఇతర కుటుంబసభ్యుల యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు.

## పి హెచ్ సి వైద్యుల సమ్మెకు.. వైద్య సిబ్బంది మద్దతు




ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:

రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పని చేస్తున్న వైద్యులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న సమ్మెకు శుక్రవారం మండల పరిధిలోని నాగసముద్రంలోని పీహెచ్ సి వైద్య సిబ్బంది సంఘీభావం తెలిపారు. ఇందులో భాగంగా నల్ల బ్యాడ్జిలు ధరించి మద్దతు తెలిపారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు జిల్లా కేంద్రం అనంతపురంలోని డిఎంహెచ్ ఓ కార్యాలయం ఎదుట నిరసన దీక్షలు చేపట్టిన విషయం తెలిసిందే. వీరి సమ్మెకు సంఘీభావంగా శుక్రవారం మండల పరిధిలోని నాగసముద్రం పీహెచ్ సి వైద్య సిబ్బంది మద్దతు ఇచ్చారు. కార్యక్రమంలో సిహెచ్ఓ ధనలక్ష్మి, ఫార్మసిస్ట్ సునీల్, ల్యాబ్ టెక్నీషియన్ మరియదాసు, స్టాఫ్ నర్సులు ఆషా, నాగలక్ష్మి, ఆశా వర్కర్ ఫాతిమా, 104 సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి వేడుకలు

ప్రజాభూమి, ముదిగుబ్బ

విజయనగర సామ్రాజ్య మహారాజు శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి సందర్భంగా ముదిగుబ్బ మండల కేంద్రంలో బలిజ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పూలమాలలు వేసి, పూజలు నిర్వహించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డేగల వెంకటనారాయణ, జనసేన పార్టీ మండల కన్వీనర్ గుర్రం జయచంద్ర, పెనుగోలు ప్రసాద్, బొగ్గు రాజశేఖర్, రాయల రెడ్డెప్ప, సంద్ర రాజా, శారదా ప్రింటింగ్ గంగాధర, కిషోర్, గుర్రంచంద్ర, చిట్టె నారాయణస్వామి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## 'డబుల్ ఇంజన్ సర్కారు' తోనే భారతదేశం, ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు పదిలం!

- జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త తెర్నేకల్ వెంకప్ప



ప్రజాభూమి, ఆలూరు ప్రతినిధి :

భారతదేశం,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు డబుల్ సర్కారు తోనే పదిలం అని జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇంచార్జి తెర్నేకల్ వెంకప్ప అభిప్రాయపడ్డారు. ఈ మేరకు గురువారం కర్నూల్లో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో జరిగిన జీఎస్టీ సేవింగ్ - సూపర్ సక్సెస్ అయిన నేపథ్యంలో ఆయన శుక్రవారం సోషల్ మీడియాలో ఒక వీడియో విడుదల చేశారు.అందులో సారాంశం ఇలా ఉంది. భారత దేశానికి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒక కొత్త శకానికి బాటలు వేస్తున్నారని అన్నారు.ఈ దిశగా ఐటీ శాఖ మంత్రి శ్రీ నారా లోకేశ్ వంటి దూరదృష్టి గల నాయకులు రాష్ట్ర అభివృద్ధికి పునాది వేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ బిడ్డల భవిష్యత్తు బాగుండాలంటే, స్థిరమైన ప్రభుత్వం (స్టేబుల్ గవర్నెన్స్) తప్పనిసరని, అది సాధ్యమయ్యేది డబుల్ ఇంజిన్ సర్కారు ద్వారానే అని పేర్కొన్నారు. ఆలూరు నియోజకవర్గంలో కూటమి నాయకులకు, ప్రజలకు ఇచ్చిన అద్భుతమైన స్పందనకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రత్యేకంగా తెలుగుదేశం పార్టీ నూతన ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి చూపిన చొరవ, అనుభవంతో, ఆలూరు నియోజకవర్గం ముందుకు అద్భుతంగా సాగుతుందని ఆశిస్తున్నానని తెలుపుతూ.. ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో మైలురాళ్లు సాధిద్దాం. మనమందరం కలసి ఆలూరుకు కొత్త బాటలు వేద్దామని పిలుపునిచ్చారు.

## జనసమర్థ్ పోర్టల్‌పై అవగాహన సదస్సు



ప్రజాభూమి, ముదిగుబ్బ

సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లా డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో ముదిగుబ్బ వెలుగు కార్యాలయంలో శుక్రవారం జనసమర్థ్ పోర్టల్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీడ్ జిల్లా మేనేజర్ రమణకుమార్, ఏపీఎం హేమలత పాల్గొని మాట్లాడారు. జనసమర్థ్ పోర్టల్ ద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు ఆర్థిక పథకాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ పోర్టల్‌లో ప్రధానమంత్రి ముద్ర యోజన, వివర్స్ ముద్ర యోజన, పీఎం ఈజీపీ, పీఎం స్వనిధి, ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన వంటి పథకాల కోసం నమోదు చేయవచ్చని వివరించారు. సూర్యఘర్ యోజన ద్వారా సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటుకు ప్రభుత్వం రాయితీ ఇవ్వడం జరుగుతుందని దీంతో విద్యుత్ వారం తగ్గించుకోవచ్చు అన్నారు. పీఎం ఉపాధి కల్పనా పథకం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు, సూక్ష్మ పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం సహకార అందిస్తోందన్నారు. చేనేత ముద్ర పథకం ద్వారా చేనేత కార్మికులకు రుణ సౌకర్యం, ముద్ర యోజనతో వ్యాపార అభివృద్ధికి ప్రోత్సాహంఅందివ్వడం జరుగుతుందన్నారు. దరఖాస్తుదారులు గుర్తింపు కార్డు, బ్యాంకు పాస్‌బుక్, యూనిట్ వివరాలు, బ్యాలెన్స్‌షీట్ వంటి పత్రాలతో పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, హార్టికల్చర్, ఎలక్ట్రికల్, పంచాయతీ, వెటర్నరీ, ఆరోగ్య, వెలుగు, సచివాలయల సిబ్బంది, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ గోపాల్ పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయల జయంతిని అధికారికంగా నిర్వహించాలి

-ఘన నివాళులర్పించిన బలిజ సంఘం నాయకులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

దక్షిణ భారతదేశ మహా చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బలిజ సంఘం నాయకులు కోరారు. శుక్రవారం శ్రీకృష్ణదేవరాయల 496వ వర్ధంతి సందర్భంగా స్థానిక గుర్నాథ్ సర్కిల్‌లో ఉన్న విగ్రహానికి బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆధ్వర్యంలో నాయకులు ర్యాలీగా రెవెన్యూ కార్యాలయం చేరుకున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేసిన అనంతరం మాట్లాడుతూ, దక్షిణ భారతదేశంలో ఎన్నో ప్రాంతాలను సుభిక్షంగా పరిపాలించిన గొప్ప చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు అని కొనియాడారు. రాయల జయంతి అయిన ఫిబ్రవరి 16వ తేదీ, పట్టాభిషేక కార్యక్రమం ఆగస్టు 7వ తేదీన, వర్ధంతి అక్టోబర్ 17వ తేదీలలో కార్యక్రమాలలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## సచివాలయాల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు

- కొత్తగా మండలానికి ఒక డిప్యూటీ ఎంపీడీఓ

ప్రజాభూమి, ఆలూరు ప్రతినిధి (చిప్పగిరి):

గ్రామ, వార్డు సచివాలయాల పర్యవేక్షణకు మండల స్థాయిలో ఒక నోడల్ అధికారిని నియమించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్ పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. గ్రామపంచాయతీల్లో క్లస్టర్ వ్యవస్థను ఇటీవలే రద్దు చేసింది. గ్రామపంచాయతీకి ఒక కార్యదర్శిని నియమించాలని నిర్ణయించింది. గ్రామ పంచాయతీలను ఆదాయం, జనాభాను బట్టి నాలుగు రకాలుగా వర్గీకరించింది. ప్రత్యేక గ్రేడ్ పంచాయతీలకు డిప్యూటీ ఎంపీడీఓల స్థాయి అధికారులను నియమించడానికి ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. గ్రామ, వార్డు సచివాలయాలను పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా ఒక డిప్యూటీ ఎంపీడీఓ స్థాయి అధికారిని నియమిస్తారు. మండలానికి ఒక కొత్త పోస్టు సృష్టించారు. ఈ అధికారికి ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేక గది ఏర్పాటు చేసి ఒక జూనియర్ సహాయకుడు, పంచాయతీ కార్యదర్శిని కూడా కేటాయిస్తారు. గ్రామ సచివాలయాల స్థాయిలో జరిగే అభివృద్ధి, విచారణలు, పరిపాలనకు సంబంధించిన వ్యవహారాలపై కొత్త అధికారులు దృష్టి కేంద్రీకరించాల్సి ఉంటుంది. ఫలితంగా ఎంపీడీఓలకు కొంతమేర పనిభారం తగ్గినట్లే. స్పెషల్ గ్రేడ్ పంచాయతీలకు డిప్యూటీ ఎంపీడీఓలు, సచివాలయాల పర్యవేక్షణకు నోడల్ అధికారి, ఈ అధికారి కింద ఇద్దరు ఉద్యోగుల నియామకంతో మండలానికి మూడు కొత్త పోస్టులు మంజూరయ్యే అవకాశం ఉందని సంబంధిత అధికారులు తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో గతంలో ఎన్నడు లేని విధంగా పదోన్నతులు కల్పించడం వల్ల ఉద్యోగుల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. నెల రోజుల్లోపు పదోన్నతులు, కొత్త అధికారుల నియామకం పూర్తయ్య అవకాశాలు కనిపిస్తున్నాయి. సచివాలయాల పర్యవేక్షణకు మండలానికి ఒక నోడల్ అధికారి, ఇద్దరు జూనియర్ సహాయకులకు బాధ్యతలు అప్పగించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఒక్కో మండలంలో సుమారు 150 మంది సచివాలయ ఉద్యోగులు ఉండగా.. వీరందరికీ పై అధికారిగా జిల్లా స్థాయిలో సీఈ ఓ స్థాయి అధికారి ఉండే అవకాశం ఉంది.

## క్రీడా మైదానాన్ని పరిశీలించిన ఆర్డీవో మహేష్



ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో దీపావళి పండుగ సందర్భంగా అక్కడ నిర్మాణం అవుతున్న టపాకాయల షెడ్లలను ఆర్డిఓ మహేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టపాసులు నిల్వచేసే, లేదా విక్రయించే వాటికి చక్కటి షెడ్లను వేసుకోవాలని, అగ్నిమాపక, విద్యుత్ అధికారులు, మున్సిపల్ ఆఫీస్ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ప్రతి దుకాణము వద్ద ఇసుక నీరు మట్టి తప్పనిసరి ఉండాలని తెలిపారు. దుకాణం కొరకు దరఖాస్తు చేసుకున్న వారందరూ కూడా చలానా తో పాటు జీఎస్టీ కూడా తప్పక చెల్లించాలని తెలిపారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వివిధ ప్రభుత్వ అధికారులు ప్రత్యేక శ్రద్ధలు కనపరచాలని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో తో పాటు ఎమ్మార్వో సురేష్ బాబు కమిషనర్ సాయి కృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


## బాక్సింగ్, ఊషు పోటీలలో ప్రతిభ కనబరిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు



ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇటీవల రాజమహేంద్రవరంలో జరిగిన స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్, ఉషు పోటీలలో ప్రతిభ కనబరిచారు.బాక్సింగ్ క్రీడలలో ప్రత్యూషకు వెండి పతకం, భార్గవికి రజిత పథకం, ఉషు క్రీడలలో జగన్మోహన్ రెడ్డి, కార్తీక్, అలీఫ్ కుమార్ కు వెండి పతకం, మధు కిరణ్, మణికంఠ రెడ్డిలకు రజిత పథకం సాధించాలని ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున యాదవ్, ఎంఈఓ లు శ్రీదేవి, ప్రేమ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. పథకాలు సాధించిన వారిని పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## క్రీడలతోనే మానసిక ఆరోగ్యం




ప్రజాభూమి, హిందూపురం టౌన్

క్రీడల అభ్యసనం ద్వారా మానసిక ఆరోగ్యం కలుగుతుందని వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు, మై భారత్ సభ్యులు పేర్కొన్నారు. గురువారం హిందూపురంలోని సప్తగిరి కళాశాలలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ మేరా యువభారత్ (మై భారత్), ఆదర్శ యూత్ అసోసియేషన్ సంయుక్తంగా క్లస్టర్ ఆఫ్ బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రాజగోపాల్ నాయుడు, ఆదర్శ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, క్రీడలతోనే మానసిక ఉల్లాసం, మానసిక ఆరోగ్యం కలుగుతాయన్నారు. ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో అవగాహన పెంచుకుని రాణించాలన్నారు. క్రీడలను నిత్య జీవితంలో ఒక అంశంగా ఎంచుకొని ముందుకెళ్లాలన్నారు. అనంతరం విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, పరుగు పందెం పోటీలు నిర్వహించారు. ఈ క్రీడలలో గెలుపొందిన అభ్యర్థులకు మెమొంటో, సర్టిఫికెట్, మెడల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సప్తగిరి కళాశాల ఏవో గంగిరెడ్డి, ఎంబిఏ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మంజునాథ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి, మరియు ఫిజికల్ డైరెక్టర్ ఉషారాణి, మైభారత్ సభ్యులు సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 
శనివారం 18, అక్టోబర్ 2025

# రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## -గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులతో ఎంపీ అవినాష్ రెడ్డి





ప్రజాభూమి,పులివెందుల

బెంగళూరు,విజయవాడ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే నిర్మాణంలో భాగంగా వేముల మండలం గ్రామాల పరిధిలోని పులివెందుల బ్రాంచ్ కెనాల్ మీద వేస్తు న్న అండర్ పాస్ బ్రిడ్జి రైతుల వ్యవసాయ యంత్రా లు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉందని అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని ఈ విషయాన్ని రైతులు శుక్రవారం ఎంపీ అవినాష్ రెడ్డి దృష్టికి తీసుకువ చ్చారు. దీంతో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి గ్రీన్ఫీల్డ్ అధికారులు గుత్తేదారులతో కలిసి పరిశీలించా రు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడు తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గుత్తేదారులు అధికారులు చూడాలన్నారు. అవస రమైతే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామన్నా రు. బ్రిడ్జిలు వెడల్పు తక్కువ ఉంటే రైతుల వ్యవసా య వాహనాలు పొలాలలోకి ఏ విధంగా వెళ్తాయ న్నారు. బ్రిడ్జిల కింద వర్షపు నీరు అలానే నిలబడి పోతుందని ఆ వర్షం నీరు బ్రిడ్జిల కింద నిలబడకుం డా చూడాలన్నారు. ఈ సందర్భంగా రైతులు మా సమస్యను పరిష్కరించాలని ఆర్డీవోకు అర్జీ ఇస్తే మాకే తిరిగి నోటీసులు పంపించడం జరిగిందని ఆయన దృష్టికి తీసుకొచ్చారు.

# మహోన్నత పాలకుడు శ్రీకృష్ణ దేవరాయల వర్ధంతిని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు





ప్రజాభూమి ఒంటిమిట్ట:

ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గంలోని రాజంపేట పట్టణంలో మహోన్నత పాలకుడు శ్రీకృష్ణ దేవరాయల వర్ధంతిని పురస్కరించుకుని జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు జనసేన పార్టీ కార్యాలయమైన యల్లటూరు భవన్ మరియు పాత బస్టాండ్ సర్కిల్ వద్ద నిర్వహిం చబడ్డాయి ఈ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ యల్లటూరు శ్రీనివాసరాజు గారి సూచన మేరకు, రాజంపేట జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు గారు నేతృత్వం వహించారు శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు నివ్వడం ద్వారా కార్యకర్తలు ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం కేఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "అన్నదాన కార్యక్రమం"లో జనసేన, కూటమి శ్రేణులు పాల్గొన్నారు ఈ సందర్భంగా యల్లటూరు శివరామరాజు గారు మాట్లాడుతూ, "మహోన్నత పాలకుడు శ్రీకృష్ణ దేవరాయలు దేశభాషలందు తెలుగు లెస్స అని తెలుగుభాష పరిరక్షణకు శ్రమించిన గొప్పవాడు. ఆయన చేసిన మేలుజరిగిన పాలనను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉంది," అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, పట్టణ అధ్యక్షులు మావిళ్ళ రవి, విశ్రాంత పోలీసు అధికారి పూల లక్ష్మీనరసయ్య, పివిఆర్ కుమార్, ఊటుకూరు జనసేన నాయకులు పెడకాల సుధాకర్, లక్ష్మీపతి, గాజుల కులాయప్ప, పత్తి నారాయణ, భాస్కర్ స్వామి, యువ నాయకులు సారా రాజేష్, గూడూరు శ్రీనివాసరాజు, కొండేటి రవికుమార్, వీరయ్య, మౌలా, సురేంద్ర, శివ శంకర్ రాజు తదితరులు అలాగే, పలువురు ప్రజాప్రతినిధులు, యువకులు, పట్టణ ప్రజలు, వివిధ సంస్థల ప్రతినిధులు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రంగనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో చైతన్య డిగ్రీ కాలేజ్ విద్యార్థుల శ్రమదానం



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని ఎంతో పురాతనమైన రంగనాథ స్వామి దేవాలయు సమీప ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలను, చెత్తాచెదారాలను గత రెండు రోజులుగా చైతన్య డిగ్రీ కాలేజ్ కరెస్పాండెం ట్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జెసిబి ల సహా యంతో, అక్కడ ఉన్న చెత్తను, పిచ్చి మొక్కలను తొలగింపజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం చైతన్య డిగ్రీ కాలేజ్ విద్యార్థులు, ప్రొద్దుటూరు గుడి బిబడి సేవా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శ్రమదా న కార్యక్రమాన్ని నిర్వహించి అక్కడ ఉన్న చెత్తా చెదరాలను శుభ్రంగా తొలగింపజేశారు. ఈ సంద ర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ పులివెందులలో ఎంతో పురాతనమైన రంగనాథ స్వామి దేవస్థానం అని ఈ దేవస్థానంలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి ఉండడంతో వాటిని తొలగించాలన్న ఆలోచన కలగడంతో ఈ సేవా కార్యక్రమం చేపట్ట డం జరిగిందన్నారు. ఈ పిచ్చి మొక్కలను తొలగిం చిన ప్రాంతంలో మామిడి మొక్కలు దాతల సహా యంతో నాటడం జరుగుతుందన్నారు. అదేవిధంగా దేవాలయం ప్రహరీ గోడ చుట్టూ పూల మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఇందుకు ఆలయ చైర్మన్ చింతకుంట సుధీర్ రెడ్డి, ఈవో రమణలు మాకు ఎంతో తోడ్పాటు అందించడం జరిగిందన్నారు. తొందరలో ఇక్కడ మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి మాట్లాడుతూ

## గ్రామ పంచాయతీల అభివృద్ధికి స్వయం ఆదాయ వనరులపై దృష్టి పెట్టాలి

### -ఒంటిమిట్టలో ఎంపీడీవో సుజాతమ్మ సూచనలు



ప్రజాభూమి ఒంటిమిట్ట:

గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ప్రభుత్వ నిధులకే కాకుండా, స్వయం ఆదాయ వనరులపై దృష్టి సారించాలని ఎంపీడీవో సుజాతమ్మ పేర్కొన్నారు. మండల కేంద్రం ఒంటిమిట్టలోని ఎంపీడీవో కార్యాలయ సభాభవనంలో శుక్రవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమం సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు పల్లెల అభివృద్ధి చెందాలంటే పంచాయతీలు ఆర్థికంగా స్వయం సమృద్ధిగా ఉండాలని, ఖాళీగా ఉన్న స్థలాల్లో షాపింగ్ కాంప్లెక్సులు నిర్మించి వాటిని అద్దెకు ఇవ్వడం ద్వారా ఆదాయ వనరులు పెంపొందించుకోవచ్చని ఆమె సూచించారు అలాగే, కొత్తగా ఏ ఫ్యాక్టరీలు లేదా నివాస గృహాలు నిర్మించాలంటే గ్రామ పంచాయతీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సిందిగా స్పష్టం చేశారు. పంచాయతీ పరిధిలోని ప్రతి కుటుంబం ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు ఎన్నారైలు గ్రామాలను దత్తత తీసుకొని అభివృద్ధిలో భాగస్వాములవ్వగలరని, గ్రామాల్లో స్వచ్ఛందంగా అభివృద్ధి పనులు చేపట్టవచ్చని ఆమె అన్నారు చెత్త వ్యర్థాల నిర్వహణ విషయంలో గృహిణులకు పిలుపునిస్తూ, తడి చెత్త, పొడి చెత్త వేరుగా వేసి, హరిత రాయబారి వాహనాలు వచ్చినపుడు వాటిని అందజేయాలన్నారు. ఇది గ్రామ శుభ్రతకు, ఆరోగ్యానికి దోహదపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అంతటా గ్రామీణ అభివృద్ధిపై చర్చలు జరగడంతో పాటు, స్థానిక వనరులను వినియోగించుకునే మార్గాలపై కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందన్న విషయం స్పష్టమైంది.



## అదును,పదును దాటాక బుడ్డ శనగలు పంపిణీ చేస్తారా

### రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవాలి

### కౌన్సిలర్ మూలి మహేశ్వర్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

అదును పదును దాటాక రైతులకు బుడ్డ శనగలను అధికారులు పంపిణీ చేస్తారా అని కౌన్సిలర్ మూలి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి రైతులు పడుతున్న మనోవేదన ఒక్కసారి ఆలోచించాలన్నా రు. రైతుల సమస్యల గురించి ఆలోచించి సమయం కూటమి ప్రభుత్వానికి ఉందా లేదా అని ఆయన ప్రశ్నించారు. రైతులు మొన్న పడిన వర్షాలకు సేద్యాలు చేసుకొని విత్తనం కోసం సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. అదును పదును అయిపోయిన తర్వాత బుడ్డ శనగ విత్త నాలు రైతులకు ఇవ్వడం వల్ల ఉపయోగం ఏమీ లేదన్నారు. ఇంతవరకు బుడ్డ శనగలు గురించి గానీ రైతు సమస్యల గురించి గానీ ఏ మాత్రం పట్టించుకోని ఈ కూటమి ప్రభుత్వాన్ని ఏమనాలో అర్థం కావడం లేదు అన్నారు.ఎంతసేపు పబ్లిసిటీ ఆర్భాటాలు తప్ప రైతుల గురించి ఆలోచించే హృదయం ప్రభుత్వానికిలేదని రైతులు అంటున్నా రన్నారు. ఇప్పటికైనా బుడ్డ శనగలు ప్రభుత్వం తరఫున రైతులకు సబ్సిడీతో అధికారులు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఘనంగా వైకాపా మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డిజన్మదిన వేడుకలు



ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)

సింహాద్రిపురం మండలం వైకాపా అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలను వైకాపా నాయకు లు నీలవర్ధన్ రెడ్డి, చెన్నకేశవరెడ్డి రామల క్ష్మణ్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి,రిషికేశవరెడ్డి,రమణా రెడ్డి, పద్మనా భరెడ్డి, ఈశ్వరయ్య, రవి,ల ఆధ్వర్యం లో పట్టణం లోని ఆయన గెస్ట్ హౌస్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటుచేసిన జన్మదిన కేకును శ్రీకాంత్ రెడ్డి కట్‌చేసి వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు శ్రీకాంత్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారో గ్యాలతో అష్టైశ్వర్యా లతో ఉండాలని, రాజకీయాలలో ఇలాంటి పదవు లు మరెన్నో అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట పీహెచ్సీ సిబ్బందిచే నల్ల బ్యాడ్జీలతో సంఘీభావ నిరసన

ప్రజాభూమి ఒంటిమిట్ట:

గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందిస్తున్న వైద్యులకు ఇన్సెంటివ్‌లు పెంచాలని డిమాండ్ చేస్తూ విజయవాడలో ఇటీవల చేపట్టిన నిరసనకు రాష్ట్రవ్యాప్తంగా మద్దతు వెల్లువెత్తుతోంది. ఇందులో భాగంగా శుక్రవారం నాడు ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ)లిలో వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి సంఘీభావం ప్రకటించారు వైద్య బృందం ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న వైద్యులకు ప్రస్తుత 15 శాతం ఇన్సెంటివ్‌ను 20 శాతానికి పెంచాలని, ఉద్యోగ భద్రత, వనరుల సరఫరా వంటి సమస్యలపై ప్రభుత్వం తక్షణం స్పందించాలని కోరుతోంది విజయవాడలోని ఉద్యమానికిసంఘీభావంగా ఒంటిమిట్ట పీహెచ్సీ సిబ్బంది చేపట్టిన నిరసన కార్యక్రమం ప్రశాంతంగాముగిసింది. వైద్యుల సమస్యలు సాధారణ ప్రజల ఆరోగ్య సేవలపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున, ప్రభుత్వాన్ని తక్షణ చర్యలకు ఆహ్వానిస్తున్నామని, వైద్యసేవల ప్రాధాన్యతను గుర్తించి, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న సిబ్బందికి తగినగుర్తింపు ఇవ్వాలని, ప్రభుత్వ లక్ష్యాలు చేరుకోవాలంటే ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థ బలపడాల్సిందే అని వారు హితవు పలికారు.




## ఉత్తమ ఎన్ఎస్ఎస్ కార్యక్రమం అధికారి గా డాక్టర్ శ్రీనిత




ప్రజాభూమి, పులివెందుల

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ కార్యక్రమం అధికారి గా డాక్టర్ శ్రీనిత వేమన విశ్వవిద్యాలయం ఉత్తమ ఎన్ఎస్ఎస్ అధికారి గా అవార్డుకు ఎంపికయ్యా రు. ఈ అవార్డును విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ రాజశేఖర్, రిజిస్టర్ పద్మ, వై.వి.యూ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫె సర్ ఎన్.వెంకటరామిరెడ్డి దుశ్యాలువ, ప్రశంసా పత్రము,మెమెంటో తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ యు. శ్రీనిత మాట్లాడుతూ వాలంటీర్ల సహాయంతో అహోబిలం కాలనీలో స్వచ్ఛభారత్ పరిసరాల పరిశుభ్రత మొక్కలు నాటడం నీరు,విద్యుత్ ఆదాపై చుట్టుప క్కల ప్రజలకు అవగాహన కల్పిస్తానని,ఓటర్ అవేర్నెస్ క్యాంపులు,యాంటీ డ్రగ్ అవగాహన,శక్తి ఆప్ ప్రచారం,సైబర్ సెక్యూరిటీ పై అవగాహన క్యాన్సర్,హెచ్ఐవి,టీబీ,కుష్టు,అంటువ్యాధులపై అవగాహన కల్పించడం,మహిళా సాధికారత, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన,అనేక సామాజిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించటం వల్లే ఈ గుర్తింపు లభించింది అని తెలియజేశారు.ఇది తన బాధ్యతను మరింత పెంచిందని తెలియజేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి బాల నారాయణ కళాశాల,అధ్యాపక అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థినిలు శ్రీనితను అభినందించారు.

## ప్రధాన రోడ్డుకు మోక్షం హర్షణీయం

### - పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### - ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డా. ఎన్.తులసి రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

ఎట్టకేలకు వేంపల్లె ప్రధాన రోడ్డుకు మోక్షం కలగడం హర్షణీయం అని మాజీ రాజ్యసభ సభ్యుడు, ఏపీ సీసీ ముఖ్య అధికార ప్రతి నిధి డా.నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం తులసి రెడ్డి మాట్లాడుతూ వేంపల్లె పట్టణ సుందరీకరణకు గత వైకాపా పాలనలో నాలుగు లైన్ల సిసి రోడ్డు మంజూరైనట్లు వెల్లడించారు. 2025 మార్చి నాటికి పనులు పూర్తి కావాల్సి ఉండగా, దురదృష్టవశాత్తు పనులు అర్ధాంతరంగా నిలిచిపోయినట్లు తెలిపారు. దీంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురైనారన్నారు. ఈ విషయంపై పలు మార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని, పనులు పునః ప్రారంభం అయినట్లు వివరించారు. అలాగే పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి, పనులను శీఘ్రగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్ట్ ని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, రమణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ నివారణ చట్టంపై అవగాహన

### - డిహెచ్ఇఓ షఫిఉన్నిషా



ప్రజాభూమి, వేంపల్లె

గర్భస్థ పిండి పరిక్ష, లింగ నిర్ధారణ నివారణ చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తాళ్లపల్లి పిహెచ్సి డిప్యూటీ హెల్త్ ఎడ్యూకేటర్ షఫిఉన్నిషా అన్నారు. శుక్రవారం స్థానిక అంగన్వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో మగ పిల్లలపై మక్కువతో ఆడ పిల్లలను పెంచలేక పోవడం అజ్ఞాన మన్నారు. మూఢ నమ్మకాల వల్ల ఆడ పిల్లలను గర్భస్థ పిండ దశలోనే అంతమొం దిస్తున్నారని, ఇది చట్టరీత్యా నేరమన్నారు. వీటి నివారణకు పిసిపిఎన్డిటీ చట్టం 1994 అమల్లోకి వచ్చిందనారు. గర్భస్థ పిండ పరిక్ష నిర్వహిస్తే భారీ జరిమానాతో పాటు 3 ఏళ్ల జైలుశిక్ష విధిస్తారన్నారు. అలాగే ఆడ శిశువును కాపాడి, సృష్టిని రక్షిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రాణి, ఏఎన్ఎం లక్ష్మిదేవి, సుజాత, అంగన్వాడీ సిబ్బంది జీవకళ, మహిళలు, గర్భిణీలు పాల్గొన్నారు.

## ఆర్ఎక్స్ - పిఎక్స్ నూతన హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని అంబకపల్లి రోడ్డు సమీపంలో నూతనంగా నిర్మించిన ఆర్ఎక్స్‌బిపి ఎక్స్ హాస్పిటల్ ను శుక్రవారం ప్రారంభించారు. ప్రారంభో త్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించా రు. ఈ సంద ర్భంగా ఎల్ఐసి రమణారెడ్డి ని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఇలాంటి హాస్పిటల్ నిర్మించడం చాలా సంతోషంగా ఉందని ఆయన కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజాభూమి



# సి. రామాపురంలో ఆర్ ఆర్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం




ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

రామచంద్రపురం మండలంలో సి రామాపురం లో తిరుపతి ..పచ్చికాపల్లం ప్రధాన రహదారి వద్ద లిటిల్ ఏంజెల్స్ విద్యాసంస్థల అధినేత కె రమాదేవి రాజగోపాల్ రెడ్డి కుమార్తెలతో కలిసి ఆర్ఆర్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించారు. వినియోగదారులకు నాణ్యమైన ఆయిల్ అందిస్తామన్నారు. వినియోగదారులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే నాణ్యమైన ఆయిల్ అందిస్తామన్నారు. మండల ప్రజలతోపాటు తిరుపతి, వెదురు కుప్పం మండల ప్రజలకు ఎప్పుడు ఈ యొక్క ఫిల్లింగ్ స్టేషన్ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సి రామాపురం సర్పంచ్ కె సుబ్రహ్మణ్యం రెడ్డి,టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి, సీనియర్ నాయకులు కొట్టే నరసింహా రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, కొల్లం గుంట మునిరామిరెడ్డి, కొట్టే ధనుంజయ రెడ్డి, రంజిత్ కుమార్ రెడ్డి, వివిధ విద్యాసంస్థలు అధినేతులు శ్రీకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, విశ్వనాథం రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, రవీంద్ర రెడ్డి,ఓ వెంకట రమణ రెడ్డి, తమ్మినేని వెంకటేశ్వర్లు, రఘు,తిరుపతి డివిజనల్ రీటైల్ సేల్స్ మేనేజర్ జయంత్ కుమార్, ఐఓసియల్ సేల్స్ మేనేజర్ ప్రభాకరన్, తిరుపతి డివిజనల్ ఐఓసియల్ చీఫ్ మేనేజర్ సత్యనారాయణ,యం శేఖర్ రెడ్డి, మేనేజర్ జనార్ధన్, బత్తి రెడ్డి ముని కృష్ణారెడ్డి సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆయుధపూజ నిర్వహించిన శివ సాయి డ్రైవింగ్ స్కూల్




ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తిలోని శివ సాయి మోటార్ డ్రైవింగ్ స్కూల్‌లో ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, ట్రైనర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. డ్రైవింగ్ శిక్షణలో ఉపయోగించే వాహనాలను పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివ సాయి మోటార్ డ్రైవింగ్ స్కూల్ కరస్పాండెంట్ సోంపల్లి శేఖర్ నాయుడు మాట్లాడుతూ.. విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. డ్రైవింగ్ శిక్షణకు ముందు ఆచరణలో భద్రతా నియమాలు పాటించాలనే సందేశాన్ని అందించారు. డ్రైవింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ సోంపల్లి పుష్ప మాట్లాడుతూ..మోటారు సైకిల్ నడిపే ప్రతి ఒక్క వాహదారునికి హెల్మెట్ తప్పని సరిగా వాడాలని సూచించారు. కారు నడిపే ప్రతి వాహన దారుడు సీట్ బెల్ట్ తప్పని సరిగా వేసుకోవాలని తెలిపారు, ప్రజలు వాహనాలను రోడ్ల పై నడిపేటప్పుడు వాహన ధ్రువ పత్రమును అన్నింటిని సరిచూసుకోవాలని తెలిపారు. వాహనాలను కేవలం ప్రయాణానికి కాదు, బాధ్యతగా ఉపయోగించాలన్నారు. శిక్షణ పూర్తయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, అందజేశారు. ప్రజల భద్రత కోసం సరైన శిక్షణ ఎంతో కీలకమని సబ్ ఇన్స్పెక్టర్ తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థిని విద్యార్థులకు ఆత్మీయులకు ప్రసాదాలు అందజేశారు...

## నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి




ప్రజాభూమి ప్రతినిధి - ఏర్పేడు

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం ఇసుకతాగేలీ ఎంపీటీసీ ముని రెడ్డి నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండలం అధ్యక్షుడు కునాటి రమణయ్య యాదవ్, సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాధవమాల సర్పంచ్ కరీముల్లా, పాతవిరాపురం సర్పంచ్ గురవారెడ్డి, పార్టీ ఉపాధ్యక్షులు రాజారెడ్డి, లోకనాథ్ రెడ్డి, పెరుమాళ్, జల్లి ప్రసాద్, మునిరత్నం నాయుడు, ప్రభు, కోబాకు సర్పంచ్ చంగ్రాయులు, లోకేష్ యాదవ్, భాస్కర్ రెడ్డి, మహేష్ ఆచారి తదితరులు పాల్గొన్నారు...

## ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారి పై చర్యలు తీసుకోవాలి


### -సిపిఐ పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి డిమాండ్



ప్రజా భూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి యదేచ్ఛగా దుకాణాలును ఏర్పాటు చేసి విద్యుత్ స్తంభాన్ని ఆక్రమించి ఏకంగా స్లాబ్ వేయడం జరుగుతున్న ఇటు మునిసిపల్ అధికారులు కానీ రెవెన్యూ అధికారులు కానీ విద్యుత్ అధికారులు గానీ ఇతని పై ఎందుకు చర్యలు తీసుకోలేదని సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి ప్రశ్నించారు. పట్టణ నడిబొడ్డున యదేచ్ఛగా ఆక్రమణలు చేపడుతుంటే ఆయా శాఖ అధికారులు ఎందుకు అతని పై చట్ట పరమైనచర్యలు తీసుకోవడం లేదు అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఆయా శాఖ అధికారులు ఆక్రమణదారుడు పైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ స్థలాలను కాపాడాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబులెన్స్ యూనియన్ నాయకులు అంజి బాయ్. వెంకటేష్ ఏఐటియుసి నాయకులు జనార్ధన్ మురళి తదితరులు పాల్గొన్నారు...

## బాలికల వసతి గృహమును తనిఖీ చేసిన ఎంపీడీవో



ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలంలో గల ప్రభుత్వ బాలికల వసతి గృహంను కోట మండలం ఎంపీడీవో తనిఖీ చేశారు. సదరు వసతి గృహం నందు పారిశుద్ధ్యం, నీటి సరఫరా, గదుల శుభ్రత మరియు టాయిలెట్స్ చక్కగా మెయింటైన్ చేస్తున్నారా లేదా అని వార్డెన్ ని అడిగి తెలుసుకున్నారు. ఫ్రైడే ను కూడా పాటించి వంట పాత్రలను ఎండకు ఎండకు ఆరబెట్టండి అని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం నందు పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ మరియు శానిటేషన్ సిబ్బంది హాస్టల్ ఏఎస్డబ్ల్యు ఆఫీసర్ ఉష, పాల్గొన్నారు...



# గ్రామాభివృద్ధికి బీఎన్ కండ్రిగ ఎంపీడీఓ చొరవ

### పశువులకు ఖనిజ మిశ్రమాల పంపిణీ - ఐవీఆర్ఎస్ ద్వారా గ్రామస్తులకు ఈకేవైసీ ప్రారంభోత్సవం




ప్రజా భూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని ఆర్.అనంతాపురం, గ్రామ పంచాయతీలో శుక్రవారం పలు గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో మండల ప్రణాళిక మరియు అభివృద్ధి అధికారి ఎంపీడీఓ వెంకట రత్నమ్మ పాల్గొన్నారు. ఐ.వి.ఆర్.ఎస్ గ్రామ పంచాయతీ కార్యకలాపాల్లో భాగంగా ప్రజలతో సమాచార పరస్పరాన్ని బలోపేతం చేశారు. ఈ సందర్భంగా.. గ్రామస్థులకీ ఈ-కేవైసీ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇది ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల గుర్తింపు కోసం ముఖ్యమని అధికారులు తెలిపారు. పశుసంవర్ధన శాఖ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించబడింది. ఎండ్రోమిటిక్ వ్యాధులకు సంబంధించిన పరీక్షలు, చికిత్సలు అందించబడ్డాయి. స్థానిక గేదె రైతులకు ఖనిజ మిశ్రమాలు మినరల్ మిక్సర్ ఉచితంగా పంపిణీ చేశారు.పశువుల ఆరోగ్య రీత్యా ఇది ఎంతో ప్రయోజనకరమని వైద్యులు వివరించారు. సాధారణ ఆరోగ్య శిబిరంలో గ్రామస్తులకు వైద్య పరీక్షలు, సలహాలు ఇవ్వబడ్డాయి. ఎంపీడీఓ వెంకటరత్నమ్మ మాట్లాడుతూ.. గ్రామీణాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇలాంటి శిబిరాల ద్వారా ప్రజల ఆరోగ్యం, జీవన ప్రమాణాలు మెరుగవుతాయని అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజలు, రైతులు, ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఈవిధంగా మరిన్ని సేవలు అందించాలని కోరారు..

## సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో జీఎస్టీ రీఫార్మ్ పై ప్రత్యేక వర్క్ షాప్





ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రాంగణంలో శుక్రవారం జీఎస్టీ రీఫార్మ్ : సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్" అనే అంశం పై వర్క్ షాప్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీఎస్టీ నిపుణుడైనటువంటి సింహాద్రి మన్నెం ప్రధాన వక్తగా హాజరై, ఇటీవల జరిగిన జీఎస్టీ సంస్కరణల గురించి వివరిస్తూ, వాటి ప్రభావం, ప్రయోజనాలు, విద్యా, వ్యాపార రంగాలలో వాటి ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలన డైరెక్టర్ లక్ష్మయ్య మాట్లాడుతూ ఇటువంటి వర్క్ షాప్ ద్వారా విద్యార్థుల్లో ఆర్థిక, పన్ను వ్యవస్థలపై అవగాహన పెంచడానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్న రాజు మాట్లాడుతూ మధ్య తరగతి కుటుంబాలకు జీఎస్టీ సంస్కరణలు - ఎంతగానో ఆర్థికంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలు




ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలను ప్రజలకు తెలియజేయడం కోసం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్" నెలపాటు సమగ్ర అవగాహన కార్యక్రమంలో భాగంగా, "వికాస్ విశ్వాస్- నమ్మకమైన అభివృద్ధి" అనే 4వ వారపు కార్యక్రమం కింద, శుక్రవారం బాలాజీ తిరుపతి జిల్లాలోని 6 సర్కిళ్ల వాణిజ్య పన్ను శాఖ అధికారులందరూ, జిల్లా సమన్వయకర్త, జీఎస్టీ ఛాంపియన్షిప్- సంయుక్త కలెక్టర్, తిరుపతి జిల్లా మార్గదర్శకత్వంలో, జిల్లా మానిటరింగ్ అధికారి- అదనపు కమిషనర్ (ఎస్.టి.) సమన్వయంతో, అన్ని జిల్లా స్థాయి అధికారులు, ఎం.పి.డీ.ఓలు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది సహకారంతో శుక్రవారంన క్రింది కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

### టాయ్స్ - స్పోర్ట్స్ ఎగ్జిబిషన్లు మరియు జీఎస్టీ 2.0 అవగాహన కార్యక్రమాలు

జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలను ప్రజలకు వివరించేందుకు, వాణిజ్య పన్ను శాఖ అధికారులు, యూత్ అడ్వాన్స్మెంట్, టూరిజం అండ్ కల్చర్ శాఖ సహకారంతో, స్థానిక డీలర్లు మరియు చిన్న స్థాయి తయారీదారులతో కలిసి, శ్రీనివాస స్పోర్ట్స్ స్టేడియం (తిరుపతి), కొత్తగుంట గ్రామం (చిత్తమూరు మండలం), గూడూరు పట్టణంలోని వివిధ క్రీడా వస్తు దుకాణాలు, శ్రీకాళహస్తి, సూలూరు పేట, నాయుడుపేట, పుత్తూరు, పాకాల, అలాగే జిల్లాలోని 34 మండలాలు, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ మరియు అన్ని మున్సిపాలిటీలలో ప్రదర్శనలు నిర్వహించారు. ఈ ప్రదర్శనల ద్వారా పునర్వ్యవస్థీకృత జీఎస్టీ 2.0 నిర్మాణంలో క్రీడా సామగ్రి ధరలు తగ్గడం మరియు ప్రజలకు మరింత చౌకగా అందుబాటులోకి రావడం వంటి అంశాలను ప్రదర్శించారు. జీఎస్టీ 2.0 సంస్కరణల కింద, ఎడ్యుకేషనల్ మరియు లెర్నింగ్ టాయ్స్, సాంప్రదాయ హస్తకళ బొమ్మలు మరియు ప్రాథమిక క్రీడా వస్తువులు (బంతులు, రాకెట్లు మొదలైనవి) పై కేవలం 5% పన్ను మాత్రమే విధించబడుతుంది. ఈ సంస్కరణల ద్వారా పిల్లలు, యువతలో శారీరక మరియు మానసిక అభివృద్ధికి ప్రోత్సాహం లభించడం తోపాటు, స్థానిక తయారీదారులు మరియు చిన్న వ్యాపారులు లాభపడుతున్నారు. ఈ కార్యక్రమాలలో "వోకల్ ఫర్ లోకల్" పథకానికి అనుగుణంగా దేశీయంగా తయారైన (స్వదేశీ) క్రీడా మరియు ఆట వస్తువులను ప్రోత్సహించారు. క్రీడలు, ఫిట్నెస్ కార్యకలాపాల పట్ల యువతలో ఆసక్తి పెంచే దిశగా ఈ కార్యక్రమాలు దోహదపడ్డాయి. జీఎస్టీ 2.0 అమలు ముందు మరియు తర్వాత ధరల తేడాను చూపిస్తూ డిస్ప్లే చార్టులు, అవగాహన పత్రాలు ప్రదర్శించబడ్డాయి. ఈ ప్రదర్శనలకు ప్రజల నుండి మంచి స్పందన లభించింది. జీఎస్టీ 2.0 సంస్కరణలు వినియోగదారులకు పొదుపు, వ్యాపార వృద్ధి, సమగ్ర అభివృద్ధి ఎలా అందిస్తున్నాయో స్పష్టంగా వివరించబడ్డాయి.

### తయారీదారులు మరియు డీలర్ల కస్టమర్ సందర్శనలు

డిక్సన్ టెక్నాలజీ (రేణిగుంట) మరియు శ్రీ సిటీ ఎస్ఈజెడ్ ప్రాంతంలోని వివిధ పరిశ్రమలలో, తయారీదారులు,డీలర్లచే కస్టమర్ సందర్శనలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్శనల ద్వారా గ్రాహకులు, వ్యాపారుల మధ్య ప్రత్యక్ష పరస్పర చర్య జరిగింది. జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలను మూలస్థాయిలో ప్రజలకు చేరవేసి, తయారీదారులు, డీలర్లు మరియు వినియోగదారుల మధ్య నమ్మక బంధం బలపరచబడింది. జీఎస్టీ 2.0 ద్వారా ధరల తగ్గుదల ఉదాహరణలను నిజమైన ఉత్పత్తుల ధరల తులనాత్మక ప్రదర్శనల ద్వారా చూపించారు. అదనంగా, జీఎస్టీ అమలు ముందు, తర్వాత ధరల తేడాలను చూపించే పత్రికలు (ఫ్లయర్లు) ప్రజలకు పంపిణీ చేయబడ్డాయి.

### కార్యక్రమాల షెడ్యూల్ మరియు డాక్యుమెంటేషన్ పూర్తి

జీఎస్టీ 2.0 సంస్కరణలు మరియు "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" కింద నిర్వహించిన మొదటి, రెండవ, మూడవ మరియు నాల్గవ వారపు కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూలింగ్ మరియు డాక్యుమెంటేషన్ పనులు గ్రామ/వార్డు మరియు మండల స్థాయిల్లో జి ఎస్ డబ్ల్యూ ఎస్ ఛాంపియన్లచే పూర్తి చేయబడ్డాయి.

## శ్రీవారికి కొప్పెర హుండీ విరాళం



ప్రజాభూమిప్రతినిధి - తిరుమల

తిరుమల శ్రీవారికి శుక్రవారం కొప్పెర హుండీ విరాళంగా అందింది. తిరుపతి సమీపంలోని కొప్పెరవాండ్లపల్లెకు చెందిన కొప్పెర సాయిసురేష్ ఈ మేరకు హుండీని ఆలయంలో పోటు పేష్కార్ శ్రీ మునిరత్నంకు అందించారు. రాగి, ఇత్తడితో కలిపి తయారుచేసిన ఈ హుండీ బరువు 70 కిలోలు ఉంటుందని, దీని విలువ రూ.2.50 లక్షలని దాత తెలిపారు. తాము 1821 సంవత్సరం నుండి వంశపారంపర్యంగా స్వామివారికి కొప్పెర హుండీలు సమర్పిస్తున్నామని వెల్లడించారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 9

శనివారం 18, అక్టోబర్ 2025

## పారిశుద్ధ్య కార్మికుల వేతనాల చెల్లింపులో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్ డిమాండ్ చేయడం జరిగినది

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:



సత్యవేడు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు చెల్లింపు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్ డిమాండ్ చేయడం జరిగినది. శుక్రవారం మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో విలేకర్ల సమావేశంను మెలుగు రమేష్ నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు మెలుగు రమేష్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం లో పనిచేస్తున్న 13 మంది పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం గత నాలుగు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంపై ఎంతవరకు సభబని ప్రశ్నించారు. అలాగే వారికి అందవలసిన పిఎఫ్ కూడా సక్రమంగా వారి ఖాతాలో జమ చేయకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఇదే పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వంలో నన్న తమ వేతనాలు సక్రమంగా అందుతోందని ఆశించిన పారిశుద్ధ్య కార్మికులకు నిరాశనే మిగిల్చిందని ఆవేదన వ్యక్తపరిచారు. ఆరోగ్య కేంద్రం లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు చెల్లింపు విధానాన్ని ప్రభుత్వం కాంట్రాక్టర్లకు అప్పజెప్పడం వల్లనే ఈ పరిస్థితి నెలకొందన్నారు. తమకు జీతాలు సక్రమంగా అందక ఇబ్బందులకు గురువుతున్నామని కార్మికులు ఆందోళన వెల్లగక్కుతున్నప్పటికీ ఆరోగ్య కేంద్రం నిర్వాహ కమిటీ మిన్నకుండటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా కార్మికుల వేతనాలు చెల్లింపులో నిర్లక్ష్యం అదే తంతుగా కొనసాగిస్తూ వారి కుటుంబ జీవనోపాధిని అగాధంలోకి నెట్టివేయడం బాధాకరమన్నారు. ఇప్పటికన్నా ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి కాంట్రాక్ట్ విధానాన్ని రద్దుచేసి పారిశుద్ధ్య కార్మికులకు బకాయి జీతాలు అందించి ప్రతి నెల వేతనాలు సక్రమంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ మండల కార్యదర్శి విజయ్ భాస్కర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కె.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

- 22 వ తేదీ సూళ్లూరుపేట లోని శ్రీ సత్య సాయి కళ్యాణ మండపం జాబ్ మేళా
- ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్
- కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఆర్ లోకనాథం

ప్రజాభూమి ప్రతినిధి – సూళ్లూరుపేట టౌన్:



సూళ్లూరుపేటలోని శ్రీ సత్య సాయి కళ్యాణ మండపంలో జరగబోయే జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి అని తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ కోరారు. శుక్రవారం తిరుపతి కలెక్టరేట్ కార్యాలయంలో జాబ్ మేళా పోస్టర్ ను కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్చేంజ్, సీడప్ ఆధ్వర్యంలో 22 వ తేదీన బుధవారం ఉదయం 8 గంటల నుంచి సూళ్లూరుపేట లోని శ్రీ సత్య సాయి కళ్యాణ మండపం లో జాబ్ మేళాను యువతి యువకులు ఉపయోగించుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలోని చదువుకుని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువతి యువకుల కోసం, శ్రీ సిటీ, మేనకూరు సెజ్, ఈఎంసి క్లస్టర్, తిరుపతి, మరియు చెన్నైలోని 21 బహుళ జాతీయ కంపెనీలలో 1000 పైగా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడును, కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని ఐదవ తరగతి పైన పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ లేదా ఐటిఐ లేదా డిప్లమా లేదా ఏదైనా డిగ్రీలో లేదా పీజీలో ఉత్తీర్ణత అయిన యువతి యువకులు ఈ మెగాజాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఆర్ లోకనాథం మాట్లాడుతూ ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు క్రింద తెలుపబడిన రిజిస్ట్రేషన్ లింక్ లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలెను మరిన్ని వివరాలకు 9121646661, ౦919985056929, 9988853335 మొబైల్ నెంబర్లను సంప్రదించగలరు. రిజిస్ట్రేషన్ కోసం చివరి తేదీ 20 వ తేదీ, స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా కలదన్నారు. జాబ్ మేళాకు( ఇంటర్వ్యూలకు) హాజరయ్యా యువతి యువకులు పైన ఇచ్చిన రిజిస్ట్రేషన్ లింకులో ఆధార్ ఓటిపి తో ట్రైనీ రిజిస్ట్రేషన్ చేసుకొని మరియు మీ ప్రొఫైల్ లాగిన్ అయ్యి అన్ని కంపెనీలకు అప్లై చేసుకుని అడ్మిట్ కార్డుతో ఇంటర్వ్యూలకు హాజరవ్వవలెనన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, జనరల్ మేనేజర్ ,డిఐసి, భరత్ కుమార్ రెడ్డి, జోనల్ మేనేజర్, ఏపీఐఐసీ, ప్రభావతి, ఏపీ డి, డిఆర్డిఏ, ఆర్.లోకనాథం, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, ఏ.గణేష్, జిల్లా ప్లేస్మెంట్ ఆఫీసర్, ఏపీ ఎస్ ఎస్ డి సి, ఏ సునేషు, నాన్ టెక్నికల్ ఆఫీసర్, ఏపీ ఎస్ ఎస్ డి సి, కే మహేష్, ఈ ఎస్సీ కోఆర్డినేటర్, ఏపీ ఎస్ ఎస్ డి సి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరి కైలాస ధామంలో వెయిటింగ్ హాల్ - పరిపాలన భవనం కు భూమి పూజ చేసిన దాతలు..!

### కైలాస ధామం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొన్న దాతలు..






ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరిలో కైలాస నామం లో వెయిటింగ్ హాల్ మరియు పరిపాలన భవనం కు శుక్రవారం దాతలు చేతులు మీదుగా నిర్వహించారు. కైలాస ధామం కు విరాళాలు ఇచ్చిన దాతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కైలాస ధామం కు స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో, చంద్రగిరి పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న కైలాస ధామంకు నిర్మాణానికి ముందుకు వస్తున్న దాతలు. ఏప్రిల్ లో కైలాస ధామంకు తొలుత భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే పులివర్తి నాని .కైలాస ధామం నిర్మాణానికి దాతలు సుమారు 35 లక్షల రూపాయలు విరాళాలు ప్రకటించారు. దానిలో భాగంగా దాతలు రిటైర్డ్ టీచర్స్ పిచ్చి జనార్ధన్ రెడ్డి, విశాలాక్షి దంపతులు సుమారు 14 లక్షల రూపాయలను విరాళం ప్రకటించారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ నాగరాజ నాయుడు శ్రీదేవి దంపతులు, రిటైర్డ్ హిందీ పండిట్ వెంకటరెడ్డి సుశీలమ్మ దంపతులు ఇద్దరు కలసి 21 లక్షల రూపాయలు విరాళం ప్రకటించారు. రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ తరపున సుమారు 3,60,261 రూపాయలను విరాళం ప్రకటించారు. ఈ కైలాస ధామం పనులు త్వరగా పూర్తిచేసుకొని ప్రజలకు అందుబాటులోకి రావాలని దాతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కైలాస ధామం కమిటీ సభ్యులు, దాతలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి నెల దర్శన కోటా విడుదల వివరాలు

ప్రజభూమిప్రతినిధి – తిరుమల



2026 జనవరి నెలకు సంబంధించి టీటీడీ విడుదల చేయు వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లు, అంగ ప్రదక్షిణ టోకెన్లకు సంబంధించిన జనవరి నెల కోటాను అక్టోబర్ 19న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం అక్టోబర్ 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు అక్టోబర్ 21 నుండి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయి.

**23న ఆర్జిత సేవా టికెట్ల విడుదల**

కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను 23న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్ లైన్ లో విడుదల చేయనుంది.

**వర్చువల్ సేవల కోటా విడుదల**

వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

**24న శ్రీవాణి దర్శన కోటా విడుదల**

శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 24న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నారు.

**వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా**

వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

**25న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల**

ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 25న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

**తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల**

తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను 25న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

## శ్రీజ ఆధ్వర్యంలో పాలమిత్రులకు మిక్సీల పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి కెవిబి పురం



కేవిబి పురం మండల మహిళా సమైక్య కార్యాలయంలో శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజర్ ఆధ్వర్యంలో కెవిబి పురం పరిధిలోని 48 మంది పాల మిత్రులకు దీపావళి కానుకగా మిక్సీలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా ఆఫీసర్ జ్యోతిశ్వర్ రెడ్డి ప్రతి సంవత్సరం శ్రీజ మహిళా మిల్ క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ తమన్ పాలమిత్రుల సంక్షేమం కోసం ప్రత్యేక బహుమతులను ప్రతి సంవత్సరం అందజేస్తుంది, ఈ సంవత్సరం కూడా మిక్సీ అందజేయడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఏపీఎం ఇందిర సూపర్వైజర్స్ శేఖర్, కార్తీక్, బాలాజీ, భాస్కర్, టెక్నీషియన్ శివసాగర్ పాల మిత్రులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి శనివారం వారపు సంతను ఏర్పాటు చేస్తాం -:చినబాబు

ప్రజా భూమి ప్రతినిధిరామచంద్రపురం

రామచంద్రాపురం మండలంలోని కమ్మపల్లి గ్రామంలో శనివారం వారం సంతను ప్రారంభించనున్నట్లు తెదేపా చిత్తూరుపార్లమెంటరీ అధికార ప్రతినిధి చినబాబు తెలిపారు. శుక్రవారం పంచాయతీ కార్యద ర్శి శివప్రసాద్ కమ్మపల్లిలో రైతులు, గ్రామస్తులతో సమావేశాన్ని నిర్వహించి అందరి అభిప్రాయాలు మేరకు ప్రతి శనివారం సంతను నిర్వహించడానికి రైతులు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సతీష్, ఝాన్సీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రమ్య, తెదేపా చిత్తూరు పార్లమెంటు అధికారి ప్రతినిధి చినబాబు, తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నీలకంఠ చౌదరి, నాయకులు మధుసూదన్, మునిరత్నం నాయుడు, భక్తవత్సలంనాయుడు, ప్రకాష్, ఆరికృష్ణ, రైతులు పాల్గొన్నారు.



## శని త్రయోదశి సాయంత్రం 4 గంటలకు ఆరంభం -తైలాభిషేకం, ప్రదోష పూజలు

ప్రజా భూమి ప్రతినిధిరామచంద్రపురం



రామచంద్రపురం మండలం రాయల చెరువు పంచాయతీ చాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ ఛాయామార్తాండ శ్రీ శనీశ్వరాలయంలో శనివారం శని త్రయోదశి సాయంత్రం నాలుగు గంటలకు ఆరంభం అవుతుందని ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి తైలాభిషేకం శివునికి ప్రదోష పూజలు శాంతిహోమాలు



అత్యంత ప్రీతికరమైన తైలాభిషేకం చేశారు. తదుపరి పాలు పెరుగు నెయ్యి పంచామృతం సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ శాస్త్రుత్తంగా శని నివారణ, శాంతి హోమం, గణపతి హోమం, నవగ్రహ శాంతి నివారణ హోమం చేస్తామ న్నారు.శని ప్రభావం కలిగి ఉన్న భక్తులు అష్టమ శని, అర్ధాష్టమ శని, ఏనాటి శని, శాంతి హోమం, నవగ్రహ దోష నివారణ హోమం, గణపతి హోమం, చండీ హోమం వారి వారి గ్రహ స్థితులను అనుసరించి ప్రతి శనివారం ప్రత్యేక పూజలు చేస్తామని తెలిపారు.

## సాంస్కృతిక సంబరాలు జయప్రదం చేయండి

### -డప్పు కళాకారుల రాష్ట్ర కార్యదర్శి మారెళ్ల.శ్రీనివాసులు

ప్రజాభూమి ప్రతినిధి – యర్రావారిపాలెం



యర్రావారిపాలెం మండలం బోడెవాండ్లపల్లి పెట్రోల్ బంకు దగ్గర దీపావళి పండుగా సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో దళిత డప్పు కళాకారుల సంఘంచే ఈ నెల 18,19 తేదీన సాంస్కృతిక సంబరాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని డప్పు కళాకారులు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారేళ్ల శ్రీనివాసులు, మండల కార్యదర్శి పాటూరు.రెడ్డప్ప తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ స్థాయిలలో ఉన్న మండల అధికారులు ప్రముఖ నాయకులందరూ పాల్గొంటారని తెలిపారు. డప్పు కళాకారులు తమ తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించి జయప్రదం చేయాలని కోరారు. రాబోయే ప్రభుత్వ పథకాల ప్రచార బృందాలలలో నైపుణ్యం కలిగిన కళాకారులు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు...

## ఘనంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి పవిత్రోత్సవాలు ప్రారంభం..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయ పవిత్రోత్సవాలు శుక్రవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివార్లను యాగశాలకు వేంచేపు చేసి వైదిక కార్యక్రమాల్లో భాగంగా పుణ్యాహవచనం, పంచగవ్యారాధన, రక్షాబంధనం, అన్నప్రానాయానం నిర్వహించారు. ఆ తరువాత స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం జరిగింది. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనం ఇచ్చారు. సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు నిర్వహించి పవిత్ర ప్రతిష్ట నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేకశ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, ఆర్జితం ఇన్స్పెక్టర్ ధనశేఖర్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీవారి లడ్డూ ప్రసాదాల ధరలను పెంచుతున్నట్లు వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తం

### -టిటిడి చైర్మెన్ బీఆర్ నాయుడు

ప్రజభూమిప్రతినిధి – తిరుమల



శ్రీవారి లడ్డూ ప్రసాదాల ధరలను పెంచుతున్నట్లు కొందరు అవాస్తవ సమాచారాన్ని ప్రచారం చేయడం సరికాదని టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రతిష్టను, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతో ఇలాంటి చౌకబారు వార్తలను ప్రచారం చేయడం తగదన్నారు. ఇలాంటి వార్తలు పూర్తి అబద్ధమైనవని, ఆధారాలు లేని వార్తలని ఆయన ఖండించారు. ఉద్దేశ్యపూర్వకంగా తప్పుడు వార్తలను ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. టిటిడి లడ్డూ ప్రసాదాల ధరలను పెంచే ఆలోచనేలేదని ఆయన స్పష్టం చేశారు.

## విద్యుత్ అంతరాయం

ప్రజాభూమి ప్రతినిధి – పెళ్లకూరు



తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలోని గత రెండు రోజులుగా విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పలు ప్రాంతాల్లోని ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చిల్లకూరు, జీలపాటూరు, గ్రామాల్లో విద్యుత్ అంతరాయంతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. విద్యుత్ శాఖ ఏఈ అందుబాటులో లేకపోవడం ఆ శాఖ సిబ్బంది వినియోగదారులకు సరైన సమాధానం, సరైన సమాచారం ఇవ్వకపోవడం వల్ల ప్రజలు విద్యుత్ అంతరాయంతో తిప్పలు పడుతున్నారు. ఆ శాఖ ఉన్నతాధికారుల స్పందించి తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు...

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

శనివారం 18, అక్టోబర్ 2025

# పరిశ్రమల్లో యువతకు మెరుగైన ఉపాధి కల్పించాలి

- పరిశ్రమల శాఖ అధికారులు కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్. వెంకటేశ్వర్
- 33 పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రూ. 5.49 కోట్లు అందించడానికి ఆమోదం




ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:
రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు పెద్దపీట వేస్తోందని, నూతన ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు, పరిశ్రమల్లో యువతకు మెరుగైన ఉపాధి కల్పించేలా పరిశ్రమల శాఖ అధికారులు కృషి చేయాలని, పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు సక్రమంగా అమలు అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫిరెన్స్ హాలు నందు జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డి.ఐ.ఈ.పి.సి) జరిగిన సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ విధానంలో మే, 2025 నుండి 2378 పరిశ్రమలకు గాను 2314 అనుమతులు ఇచ్చామని మరో 58 పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. పరిశ్రమల పరిశీలన కమిటీకి అందిన మేరకు 33 పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రూ. 5.49 కోట్లు అందించడానికి నేడు ఆమోదం తెలిపారు. పెట్టుబడి సబ్సిడీ 12, విద్యుత్ సబ్సిడీ 8, వడ్డీ రాయితీ 10, సేల్స్ టాక్స్ రాయితీ 3, యూనిట్లకు ఆమోదించారు. క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం ప్రింటింగ్ క్లస్టర్, తిరుపతి, కలంకారీ క్లస్టర్, శ్రీకాళహస్తి, నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్, ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి ఏర్పాటుకు చేపట్టిన చర్యల పురోగతిపై సమీక్షించి వేగవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు వివరిస్తూ నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్ మరియు ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి రాష్ట్ర స్థాయి ఆమోదం పొంది ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కొరకు పంపారని తెలిపారు. పరిశ్రమలకు సంబంధించిన అనుమతులు వివిధ శాఖల అధికారుల వద్ద ఉన్న పెండింగ్ అంశాలు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఏ.పి.ఐ.ఐ.సి ద్వారా భూమి కేటాయించబడిన పరిశ్రమలు వివిధ దశలలో వున్నాయని, ఇంకా ప్రారంభించని వాటిని త్వరిత గతిన ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, జోనల్ మేనేజర్ ఏ.పి.ఐ.ఐ.సి తిరుపతి విజయ భరత్ రెడ్డి, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ రామకృష్ణ రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య, రవాణా శాఖ అధికారి మురళి మోహన్, ఎల్.డి.ఎం రవి కుమార్, సంబంధిత జిల్లా అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విజయపురం మండలం ను పారిశ్రామిక హబ్ గా అభివృద్ధి చేస్తాం

## పరిశ్రమలకు భూ కేటాయింపులతో పాటు స్టాంప్ డ్యూటి కూడా ప్రభుత్వమే భరిస్తుంది

## ఇండస్ట్రియల్ మానుఫాక్చరింగ్ అసోసియేషన్ ప్రతినిధులుతో సమావేశం:జిల్లా కలెక్టర్



ప్రజాభూమి ప్రతినిధి, చిత్తూరు(విజయపురం)
విజయపురం మండలంను పారిశ్రామిక హబ్‌గా అభవృద్ధి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. నగరి నియోజకవర్గం విజయపురం మండలం కోసలనగరంలో పరిశ్రమల ఏర్పాటు పై అంబత్తూరు ఇండస్ట్రియల్ మానుఫాక్చరింగ్ అసోసియేషన్ ప్రతినిధులుతో కోసల నగరం నందు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ తో కలసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోసల నగరంలో పారిశ్రామిక వాడ ఏర్పాటుకు ఏ – బ్లాక్ లో 1,500 ఎకరాలు భూమిని గుర్తించడం జరిగిందని, పారిశ్రామిక వాడకు అవసరమైన నీటి సదుపాయం, రోడ్డు, మౌలిక సదుపాయాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. తెలుగు గంగ ద్వారా నిరంతరాయంగా నీటిని అందించడం జరుగుతుందన్నారు. పరిశ్రమలకు అవసరమైన భూమి రిజిస్ట్రేషన్ కు సంబంధించి పూర్తి స్టాంప్ డ్యూటి ప్రభుత్వమే భరించి రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వడం జరుగుతుందన్నారు. పరిశ్రమల హబ్ ఏర్పాటుతో నియోజకవర్గం అభివృద్ధి చెంది నిరుద్యోగ యువతకు ఉపాధి లాభిస్తుందన్నారు.

# వైసీపీ తిరుపతి జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షులుగా తొండూరు రమణయ్య



ప్రజాభూమిప్రతినిధి – వరదయ్యపాలెం
తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నేత తొండూరు రమణయ్య ను జిల్లా ఎస్సి విభాగం ఉప అధ్యక్షుడుగా నియమిస్తూ వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం ఒక పత్రిక ప్రకటన విడుదల చేసింది. ఈ నియామకం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జరిగినట్లు అందులో పేర్కొంది. ఈ నియామకం పట్ల సర్పంచ్ రమణయ్య మాట్లాడుతూ మొదటగా పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు అలాగే వైసిపి రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికు, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి, తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యుడు మద్దెల గురుమూర్తి, సత్యవేడు వైసిపి సమన్వయకర్త నూక తోటి రాజేష్ లకు కృతజ్ఞతలు తెలిపుతున్నాను అని తెలిపారు. అలాగే నియోజకవర్గ వైసీపీ శ్రేణులు అందరికీ ఈ బాధ్యతను అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను అని అన్నారు. పార్టీ నాపై ఉంచిన ఈ బాధ్యత ను రాబోవు ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని జిల్లాలో అందరిని సమన్యాయం చేసుకుంటా పార్టీ బలోపేతం చేస్తూ పార్టీ గెలుపుకు కృషి చేస్తాను అని అయన అన్నారు. తదుపరి వరదయ్యపాలెం మండల నాయకులు మల్లికార్జున రెడ్డి బందిల సురేష్ హరి సుబ్రహ్మణ్యం యాదవ్ మరియు మండల నాయకులు జిల్లా ఎస్ సి సెల్ వైస్ ప్రసిడెంట్ రమణయ్య ను ఆయన కార్యాలయంలో ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆరు నెలలుగా తనను ఇబ్బంది పెడుతున్నారని కార్మికుడు ఆవేదన



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు
తిరుపతి జిల్లా వాకాడు ఆర్టీసీ డిపో నందు తనను గత ఆరు నెలలుగా డిపోలో ఇబ్బందులు పెడుతున్నారని ఒక కార్మికుడు ఆవేదన వ్యక్తం చేశారు. తనకు వచ్చిన డ్యూటీ చార్ట్ ప్రకారం కాకుండా వేరే విధంగా తిప్పుతున్నారని ఆరోపించారు. తాను ఎస్సీని అనే కారణంతో తనకు వచ్చిన డ్యూటీ చాట్ కాకుండా వేరే చాట్ లో తిప్పుతున్నారని ఆరోపించారు. నేను సీనియర్ ని నాకంటే జూనియర్ డ్యూటీ చార్ట్ కి సంబంధం లేకుండా వారికి అనుగుణంగా చేస్తున్నారని ఆయన అన్నారు. నేను దళితుడని నా పైన అధికారులు పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వారి వెంట ఎన్.ఎం.ఏ.యు వాకాడు ఆర్టీసీ డిపో సెక్రటరీ సంపత్ మరియ సభ్యులు, కార్మికులు, పాల్గొన్నారు...

# వర్షం వస్తే జలమయం అధికారులు ఉన్నారా లేరా ?



ప్రజా భూమి ప్రతినిధి – ఏర్పేడు
బండారుపల్లి గ్రామ పంచాయతీ రైస్ మిల్లు వీధిలో వర్షపు నీరు ఎటు పోలేని స్థితిలో మురుగు నీరుగా చేరినాన్న దుర్వాసనతో పురుగులతో ఉన్న నీరు ప్రతి ఇంటికొకరు జ్వరంతో ఇన్ఫెక్షన్లతో ఇబ్బందులు పడుతున్న పట్టించుకున్న నాధుడే లేడు లక్షల పెట్టి డ్రైనేజీ కట్టిన దాన్ని వాడుకులోకి తీసుకొని రాలేదు. పేరుకే పెద్ద పంచాయతీ ఈ నీటి గురించి గ్రామస్తులు ధర్నా చేసిన పత్రికా ప్రకటనలు చేసిన మా గోడు ఎవరూ పట్టించుకోవడం లేదు కానీ మండలాధికారులు దృష్టికి ఎన్ని సార్లు తీసుకొని పోయిన అస్సలు పట్టించుకోవడం లేదు. మేం చేసిన పాపం అన్ని పంచాయతీల్లో రోడ్ల పై కొన్ని నీరు చేరితే హుటాహుటిన అధికారులు పరిగిస్తుంటే మా పంచాయతీలో నెలల కాలాలుగా మురుగు నీరు చేరితే పట్టించుకోరా ఇది ఎక్కడి న్యాయం ఇప్పటికైనా అధికారులు స్పందించి నీళ్లు పోయే మార్గం చూపగలరని గ్రామస్తులు కోరుతున్నారు...

# ఎంజీఎం హాస్పిటల్ ఆధ్వర్యంలో సిపిఆర్ అవగాహనా సదస్సులు






ప్రజా భూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎంజీఎం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో 13 వ తేదీ సోమవారం నుండి 17వ తేదీ శుక్రవారం వరకు శ్రీకాళహస్తి జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల విద్యార్థులకు సిపిర్ అవగాహనా సదస్సులు నిర్వహించి గుండెపోటు సమయంలో సిపిర్ ఎలా చేయాలి ఎలా ప్రాణం కాపాడాలి అని తెలియచేయడమైనది. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీహరి. వైస్ చైర్మన్ డాక్టర్ గుడ్లూరు మయూర్ పాల్గొన్నారు. ఈ సిపిర్ వారోత్సవాల్లో చివరి రోజు ఎంజీఎం డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ..విద్యార్థులకు సిపిర్ అవగాహన కల్పించడం కోసం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెంబెర్ లు, ఎంజీఎం సిబ్బంది ముందుండి అన్ని ఏర్పాట్లు చూసుకున్నారని రాబోయే రోజుల్లో ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేస్తామని శ్రీకాళహస్తి ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఎంజీఎం గ్రూప్ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ సిపిర్ వారోత్సవాల్లో భాగంగా సిపిర్ యొక్క అవసరతను గ్రహించి సహకరించిన. ఎంజీఎం జూనియర్ కాలేజీ, రాయలసీమ జూనియర్ కాలేజీ విక్రమ్ జూనియర్ కాలేజీ, వంశీ జూనియర్ కాలేజీ ఆక్సిఫోర్డ్ డిగ్రీ కాలేజీ యాజమాన్యాలకు ధన్యవాదములు తెలిపారు...

# శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- శెట్టిపల్లిలో ఆధునిక మౌలిక సదుపాయాలతో కూడిన లేఔట్ నిర్మాణం
- త్వరలోనే లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ: జిల్లా కల్లెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్
- తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దివాకర్ రెడ్డి






ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:
శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దివాకర్ రెడ్డి, సంబందిత అధికారులతో కలిసి జిల్లా కల్లెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. శుక్రవారం స్థానిక కల్లెక్టరేట్ లలోని మినీ కాన్ఫెరెన్స్ హాల్ నందు సంబందిత అధికారులు, ప్లానింగ్ అధికారులతో జూమ్ కాన్ఫెరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. శెట్టిపల్లి భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకడంతో, త్వరలోనే లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు జిల్లా యంత్రాంగం సిద్ధం అవుతున్నదని, అందులో భాగంగా శెట్టిపల్లిలో ఆధునిక మౌలిక సదుపాయాలతో కూడిన లేఔట్ నిర్మాణం జరుగుతుందనీ, అందులో రోడ్లు, డ్రైనేజ్, త్రాగు నీటి పైపులు, విద్యుత్ మరియు పార్కులు వంటి సదుపాయాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. లే అవుట్ డెవలప్మెంట్ పనులను సంబందిత అధికారుల సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని తుడా మరియు రెవెన్యు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తిరుపతి రెవెన్యు అధికారి రాంమోహన్, తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి దేవి కుమారి, తుడా భూ సేకరణ అధికారి సుజన,తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు,అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి వాణిశ్రీ, ఎస్.ఈ కృష్ణా రెడ్డి, తిరుపతి అర్బన్ తహసీల్దార్ సురేష్, ఏఈసిఓఎం సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వాకాడు ఆర్టీసీ డిపో వద్ద సమస్యల పరిష్కారం కొరకు ఎన్.ఎం.యు.ఏ ఆధ్వర్యంలో ధర్నా



ప్రజాభూమి ప్రతినిది – వాకాడు
తిరుపతి జిల్లా వాకాడు ఆర్టీసీ డిపోలో కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ రీజనల్ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఆర్టీసీ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.ఎం.యూ.ఎ యూనియన్ నాయకులు మాట్లాడుతూ..డిపోలో ప్రధాన సమస్యల పై గత నెల 29వ తేదీన ఆర్టీసీ వాకాడు డిపో మేనేజర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. గవర్నమెంట్ ప్రతిపాదించిన మహిళా సెలవులను కండక్టర్లకు ఆమోదించాలని కండక్టర్లు డ్యూటీ చేసినప్పటికీ మొత్తం ఆబ్సెంట్లు వెయ్యకూడదని 281ఎడిసి రాజయ్య ఉద్యోగస్థుడి మాట తీరు ప్రవర్తనను డిపో ఉద్యోగస్తులతో మార్చుకోవాలని డిమాండ్ చేశారు. కే.ఎం.పి.ఎల్ పైన వేధింపులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యులు ఇచ్చిన సిక్ కి హెడ్ ఆఫీస్ తిరుపతి జిల్లా డిపిటిఓ జీతంతో కూడిన లీవ్ ఇవ్వాలని అని సర్కులర్ ఇచ్చిన విధులకు హాజరు కావడంలేదని ఆబ్సెంట్ వేస్తున్నారు. డిపో మేనేజర్ కి అనుచరుడుకి చార్ట్ ఉన్న వాళ్ళని పక్కన పెట్టి ఇష్టం వచ్చిన చార్ట్ డ్యూటీ అతనికి ఇస్తున్నారు. డిపిటిఓ, ఈడి, ఏ అసోసియేషన్ నాయకుడిని అవుట్ గోయింగ్ చాట్ నందు ఉంచకూడదని సర్కులర్ ఇచ్చిన దానిని పక్కనపెట్టి వాళ్లనే కొనసాగిస్తున్నారు. ఈ నెల 10వ తేదీన కార్మికులను చర్చలకు పిలవడం జరిగిందన్నారు. కానీ చర్చల సానుకూలంగా జరగనందన 12,13,14 తేదీల్లో డిపో వద్ద నిరసన తెలియ చేయడం జరిగిందన్నారు. దీనికి కూడా డిపో మేనేజర్ స్పందించకపోవడం వల్ల శుక్రవారం, శనివారం ధర్నా చేయాలని ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి సంపత్, వర్కింగ్ ప్రెసిడెంట్ వంశీ, ఉపాధ్యక్షులు పురుషోత్తం, సురేష్, గ్యారేజ్ కార్యదర్శి శ్రీనివాసులు, డిపో కమిటీ సభ్యులు పాల్గొన్నారు...

# ఘర్భ కండ్రిగ భూముల పై కలెక్టర్ కు కలిసిన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

## -ఘర్భ కండ్రిగ సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యేకి హామీ



ప్రజాభూమి ప్రతినిధి – కోట
తిరుపతి జిల్లా కోట మండలం వెంకన్నపాలెంలోని గర్భ కండ్రిగ భూములకు పరిష్కారం చేయాలనీ తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ను శుక్రవారం గూడూరు శాసన సభ్యులు పాశం సునీల్ కోరారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఘర్భ ఖండ్రిగ భూ సమస్య పై కలెక్టర్ కు వివరించారు. త్వరలో సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కు హామీ ఇచ్చారు. కోట మండలం వెంకన్న పాలెం గ్రామంలో ఉన్న 344.77 సెంట్ల భూమి ఘర్భ ఘండ్రిగ గా నమోదు కావడంతో ఈ భూములు రిజిస్ట్రేషన్ జరుగుచున్న మ్యుటేషన్ కావడం లేదు. గత ప్రభుత్వంలో వెంకన్నపాలెం రైతులు ఎమ్మెల్యేకు కలెక్టర్ కు పలుమార్లు కలిసి వినతి పత్రం సమర్పించిన ప్రయోజనం లేకుండా పోయింది. 2024లో టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే వెంకన్నపాలెం సర్పంచ్ మధు యాదవ్ రైతులతో కలిసి గ్రామ సమస్యను ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ గ్రామస్తులు, మధు యాదవ్ తీసుకొని విజయవాడలో ముఖ్యమంత్రి కార్యాలయం, రెవెన్యూ శాఖ మంత్రిని కలిసి సమస్యను వివరించారు. సమస్యను పరిష్కరించమని నాటి జాయింట్ కలెక్టర్ శుభమ్ బన్సల్ కు తెలిపారు. సబ్ కలెక్టర్ జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణలో వెంకన్నపాలెంలో మే నెలలో స్థానిక తహసిల్దార్ జయ జయ రావుతో కలిసి నివేదిక రూపొందించారు. సమస్య పరిష్కారం కాకపోవడంతో వెంకన్నపాలెం గ్రామస్తులు, సర్పంచ్ మధు యాదవ్ మరల ఎమ్మెల్యేని కలవడంతో తక్షణం స్పందించిన ఎమ్మెల్యే శుక్రవారం కలెక్టర్ ను కలిసి సమస్యని పరిష్కరించమని కోరారు...

# అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం గురించి అవగాహనా కల్పించిన కె. వి బి పురం మండల ఐ. టి. డి పి అధ్యక్షులు వినీత్



ప్రజాభూమి ప్రతినిధి కెవిబి పురం పురం
అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం. పేదరిక నిర్మూలన అంటే కేవలం ఆర్థిక సాయం చేయడం కాదు.వారి ఆత్మగౌరవాన్ని కాపాడటం, ఎదగడానికి అవకాశాలను కల్పించడం, అందరితో సమానంగా ముందుకు నడిపించడం. స్వర్ణాంధ్ర విజన్ 2047 లోని ప్రధాన లక్ష్యం పేదరిక నిర్మూలన. ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు కూటమి ప్రభుత్వం మొదటి రోజు నుంచి పనిచేస్తోంది. 16 నెలల్లో 1 లక్ష కోట్ల రూపాయలకు మించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. దేశంలో ఎక్కడా లేనటువంటి విధంగా నెలనెలా రూ.2,758 కోట్లతో 'ఎన్టీఆర్ భరోసా పింఛన్లు' అందిస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా 207 'అన్న క్యాంటీన్లు' పునఃప్రారంభించి 5 రూపాయలకే పేదల ఆకలి తీరుస్తున్నాం. 'దీపం 2.0' పథకంతో పేదింటి మహిళలకు ఏడాదికి 3 ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. పేదింటి పిల్లలు చదువుకుని వృద్ధిలోకి రావాలన్న లక్ష్యంతో ఇంట్లో ఎంత మంది చదువుతుంటే అంతమందికి 'తల్లికి వందనం' కింద ఏడాదికి రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నాం. 'స్త్రీ శక్తి' పథకం ద్వారా ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. రైతులకు 'అన్నదాత సుఖీభవ' పథకం కింద మొదటి విడతగా రూ.7,000లు జమ చేసాం. 'మత్స్యకారుల సేవలో' పథకం కింద రూ.246 కోట్లు, ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమం కింద రూ.435 కోట్లు ఇచ్చాం. ఇలా సంక్షేమ పథకాలు ఇస్తూనే పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎంచుకున్న మార్గమే 'పి-4 జీరో పావర్టీ' కార్యక్రమం. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం సందర్భంగా ఈ హౌలక్ష్యానికి మనందరం పునరంకితమవుదాం అని పిలుపునిస్తూ.... పి-4 కార్యక్రమంలో భాగస్వాములవ్వాలనిహౌప్రతి ఒక్కరినీ కోరుతున్నాను.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 11

శనివారం 18, అక్టోబర్ 2025

# రైల్వే గేటు మరమ్మత్తుల పనుల గుత్తేదారులు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు

## - కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన నాయుడుపేట ఎన్ఎస్ఆర్ కాలనీ వాసులు



ప్రజాభూమిప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్/నాయుడుపేట

తిరుపతి జిల్లా నాయుడుపేట పురపాలక సంఘం ఎన్ఎస్ఆర్ కాలనీ, విన్నమాల గిరిజన కాలనీ వద్ద రైల్వే గేటు మరమ్మత్తుల పనులతో గుత్తేదారులు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర కి నాయుడుపేట ఎన్ఎస్ఆర్ కాలనీ వాసులు వినతి పత్రం అందించారు. సదరు కాలనీవాసులు శుక్రవారం తిరుపతి జిల్లా కలెక్టర్ లో కలెక్టర్ వెంకటేశ్వరుని కలెక్టరేట్ లో కలిశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ నాయుడుపేట మున్సిపాలిటీలో పరిధిలో ఎన్ఎస్ఆర్ కాలనీ నందు గల 78 ఆ నెంబర్ రైల్వే గేటు ఉన్నది అక్కడ గత నెల (26/8/2025) నుండి ఇప్పటివరకు మరమతుల పేరుతో గేట్లు మూసి వేయడం జరిగింది. ఆ గేటు ద్వారా ఎంతో మంది ప్రజలు 150 పైచిలుక కుటుంబాలు ఆ గేటు ద్వారా వాళ్ళ రాకపోకలు సాగిస్తున్నారు. అదేవిధంగా ఉదయం నిద్ర లేచి కూలిపోయిన కూలీ వాళ్లు స్కూలుకి కాలేజీకి వెళ్లే విద్యార్థిని విద్యార్థులు మరో దివ్యాంగులు వాళ్ల పని నిమిత్తం వెళ్లడానికి మరియు ఎవరైనా చనిపోతే వారి శవాన్ని తీసుకోవడానికి చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని ప్రస్తుతం వస్తున్న దారిని మూసేయడం వల్ల విద్యార్థులు సుమారు ఐదు కిలోమీటర్లు నడిచిపోవాలని కూలీలు పనికి పోవాలన్న ఏదైనా ప్రమాదం జరిగి హాస్పిటల్ కి వెళ్ళాలన్నా దివ్యాంగులు వృద్ధులు హాస్పిటల్ కి వెళ్ళాలి అన్న టౌన్ కి వెళ్లాలన్న ప్రజలు అన్నారు. అంతే కాక మా 500 కుటుంబాలు ఎవరైనా చనిపోయిన మా స్మశానం పాత ఎమ్మార్వో ఆఫీసు వెనకాల ఉన్న స్వర్ణముఖి నది ఒడ్డున ఉన్నందున మా శవలను సుమారు 5కీ.మీ నడిచి పోవాలి అన్నారు. అలాగే మా ఆడబిడ్డకు చాల మంది పరిశ్రమల కు వెళ్లే వాళ్ళు ఉన్నారు వారు రాత్రి సమయం లో వస్తున్నారు. వారు ఆ సమయంలో దారిలో రావడం చాలా ప్రమాదకరమని ఆ దారిలో ఎంతోమంది తాగుబోతులు అక్కడ మద్యం సేవిస్తూ ఉంటారు ఆ సమయంలో ఆడబిడ్డలు ఆ దారిలో రావాలంటే చాలా ప్రమాదకరమని వారు అన్నారు. కావున మా యందు దయవుంచి మా సమస్యను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను త్వరలో పరిష్కరించాలని వారు కోరారు. వారికి స్థానికులంగా కలెక్టర్ స్పందించి వెంటనే ఆర్డీవో కి ఫోన్ చేసి ఈ సమస్యని త్వరగా పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తడుకు చందు గోవిందు శ్రీనివాస్, జడ వెంకటేష్ , కప్పల ముని రాజా, అజయ్, కుమార్,రామోజీ, వెంకటరమణయ్య, దారా శేఖర్, అజయ్, వినోద్ కుమార్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పుడు హైటెక్ సిటీ గురించి ఎలా మాట్లాడుకుంటున్నామో?

- భావితరాలు గూగుల్ గురించి అలా మాట్లాడుకుంటాయి
- గూగుల్ డేటా సెంటర్ విషయంలో ఎంత చెప్పినా తక్కువే
- గూగుల్ లక్ష 35 వేల కోట్లు పెట్టుబడులు ఆంధ్రలో పెడుతుంది
- గూగుల్ ఆంధ్రకు రావటం చంద్రబాబు, లోకేష్ లకు ఐటీలో ఉన్న అనుభవానికి నిదర్శనం
- గూగుల్ డేటా సెంటర్ ఆంధ్రప్రదేశ్ కి రావటంతో ప్రపంచం మొత్తం మనల్ని చూసి అసూయపడుతుంది
- అందరం కలిసికట్టుగా దేశాన్ని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలి
- షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు.



ప్రజాభూమి ప్రతినిధి – నెల్లూరు టౌన్

నెల్లూరు నగరంలోని హారనాథపురంలో గల తన క్యాంపు కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్ మన నవ్యాంధ్రప్రదేశ్ కు రావటం అత్యంత సంతోషకరమని అన్నారు. అందరం కలిసికట్టుగా దేశాన్ని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. గూగుల్ ఆంధ్రకు వచ్చిందని గర్వపడాల్సింది పోయి వైసిపి నేతలు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. డేటా సెంటర్ ఆంధ్రప్రదేశ్ కి రావటంతో ప్రపంచం మొత్తం మన రాష్ట్రాన్ని చూసి అసూయ పడుతుందని అన్నారు. అక్కడక్కడ వర్షానికి నీరు వచ్చి ఆగినా వైసిపి నాయకులు దానిని టిడిపి తప్పిదమని చెప్పే పనిలో ఉన్నారని అన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఆంధ్రప్రదేశ్ కు రావటం చంద్రబాబుకు లోకేష్ కు ఐటి రంగంలో ఉన్న అనుభవానికి నిదర్శనమని అన్నారు. దాదాపు కోటి ఇళ్లకు సరఫరా చేసే విద్యుత్తు గూగుల్ డేటా సెంటర్ కు అవసరమని ఆ విద్యుత్తు ఇచ్చేందుకు ఆంధ్ర రాష్ట్రం సిద్ధంగా ఉందని అన్నారు. ఆదాని డేటా సెంటర్ వారు పోర్టుతో కలిపి 15000 కోట్లు మాత్రమే పెట్టుబడి పెట్టారని గూగుల్ లక్ష 35 వేల కోట్లు పెట్టుబడి పెడుతుందని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టుబడులు పెడుతున్నాయంటే ప్రభుత్వం పై ఉండే నమ్మకమని అన్నారు. పరిశ్రమలు వస్తే వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని అన్నారు. గూగుల్ డేటా సెంటర్తో వైజాగ్ సౌత్ ఈస్ట్ ఏషియా మొత్తానికి ఒక హబ్ గా మారనుందని అన్నారు. డేటా సెంటర్ ఆంధ్రకు రావటం వైసిపి నాయకుడు విమర్శలు చేసినంత సులభం కాదని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. భవిష్యత్తులో ఆంధ్ర రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వ ఉండబోతుందని పెట్టుబడులు పెడితే సురక్షితంగా ఉంటుందని నమ్మి నిర్ధారించుకుని గూగుల్ పెట్టుబడులు పెడుతుందని అన్నారు. పక్క రాష్ట్రాలు ఇప్పటికే అభివృద్ధి చెంది ఉన్నాయని మనం రాయితీలు ఇచ్చి పరిశ్రమలను ఆకర్షించాలని అన్నారు. గతంలో ఆంధ్ర రాష్ట్రానికి రాజధాని లేదని ఎప్పటికో కడతారన్న భావన ఉండేదని చంద్రబాబు వచ్చాక ఆ భావన పోయిందని అన్నారు. గూగుల్ డేటా సెంటర్ విషయంలో రాజకీయ నాయకుల పిచ్చికూతలు ఎవరూ నమ్మవద్దని, చంద్రబాబు లోకేష్ ల జీవితంలో ఇది ఒక మైలు రాయిలా నిలవబోతుందని అన్నారు. ఇప్పుడు హైటెక్ సిటీ గురించి ఎలా మాట్లాడుకుంటున్నారో భావితరాలు గూగుల్ గురించి మాట్లాడుకుంటాయని అన్నారు. గూగుల్ డేటా సెంటర్ విషయంలో ఎంత చెప్పినా తక్కువేనని అన్నారు...

# ఎస్సీ ఎస్టీ సమస్యల పట్ల అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించండి

- –రూల్ ఆఫ్ రిజర్వేషన్ను నిక్కచ్చుగా పాటించండి
- –ప్రతి సమస్యకు తక్షణ పరిష్కార మార్గాన్ని చూవండి
- –అలసత్వం వహిస్తే ఉపేక్షించం
- –సంక్షేమ పథకాలను ఎస్సీ ఎస్టీలకు చేరువ చేయండి
- –దళితులను అవమాన పరిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు
- –చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్




ప్రజాభూమి ప్రతినిధి – చిత్తూరు:

ఎస్సీ ఎస్టీ సమస్యల పట్ల అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలి, ప్రతి సమస్యకు తక్షణ పరిష్కార మార్గాన్ని చూపాలనీ చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ జిల్లా యంత్రాంగానికి సూచించారు, అలాగే అలసత్వం వహిస్తే ఉపేక్షించేదేలేదని వారు హెచ్చరించారు.చిత్తూరు కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన డి.వి.యం.సి. సమావేశానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ హాజరై, దళితుల సమస్యలకు సంబంధించిన పలు అంశాలను సుదీర్ఘంగా లోతుగా చర్చించారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ను నిక్కచ్చుగా పాటించాలని ఆదేశించారు. పల్లె ప్రాంతాలలో నివాసముండే ప్రజలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు వివక్షతకు గురవుతూ ఇప్పటికీ అంటరాని వారిగా చూడబడుతున్నారనీ, దళితులకు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించడంలో కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ దళిత సంఘాల నేతలు డి.వి.యం.సి. మీటింగ్లో లేవనెత్తిన అంశాలను సావధానంగా విన్న ఎంపీ, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు ఇందుకు సానుకూలంగా స్పందించారు. రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ అస్పృశ్యతకు తావు లేకుండా పాలన చేస్తున్న ఎన్డీఏ సర్కార్ హయాంలో, ఇలాంటి పోకడలు మంచిది కాదని, మరి ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో వీటిని ఉపేక్షించవద్దని, దళితులను అవమాన పరిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు అని జిల్లా యంత్రాంగాన్ని హెచ్చరించారు. అదేసమయంలో బాధితులు కూడా సరైన ఆధారాలను సంబంధిత అధికారులకు సమర్పించి న్యాయాన్ని పొందాలని తెలియజేశారు. తమకు జరిగిన అన్యాయాన్ని ఎస్సీ, ఎస్టీలు చట్టపరంగా, పోలీసు శాఖ, లేదా.. జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేయడంలో ఎక్కడ వెనకాడ వద్దంటూ హితబోధ చేశారు. ఇక పోతే సిబిల్ స్కోర్ పేరుతో దళితులకు రుణాలను మంజూరు చేయకుండా జాప్యం చేయవద్దని ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ బ్యాంకర్లను కోరారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రుణాలను మంజూరు చేసి దళితులకు బాసటగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేర్ ఆర్డీవో భవాని, నగిరి ఆర్డీవో అనుపమ, చిత్తూర్ ఆర్డీవో శ్రీనివాసులు, చిత్తూరు, పలమనేరు, కుప్పం, నగిరి డిఎస్పీలు అలాగే డివిఎంసి సభ్యులు బి మునీంద్ర నాయక్, వి రాజ్ కుమార్, టి వరలక్ష్మి, జీవి రమణ, సింహం పత్రిక,ఎం శేషాద్రి, కే శంకర్, ఎస్ మునుస్వామి,విజయ భాస్కర్ ,దామోదరం, రఘురాం, ఎస్రవి, ఏ.కుమార్, సారథి, గిరిజన సంక్షేమ అధికారి, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



ప్రజా భూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి మండల పరిధిలో చోటుచేసుకున్న మూడు మరణాలపై మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. మొదటగా పోలీ గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దయాకర్ యాదవ్ తల్లి వృద్ధాప్యంతో మరణించగా, మాజీ ఎమ్మెల్యే పోలీ గ్రామానికి వెళ్లి ఆమెకు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం దయాకర్ యాదవ్ కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తరువాత పాపనపల్లి గ్రామానికి చెందిన నవీన్ (21), పవన్ (20) బుధవారం సాయంత్రం ఆంజనేయపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, మాజీ ఎమ్మెల్యే అక్కడికి వెళ్లి మృతుల కుటుంబాలను పరామర్శించారు. బియ్యపు మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, బాధను వ్యక్తం చేశారు. మృతుల ఆత్మలు శాంతి చేకూరాలని సానుభూతి తెలిపారు

# హర్ష టయోట గ్రామీణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే - విజయశ్రీ

ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట రూరల్

తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని హర్ష టయోటా వారు నిర్వహించిన గ్రామీణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ. ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల.ప్రవీణ్, నాయుడుపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ 786 రఫీ, తిరుపతి పార్లమెంట్ తెలుగు యువత వైస్ ప్రెసిడెంట్ పరసా రాజా, మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# గురుకులాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ



ప్రజా భూమి ప్రతినిధి – నాయుడుపేట రూరల్

తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలను శుక్రవారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల.విజయశ్రీ పరిశీలించారు. పాఠశాల తరగతి గదులు, వంట గదులను సందర్శించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..విద్యార్థుల ఆరోగ్యం వారికి అవసరమైన వసతులు, పాఠశాల ఆవరణలో పారిశుధ్యం తదితర విషయాల పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని క్రమ శిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఏఎంసీ చైర్మన్, సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ఉయ్యాల.ప్రవీణ్, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు అవధానం సుధీర్, పరసా.రాజా, పలువురు నాయకులు పాల్గొన్నారు...

# తిరుచానూరులో గ్యాంబ్లింగ్ రైడ్

## 19 మందిని పట్టుకున్న పోలీసులు



ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు

తిరుచానూరు, మండలంలో ఈ రోజు ప్రొద్దున మూడు గంటల సమయంలో కొంత మంది వ్యక్తులు గ్యాంబ్లింగ్లో పాల్గొంటున్నారని సమాచారం అందింది. వెంటనే సీ.ఐ. తమ సిబ్బందిని ముందుకు పంపించి ఆ స్థలానికి చేరుకుని రైడ్ నిర్వహించారు. ఈ ఆపరేషన్లో 19 మంది వ్యక్తులను పట్టుకున్నారు. వారి వద్ద నుండి మొత్తం రూ. 2,61,500 నగదు సీజ్ చేయబడింది అని పోలీసులు తెలిపారు. ఈ చర్య గ్యాంబ్లింగ్ వంటి నేరాలను అదుపులో ఉంచేందుకు తీసుకున్న కఠిన చర్య. పట్టుబడ్డ వారిని సాక్ష్యాలతో కలిపి కోర్ట్ ముందు హాజరు చేయనున్నారు. వీరంతా తిరుచానూరు చుట్టు పక్కల ప్రాంతాలకు చెందినవారని పోలీసులు తెలిపారు. ఈ ఆపరేషన్లో ట్రైనింగ్ ఎస్ఐ స్వాతి, సిబ్బందిలో ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి పవిత్రోత్సవాలు ప్రారంభం





ప్రజభూమిప్రతినిధి – తిరుపతి

శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయ పవిత్రోత్సవాలు శుక్రవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివార్లను యాగశాలకు వేంచేపు చేసి వైదిక కార్యక్రమాల్లో భాగంగా పుణ్యాహవచనం, పంచగవ్యారాధన, రక్షాబంధనం, అన్నప్రానాయానం నిర్వహించారు. ఆ తరువాత స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం జరిగింది. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు నిర్వహించి పవిత్ర ప్రతిష్ట నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేకశ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, సూపరింటెండెంట్ రాజ్కుమార్, ఆర్జితం ఇన్స్పెక్టర్ ధనశేఖర్, ఆలయ

# జస్టిస్ పై దాడిని ఖండిస్తూ నిరసన ర్యాలీ

ప్రజాభూమి ప్రతినిధి–రాపూరు

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గావాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్,ఎంఎస్ అనుబంధం సంఘాలు శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీ కోరా బిల్డింగ్ వద్ద నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు దళితులపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని,మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పచ్చి గళ్ళ ప్రేమ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకే ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గావాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నామన్నారు.దాడికి పాల్గొన్న వారి పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ మండల అధ్యక్షులు నిప్పట్లపల్లి రత్నయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బక్కా శివశంకర్ మాదిగ ఎంఆర్పిఎస్ ప్రచార కార్యదర్శి నిప్పట్లపల్లి పెంచల ప్రసాద్ మాదిగ ఎం ఎస్ పి వర్కింగ్ ప్రెసిడెంట్ చింతకుంట శ్రీనివాసులు,ఎమ్మార్పీఎస్ టౌన్ ఉపాధ్యక్షులు ఏసుపోగు పెంచలయ్య మాదిగ, అధికార ప్రతినిధి ఆదురు దేవరాజు మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ పచ్చి గల వెంకటరమణ మాదిగ ,ఎంఎస్పి సహాయ కార్యదర్శి శ్రీరాములు మాదిగ కూని పోగు అంకయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల పై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్. ఐ. లక్ష్మీకాంతం



ప్రజా భూమి ప్రతినిధి, ప్రత్తిపాడు

విద్యార్థి దశలో తీసుకోవలసిన జాగ్రత్తలతో పాటు ఉత్తమ విద్యను అభ్యసించి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలని ప్రత్తిపాడు ఎస్ ఐ లక్ష్మీకాంతం అన్నారు. ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు పలు అంశాలపై ఎస్సై లక్ష్మీకాంతం శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోషల్ మీడియాలో పరిచయాలు,ఆన్లైన్ వేధింపులు,ప్రేమ పేరుతో వలవేసి చేసే ఆర్థిక,శారీరక ,మానసికంగా ఇబ్బందులు,మహిళలపై జరుగుతున్న నేరాలు,ఈవ్ టీజింగ్,మరియు చట్టాలపై కూడా విద్యార్థినులకు అవగాహన కల్పించారు.విద్యార్థినీ విద్యార్థులంతా నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,సైబర్ నేరగాళ్లు బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఫోక్సో కేసు, ఈవ్ టీజింగ్,రోడ్డు ప్రమాదాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కిర్లంపూడి ఎంపిపి తోట రవి జన్మదిన వేడుకలు





ప్రజా భూమి కిర్లంపూడి

కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో ఎంపీపీ తోట రవి జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో మండల టిడిపి శ్రేణులు ఘనంగా శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి విచ్చేసిన నాయకులు,అభిమానులు, వీరవరం సచివాలయం సిబ్బంది ఎంపీపీ తోట రవిని పూలమాలలు వేసి దుస్సాలువాలతో ఘన సన్మానం చేయడంతో పాటు వారి వెంట తీసుకొచ్చిన కేకులు కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా తోట రవి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయాలని వారికి అల్పహార విందు ఏర్పాటు చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బస్వా వీరబాబు,తోట గాంధీ, భూపాలపట్నం ప్రసాద్,వీరంరెడ్డి కాశిబాబు,జ్యోతుల రాంబాబు,చదరం చంటిబాబు,తూము కుమార్,గుడాల రాంబాబు,కుర్ల చినబాబు,కాళ్ళ వెంకటేష్, కంచుమర్తి రాఘవ,పట్టు చంటిబాబు,బొజ్జపు శ్రీనివాస్,గరగ గోవింద్,పాఠంశెట్టి మురళి,గండే కాశీ విశ్వనాథ్,బొదిరెడ్ల సుబ్బారావు,బొడ్డేటి సుమన్,గోడే బాల,కంటా శ్రీను,అనుకూల శ్రీకాంత్,సిద్ధు, జూనియర్ అసిస్టెంట్ యు ఆర్ బి ఆచార్యులు తదితరులు పాల్గొని తోట రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కిర్లంపూడి ఎంపిడివో కార్యాలయంలో ఘనంగా ఎంపీపీ తోట రవి పుట్టినరోజు వేడుకలు



ప్రజా భూమి కిర్లంపూడి

మండల కేంద్రమైన కిర్లంపూడి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తోట రవి జన్మదిన వేడుకలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు.ఎంపీడీవో బావిశెట్టి హరికృష్ణ ఆదేశాలతో ఏవో ప్రసాద్,జూనియర్ అసిస్టెంట్ యు ఆర్ బి ఆచార్యులు ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది కేక్ కట్ చేయించి రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.వెలుగు ఏపిఎం వేద కుమారి ఆధ్వర్యంలో సిసిలు,యానిమినేటర్లు,ఎంఈఓ టి జోసెఫ్ ఆధ్వర్యంలో విద్యా శాఖ సిబ్బంది,కిర్లంపూడి సొసైటీ చైర్మన్ కుర్ల చినబాబు,సీఈవో పంపన వెంకటరమణల ఆధ్వర్యంలో,ఉపాధి హామి సిబ్బంది,మండలంలో ఉన్న పంచాయతీ కార్యదర్శులతో పాటు వివిధ శాఖల అధికారులు,మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు తోట రవిచే కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ జన్మదిన వేడుకల్లో వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ,సర్పంచులు సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు,పట్టు చంటిబాబు,కంటా శ్రీను,నాయకులు తూము కుమార్,కాళ్ళ వెంకటేష్,అల్లు శివరామకృష్ణ,నంది బాలకృష్ణ,ఆళ్ల నానాజీ,ఆళ్ల శ్రీమన్నారాయణ,ఆళ్ల బాబులు, మళ్ల నాగబాబు,దాడి పెదబుజ్జి,మద్దాల రాంబాబు,బొడ్డేటి గణపతి,గోడే బాల,గరగ గోవింద్,మండలంలోని పార్టీలకతీతంగా నాయకులు,రవి అభిమానులు,వివిధ శాఖల సిబ్బంది ఎంపీపీ తోట రవిని కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్న అపూర్వ పూర్వ విద్యార్థులు

ఏలేశ్వరం ప్రజా భూమి ప్రతినిధి




ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలో 1990 మధ్య 1995 సంవత్సరాల లో విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ కలయిక సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిన్నంపేట గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి ఎల్లపు వీరభద్రరావు ( అబ్బులు)తనయుడు. ఎల్లపు సురేంద్ర శ్రీమతి రేణుక ఆర్థిక సహాయంతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థిని విద్యార్థులు సకుటుంబ సపరివార సమేతంగా హాజరయ్యి తమ చిన్ననాటి జ్ఞాపకాలను జ్ఞాపకం చేసుకుంటూ తమ అనుభవాలను పంచుకున్నారు.. ఈరోజు తాము ఈ స్థాయికి వచ్చామంటే తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయుల కృషియని తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులను గుర్రాల రథంపై మంగళ వాయిద్యాలతో వేదమంత్రాలతో




బాజా బజంత్రీలతో బాణాసంచా మరియు పూల వర్షాల మధ్య ఊరంతా ఊరేగిస్తూ పాఠశాలకు ఆహ్వానం పలికారు.గురువులకు సన్మానం చేస్తూ తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ శాంతికి చిహ్నమైన పావురాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులకు తీపి జ్ఞాపికను అందజేస్తూ కష్టం లో ఉన్న ప్రతి స్నేహితులకు ఆపదలో ఉన్న ఎవరికైనా తమ వంతు సహాయంగా కొంత సొమ్మును ప్రకటించి ప్రతి సంవత్సరం ఎవరో ఒక్కరికి సహాయం చేయాలనితీర్మానం చేశారు. ఈ కార్యక్రమానికి విద్యాబుద్ధులను బోధించిన గురువులు ఎస్.జహరుద్దీన్ మాస్టర్ కి, ఎన్ తిరుపతిరావు మాస్టర్ కి ఐ ఎల్ ఎం రాజు మాస్టర్ కి పూలమాలతో దుస్సాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య నిర్వాహకులుగా పాసిల తాతారావు, మేడిది సింహాచలం, పలివెల సూర్య కుమార్, తిబిరిశెట్టి శ్రీనివాస్, షేక్ బాను, కొట్టన శ్రీను మంగా దంపతులు మరియు పూర్వ విద్యార్థిని విద్యార్థులు తమ యొక్క సహాయ సహకారాలు అందించారు.

## కాంట్రాక్టు లెక్చరర్స్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ పునః ప్రారంభించండి

### ఇంటర్ కమీషనర్ కి విజ్ఞప్తి చేసిన పలు సంఘ నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




కాంట్రాక్టు లెక్చరర్స్ క్రమబద్ధీకరణ పునః ప్రారంభించాలని పలు సంఘాల నాయకులు శుక్రవారం ఇంటర్మీడియట్ బోర్డు కమీషనర్ ని తాడేపల్లిలో వారి కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ కారణంగా చివరి దశలో ఆగిపోయిన కాంట్రాక్టు లెక్చరర్స్ కమబద్దీకరణ ప్రక్రియ పునః ప్రారంభించి న్యాయం చేయాలని కోరారు.మే నెలలకి సంబంధించిన 2024 మరియు 2025 వేతనాలు వెంటనే మంజూరు చేయాలని కోరారు.రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా పదవీ విరమణ వయసు 62 కి పెంచాలన్నారు.రెగ్యులరైజేషన్ కోసం చేసిన యాక్ట్ 30 సమయం త్వరలోనే ముగుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయం జరుగుతుందని ఆశించినప్పటికీ ,,ఏడాదిన్నర కాలం గడిచినా ఇప్పటివరకు తమని పట్టించుకోలేదని వాపోయారు.ఇప్పటికయినా స్పందించి వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు లెక్చరర్స్ సంఘ నాయకులు వై.జాన్ బాబు,మాణిక్యం గొర్ల,బి.జె గాంధీ,దీపా,మన్సూర్ అలీ,రౌతు గోపి,రమేష్ బాబు,విజయభేరి,బి ఎస్ ఆర్ శర్మ,గుమ్మడి రమణ,ఉండ్రు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ 2025 లో ఎంపికైన 74 మంది ఉపాధ్యాయులను అభినందించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం డీఎస్సీ-2025 ద్వారా నియోజకవర్గం నుండి ఎంపికైన 74 మంది ఉపాధ్యాయులను ఏలేశ్వరం హైస్కూల్ మరియు ఎస్ కన్వెన్షన్ హాల్‌లలో ఏర్పాటు చేసిన అభినందన సభల్లో ఎమ్మెల్యే సత్యప్రభ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె నూతన ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి అభినందనలు తెలిపారు.ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అన్నారు .గత ఐదేళ్లలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేకపోయాడన్నారు. జాబ్ క్యాలెండర్ పేరిట జగన్ యువతను మోసం చేశాడు అనీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే డీఎస్సీని హామీ ప్రకారం ప్రకటించి, పారదర్శకంగా పరీక్షలు



నిర్వహించడం జరిగింది అన్నారు.విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన విద్య, తగిన ఉపాధ్యాయ నియామకమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే వివరించారు.గూగుల్ వంటి అంతర్జాతీయ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో డేటా సెంటర్ స్థాపించడానికి ముందుకు రావడం, అది అమెరికా తర్వాత ప్రపంచంలో రెండవ అతిపెద్ద డేటా సెంటర్‌గా నిలవబోవడం దేశానికే గర్వకారణం అన్నారు.ఈ విజయాలు దూరదృష్టి గల నాయకుడు చంద్రబాబు వల్లే సాధ్యమని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యా అధికారులు, పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై శిక్షణా కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు మండల వ్యవసాయ అధికారి ఎ.వెంకట రాజేష్ ఆధ్వర్యంలో పౌరసరఫరాల సంస్థ కాకినాడ వారి ద్వారా అన్ని గ్రామాల వ్యవసాయం/ఉద్యానవన సహాయకులకు మరియు ధాన్యం కొనుగోలు కేంద్ర సిబ్బంది టి ఏ ,డి ఈ ఓ హెల్పర్స్ కి ఖరీఫ్ 2025 సీజన్ కు గాను ధాన్యం కొనుగోలు పై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ శ్రీ కె.కుసరాజు డిప్యూటీ తహశీల్దార్ (పౌరసరఫరాల సంస్థ) జి.రవి , వ్యవసాయ విస్తరణ అధికారి జి.సత్య , సొసైటీ సీఈఓ యు.విజయకుమార్ రాజు, పౌరసరఫరాల సంస్థ టెక్నికల్ అసిస్టెంట్లు ఎం.చక్రవర్తి ఎ.శ్రీనివాస్ , రైతు సేవా కేంద్రాల సిబ్బంది, ధాన్యం కొనుగోలు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## శనగ రైతులకు అండగా ఉంటాం

### రైతు ప్రయోజనాలే కూటమి ప్రభుత్వానికి ప్రాధాన్యం వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:**



రబీ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా శనగ పంట సాగు చేసే రైతులకు సబ్సిడీపై విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఎంత కఠినంగా ఉన్నా రైతుల పట్ల కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. రైతు అభ్యున్నతే మా లక్ష్యం. ప్రతి రైతు అవసరాలను గుర్తించి, వారికి అవసరమైన విత్తనాలు సమయానికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు వ్యవసాయ శాఖ ఇప్పటికే జిల్లాల వారీగా అంచనా వేస్తోందని, ప్రతి రైతు అవసరాలకు సరిపడే విత్తనాలు అందుబాటులో ఉండేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. రైతు కష్టపడి పండించే ప్రతి గింజ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలమవుతుంది. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని అన్నారు. రైతు కోసం కొత్త ఆలోచనలు, సాంకేతికతను ఉపయోగించి వ్యవసాయం లాభదాయకంగా మారాలనే ఉద్దేశ్యంతో సీఎం చంద్రబాబు ప్రత్యేక దిశానిర్దేశాలు ఇచ్చారు. రైతు ఆదాయాన్ని పెంచే ప్రతి కార్యక్రమానికి ప్రభుత్వం అండగా ఉంటుంది అని మంత్రి పేర్కొన్నారు.

## అన్నవరం సత్యదేవుడిని దర్శించుకున్న రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర







ప్రజా భూమి శంఖవరం

కాకినాడ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీశ్రీశ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారిని మఘ నక్షత్రం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఆలయానికి విచ్చేసిన మళ్ళ సురేంద్రని ఆలయ మర్యాదలతో ఈవో ఈర్ల సుబ్బారావు ఘన స్వాగతం పలికి వేద పండితులతో వేద ఆశీర్వచనం అందించి స్వామి వారి తీర్థ ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో అన్నవరం కూటమి పార్టీ నాయకులు మెరపల నరసయ్య,మొగల్తూరు సత్యనారాయణ, కులాయప్ప, సూరిరెడ్డి చిరంజీవి,వీరబాబుకర్రి సుబ్రహ్మణ్యం,ఎస్ భానుచందర్ (అఖి),కాండ్రేగుల దీనబంధు,జొన్నాడ సురేష్ పాల్గొన్నారు.

## హెూం మంత్రి అనిత పై చెంగల వెంకటరావు చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్

ప్రజా భూమి నక్కపల్లి

హెూంమంత్రి అనిత పై మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు చేసిన వ్యాఖ్యలపై పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ శుక్రవారం మండిపడ్డారు.ఈ సందర్భంగా కొప్పిశెట్టి వెంకటేష్ టిడిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఇటీవల మత్స్యకారులు చేస్తున్న నిరాహార దీక్ష శిబిరంలో మాజీ ఎమ్మెల్యే,వైసీపీ నాయకుడు చెంగల వెంకటరావు హెూంమంత్రి అనితను అసభ్య పదజాలంతో మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు.ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చిన తెలుగుదేశం పార్టీని,టీడీపీ నాయకులను, కార్యకర్తలను నట్టేట ముంచి వైసీపీలో చేరిన నువ్వు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని దుయ్యబట్టారు.నీకు మాదిరి మత్స్యకారులను అడ్డుపెట్టుకొని హెూం మంత్రి అనిత ప్యాకేజీలు తీసుకోలేదంటూ ఫైర్ అయ్యారు.మత్స్యకారుల అభివృద్ధికి హెూం మంత్రి అనిత,కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వెంకటేష్ స్పష్టం చేశారు. మత్స్యకారులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి రాజకీయరంగు పులమడం ఎంతవరకు సబబు చెంగలా అంటూ ఫైర్ అయ్యారు.పూటకో వేషం వేసే నువ్వు హెూం మంత్రి అనితపై అవ్వాకులు చవ్వాకులు మాట్లాడితే ఊరుకోబమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ గింజాల లక్ష్మణరావు,మాజీ జడ్పీటీసీ కురందాసు నూకరాజు,జనసేన అధ్యక్షుడు వెలగా సుధాకర్, వైభోయిన రమణ,మహిళా అధ్యక్షురాలు మున్నిషా బేగం,ప్రగధ బుజ్జి,నల్లల రత్నాజీ,నారాయణరావు,రమణ,బద్రి పాల్గొన్నారు.



ప్రజాభూమి



# నేడు ఏఎంసి పాలకవర్గ ప్రమాణస్వీకారం

- హాజరుకానున్న మంత్రులు అచ్చెన్నాయుడు, శ్రీనివాస్ వర్మ, రామానాయుడు, సుభాష్ తదితరులు
- ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి రామానాయుడు



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం ఉదయం 10 గంటలకు ఘనంగా జరగనుంది. వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర మంత్రులు డాక్టర్ నిమ్మల రామానాయుడు, వాసంశెట్టి సుభాష్ , పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు హాజరుకానున్నారు. కార్యక్రమానికి సంబంధించి భారీ ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ ఏర్పాట్లు పనులను శుక్రవారం మంత్రి రామానాయుడు దగ్గరుండి స్వయంగా చూసుకున్నారు. పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ముందుగా ఉదయం 9 గంటలకు మంత్రి గారి కార్యాలయం నుంచి భారీ ఊరేగింపుగా పూలపల్లి సెంటర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తారు. అక్కడి నుంచి ఏఎంసీ సభా ప్రాంగణానికి ఊరేగింపుగా చేరుకుంటారు. అక్కడ బహిరంగ సభ జరుగుతుంది. కమిటీ పాలకవర్గ చైర్మన్ గా కోడి విజయభాస్కర్, డైరెక్టర్లుగా దాసరి రత్నం రాజు, కలిదిండి రామచంద్ర రాజు, బిట్ట లక్ష్మీనారాయణ, జడ్డు లక్ష్మీ తులసి అమ్మాజీ, సాన బోయిన శ్రీనివాసరావు, రాయి శ్రీనివాస్, నీలం నారాయణమూర్తి (తాతాజీ), కొప్పిశెట్టి జ్వాలా, గుబ్బల లక్ష్మి, వాసా భ్రమరాంబ, కొక్కిరమెట్ట అమ్మాజీ, గరికపాటి రాజేశ్వరి, కారువల్లి వీర వెంకట లక్ష్మీ కనక దుర్గ, పెనుమత్స సత్యనారాయణ రాజు, నూటుకుర్తి విజయకుమారి ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు, టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులతో పాటు ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి రామానాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, పీతల శ్రీనివాస్, పాముల రజిని, మామిడి శెట్టి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాప్, ఫోక్సు చట్టంపైన అవగాహన కలిగి ఉండాలి

### జీలుగుమిల్లి ఎస్ఐ క్రాంతి కుమార్



ప్రజాభూమి - జీలుగుమిల్లి

విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరు సమాజం పైన అవగాహన కలిగి ఉండాలని జీలుగుమిల్లి ఎస్ఐ క్రాంతి కుమార్ అన్నారు. జీలుగుమిల్లి మండలం , బర్రింకలపాడు గిరిజన బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్ నేరాలు గురించి పోకుసో చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అదేవిధంగా శక్తి యాప్ పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలి

ప్రజాభూమి ప్రతినిధి - చింతలపూడి



చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బంది సమ్మె ఐదో రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా ఆసుపత్రిలో సేవల్ని కార్మికులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేసారు. ఆసుపత్రిలో ఎక్కడ చెత్త అక్కడే. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బంది గత మూడు రోజులుగా వారి పెండింగ్ జీతాలు పెండింగ్ పీఎఫ్ ల కోసం ధర్నాలు చేస్తున్న జిల్లా వైద్య అధికారులు, కాంట్రాక్టర్ స్పందించకపోవడంతో నిన్నటి నుంచి సమ్మెలోకి దిగారని కార్మిక సంఘం జిల్లా నాయకుడు టి.బాబు అన్నారు. సమస్యలు పరిష్కారం చేయకుండా ప్రత్యామ్నాయ మార్గాలు వెతకడం సరికాదని ఎవరైనా వచ్చి పనులు చేస్తే అడ్డుకుంటామని ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్చరిస్తుందని ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి తోర్లపాటి బాబు తెలిపారు. ఈ సమ్మెలో శానిటేషన్ సిబ్బంది తొర్లపాటి మరియమ్మ ,రాము, కుమారి ,వాణి ,సుజాత సత్యకుమార్, వీరి సమ్మెకు సిపిఐ మండల కమిటీ సభ్యులు ఎస్కే కాలేషా మద్దతు తెలిపారు.

## జిల్లాలోని బాణసంచా విక్రయదారులు తప్పనిసరిగా నియమ నిబంధనలు పాటించాలి

### అనుమతులు లేని దుకాణాలపై కేసులు తప్పక నమోదు చేస్తాం : ఇన్చార్జి డిఎఫ్ఓ టి శ్రీనివాస్

ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరుజిల్లా



రానున్న దీపావళి పండుగ అందరూ సుఖ సంతోషాలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఇంచార్జ్ డీఎఫ్ఓ టి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్లా అగ్నిమాపక శాఖ ప్రధాన కార్యాలయం వద్ద ఇంచార్జ్ డి ఎఫ్ ఓ టి. శ్రీనివాస్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఇప్పటివరకు 240 తాత్కాలిక బాణాసంచా అమ్మకాల దుకాణాలకు అనుమతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఏలూరు మండలంలో 71, జంగారెడ్డిగూడెం 51, భీమడోలు 35, కైకలూరు 32, నూజివీడు 28, చింతలపూడి మండలంలో 23 తాత్కాలిక దుకాణాలకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసుకోబోయే దుకాణ సముదాయాలకు ఒక్కొక్క షాపుకి మూడు మీటర్ల చొప్పున వ్యత్యాసం ఉండే విధంగా షాపులు ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఏదైనా ప్రమాదం అనుకోని పరిస్థితుల్లో సంభవించినట్లయితే ప్రమాద స్థాయి తగ్గేందుకు ఈ దూరం తప్పనిసరి అని వెల్లడించారు. ప్రతి ఒక్క దుకాణం వద్ద అగ్నిమాపక సిబ్బంది తెలిపిన జాగ్రత్తలను తప్పకుండా పాటించాలని సూచించారు. అలాగే ప్రతి దుకాణాల వద్ద 200 లీటర్ల డ్రమ్ములతో నీళ్లు రెండు బకెట్ల ఇసుక, రెండు నీళ్ల బకెట్లు, కార్బన్డయాక్సైడ్ సిలిండర్ తప్పనిసరిగా ఉంచాలని తెలిపారు. అలాగే ప్రజలందరూ కూడా దీపావళి పండుగను ఆనందంగా తగు జాగ్రత్తలు తీసుకుంటూ జరుపుకోవాలన్నారు. రాత్రి సమయాల్లో టపాసులు కాల్చేవారు వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలని, కొన్ని రకాల టపాకాయలు కాల్చేటప్పుడు కళ్ళకు ఎటువంటి ఇబ్బంది ఏర్పడకుండా తగిన విధంగా కళ్ళజోడు పెట్టుకోవడం మంచిదని ఈ సందర్భంగా సూచించారు. గ్రామాల్లో అనుమతులు లేకుండా షాపులు ఏర్పాటు చేసుకోరాదని, అట్లా ఏర్పాటు చేసిన షాపుల పై కేసులో నమోదు చేయబడతాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇతర జిల్లాల్లో జరిగిన ప్రమాదాలను ఈ సందర్భంగా గుర్తు చేసి ప్రమాదాలు నివారించేందుకు ప్రతి ఒక్క జాగ్రత్త దుకాణదారులు వినియోగదారులు తప్పక పాటించి పండుగ ప్రశాంత వాతావరణంలో ఆనందదాయకంగా జరుపుకోవాలని తెలియజేశారు.

## ఏలూరు జీసీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్జీవో సంఘ నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

ఏలూరు కలెక్టరేట్లో ఇటీవల నూతన ఏలూరు జిల్లాకి జాయింట్ కలెక్టర్గా బాధ్యత లను తీసుకున్న అభిషేక్ గౌడ కలిసి శాలువా తో సత్కరించి పూల మొక్కని ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏపీ ఎన్జీజివోస్ అసోసియేషన్ అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్, కార్యదర్శి నెరుసు వెంకట రామారావు, జిల్లా తాలుకా ఎన్జీజీవోస్ అసోసియేషన్ నాయకులు, మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎన్జీవో సంఘ నాయకులని కోరారు.

# పోలవరం నిర్వాసితులకు న్యాయం జరుగుతుంది

- పోలవరం ప్రాజెక్టుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పని చేస్తున్నాయి.
- 1,100 కోట్ల పరిహారం చెల్లింపుతో పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల్లో నూతన వెలుగులు
- ఎంపీ మహేష్ యాదవ్

ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా



పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పని చేస్తున్నాయన్నారుఎంపీ మహేష్ కుమార్. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపుల్లో భాగంగా తాజాగా గురువారం నాడు1,100 కోట్లు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు. తమ ఖాతాల్లో పరిహారం సొమ్ము జమ అయిన విషయం తెలుసుకుని, కృతజ్ఞతలు తెలియచేస్తూ కుక్కునూరు, వేలేరుపాడు, దేవీపట్నం మండలాలకు చెందిన నిర్వాసిత కుటుంబాల నుంచి పలువురు ఎంపీ కార్యాలయానికి ఫోన్లు చేయగా, స్పందించిన ఎంపీ, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయ్యే లోపే ప్రతి ఒక్క నిర్వాసితునికి కూడా న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు త్వరగా పూర్తిచేసేందుకు ఎంత చిత్తశుద్ధితో ఉన్నారో, నిర్వాసితులకు న్యాయం చేసేందుకు కూడా అంతే చిత్తశుద్ధితో ఉన్నారన్నారు ఎంపీ మహేష్ యాదవ్. గత వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతోపాటు నిర్వాసితుల పరిహారం విషయంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. ఈ ఏడాది జనవరిలోనే 1,000 కోట్ల పరిహారం నిధులు తమ ప్రభుత్వం విడుదల చేసినట్లు గుర్తు చేశారు. ఈ దీపావళి పండుగ ముందు తాజాగా మరో రూ: 1,100 కోట్లు విడుదల చేయటం నిర్వాసితుల కుటుంబాల్లో ఆనందాన్ని, వెలుగులను నింపుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇంకా పరిహారం అందాల్సినవారు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆర్అండ్ఆర్ ప్యాకేజీకి సంబంధించి గానీ, ఇళ్ళ నష్టపరిహారానికి సంబంధించి గానీ ఇంకా పెండింగులో ఉన్న బిల్లులతో పాటు కొత్తగా పెట్టబోయే బిల్లులను ప్రభుత్వానికి సమర్పిస్తే, నిర్వాసితుల ఖాతాల్లో పరిహారం జమచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటుందని ఎంపీ మహేష్ యాదవ్ వెల్లడించారు. అన్ని విషయాల్లో రాష్ట్రానికి మద్దతుగా నిలుస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి, యువనేత, మంత్రి నారా లోకేష్ కు ఎంపీ మహేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## దసరా మహోత్సవాలను పురస్కరించుకొని భారీ అన్న సమారాధన



ప్రజా భూమి ప్రతినిధి - దెందులూరు

మండలంలోని గుండుగొలను బోరింగ్ పేటలో కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా మహోత్సవాలు పురస్కరించుకొని ఉత్సవ కమిటీ సభ్యులు శరన్నవరాత్రులు జరుపుకుని ఈ రోజున 5000 మందితో భారీ అన్న సమారాధన ఏర్పాటు చేసామన్నారు. ఈ సందర్భంగా గ్రామం లోని భక్తులందరూ పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకుపాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల హేమంత్ కుమార్, బూరి సాయిరాం, ఆళ్ల సాయికుమార్, రెడ్డి రాజు, బొమ్మకు జగదీష్, జాడ నాగార్జున, ఏలూరి సాంబశివరావు, దువ్వి చందు, అల్లం సూర్య తేజ, కొట్టాడ కుమారస్వామి, మోహిత్, కురిసెట్టి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త కమ్మవారి గూడెంలో శ్రీ పుంతల ముసలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



ప్రజా భూమి ప్రతినిధి - దెందులూరు

దెందులూరు మండలం చల్ల చింతలపూడి శివారు కొత్త కమ్మవారిగూడెంలో శుక్రవారం శ్రీ పుంతలో ముసలమ్మ అమ్మవారి నూతన ఆలయం మరియు విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సంప్రదాయబద్ధంగా అంగరంగ వైభవంగా కనుల పండుగ నిర్వహించారు. ముఖ్య అతిథిగా వచ్చిన దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ పుంతల ముసలమ్మ తల్లిని దెందులూరు తెలుగు యువత నియోజవర్గ అధ్యక్షులు మోతుకూరి నాని బాబు, టిడిపి నాయకులు పర్వతనేని రామకృష్ణ, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని పంచాంగ కర్త, జ్యోతిష్య బ్రహ్మ, బ్రహ్మశ్రీ దారా ముక్కల మురళీగోపాలకృష్ణ శాస్త్రి, దారాముక్కల నాగ వెంకట భవాని విశ్వనాథ అనిల్ కుమార్ శర్మ వారి ఆధ్వర్యంలో శాస్త్రియుక్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఏక దిన దీక్షతో కమ్మ నరేంద్ర శ్రీమతి రత్న మాణిక్యం దంపతులు మరియు గ్రామస్తులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుసులూరి ప్రసాద్, సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు పుసులూరి సత్యనారాయణ అలియాస్ బోస్, పుసులూరి బుజ్జిబాబు, యుగంధర్, చీకటి లక్ష్మీ ప్రసన్న ప్రభ చౌదరి, మాజీ సర్పంచ్ మమ్మిడి మోహన్ రావు, మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ, గ్రామ టిడిపి అధ్యక్షులు వేమన రాము గౌడ్ , మోదుగమూడి రాంబాబు, మోదుగుముడి శ్రీనివాసరావు, పండు,పలువురు బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీ ప్రసన్న ప్రభ చౌదరి ఉన్నారు

# మహిళలకు, బాలికలకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారు

### అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికలకు శుభాకాంక్షలు తెలిపిన కలెక్టరు, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్

ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా




ఏలూరు, గవరవరం సెంటెన్స్ మహిళా కళాశాల సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. జ్యోతిప్రజ్వలన చేసి జిల్లా కలెక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లాలో వివిధ పాఠశాలల్లో వివిధ రకాలు పోటీల్లో గెలుపొందిన 14 మంది బాలికలకు ప్రశంశాపత్రాలు, జ్ఞాపికలతో జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘనంగా సన్మానించారు. లావూరి హిమబిందు తల్లితండ్రులు ఆక్వా చెరువుల్లో పనిచేయటం వలన చదువును మధ్యలో మానేశానని, అంగన్వాడి టీచర్లు ప్రోత్సాహంతో తిరిగి నేను పదవ తరగతిలో చేరానని, నేను పోలీసు అధికారి గాని డాక్టరు కావాలి అనుకుంటున్నానని తన విజయగాధను తెలిపింది. దీంతో ఆనందం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ బాలికకు శాలువా కప్పి, ప్రశంశాపత్రం, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఇటువంటి వారిని గుర్తిస్తే ఇదే రకంగా తిరిగి బడుల్లో చేర్పించడం జరుగుతుందని, ఇది ఎంతో స్ఫూర్తిదాయకం అని జిల్లా కలెక్టర్ అన్నారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మేము సైతం అనే ఫ్లెక్సీ బోర్డుపై జిల్లా కలెక్టర్ సంతకం చేశారు, మీ రక్షణ - మా కర్తవ్యం శక్తి యాఫ్ ను ఆవిష్కరించి, ప్రతి మహిళ, ప్రతి బాలిక శక్తి యాఫ్ ను డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ విద్య అనే ఆయుధంతో ప్రతి బాలిక ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, నవసమాజానికి స్ఫూర్తి దాయకంగా నిలవాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు, రక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ సుదీర్ఘంగా వివరించారు. మహిళలు, రక్షణ కోసం అత్యవసర సమయాల్లో టోల్ ఫ్రీ నెంబర్లు ద్వారా తమ సమస్యలను చెప్పుకోవచ్చునన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఎందుకు జరుపుకుంటున్నామని, కొన్ని ప్రశ్నలు వెయ్యగా కొంత మంది బాలికలు చెప్పిన సమాధానంతో జిల్లా కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేస్తూ ఇద్దరికీ నగదు బహుమతులు అందజేశారు. గతంలో బ్రూణ హత్యలు, వరకట్నాలు, ఆడపిల్లలంటే వివక్షత ఎక్కువ ఉండేదని దీనివల్ల మహిళలకు చాలా అన్యాయం జరిగేదని, మారుతున్న కాలంలో చాలా మట్టుకు తగ్గినను అక్కడక్కడ కొన్ని సంఘటన జరుగుతున్నాయని మనమంతా కలిసి రూపుమాపాలన్నారు. బాలికలు అన్ని రంగాల్లోనూ సమాన అవకాశాలు పొందుతూ అభివృద్ధి పథంలో ముందుకు అడుగులు వెయ్యాలని తెలిపారు. బాలికలు విద్యలో రాణించడమే కాకుండా ఆత్మవిశ్వాసంతో ప్రతి రంగంలో ముందుకు సాగాలని సూచించారు. కుటుంబ అభివృద్ధికి మహిళల పాత్ర కీలకమని, మహిళలకు అవకాశాలు కల్పిస్తే సమాజంలోని అన్ని రంగాలలో ఘనవిజయాలు సాధిస్తారని అన్నారు. జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ, విద్యతోనే అభివృద్ధి సాధ్యంమని, విద్యార్ది, విద్యార్థినులు చదువు మీద ప్రత్యేక దృష్టి పెడితేనే వారు సమాజంలో గౌరవంగా జీవించేఅవకాశం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం అందుబాటులో ఉంచిన హెల్ప్లైన్ నెంబర్లు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆధునిక సమాజంలో ఆడపిల్లలు శారీరక, మానసిక దృఢత్వం అలవర్చు కోవడం అత్యంత అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో యం. అచ్యుత అంబరీష్, ఐసిడియస్ ఆర్జేడి బి.సుజా తారాణి, పిడి ఏ.శారద, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డా.పి.జె. అమృతం, జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకలక్షమమ్మ, జిల్లా శిశుసంరక్షణ అధికారి డా.సి.హెచ్. సూర్యచక్రవేణి, డిఆర్డీఏ పిడి ఆర్.విజయ రాజు, తహశీల్దారు గాయత్రీదేవి, నోడల్ అధికారి ఏలూరు తులసి, కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ, సిడిపివో లు, కళాశాల అధ్యాపకులు, జిల్లా ఐసిడియస్ ఉద్యోగినులు, అంగన్వాడి సెంటర్ల సిబ్బంది, పట్టణ పాఠశాలలు, కళాశాలలు విద్యార్థినులు పాల్గొన్నారు.

# బాణాసంచా తయారీ కేంద్రంలో ప్రమాద ఘటన అన్ని కోణాల్లో విచారణ

- త్రిసభ్య కమిటీ సభ్యులు సురేష్ కుమార్.
- సంఘటనా స్థలంలో త్రిసభ్య కమిటీ విచారణ.
- ప్రేలుడుకు సంబంధించిన ఫోరెన్సిక్ నివేదిక రావాలి.

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

బాణాసంచా తయారీ కేంద్రంలో ప్రమాద ఘటనపై అన్ని కోణాలలో విచారణ, దర్యాప్తు చేపట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ద్విసభ్య కమిటీ సభ్యులుగా ఉన్న పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ సురేష్ కుమార్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం స్థానిక మండల పరిధిలోని ఈనెల 8 వ తేదీ విసావరం శివారు గణపతి గ్రాండ్ ఫైర్ వర్క్స్ నందు జరిగిన బాణాసంచా ప్రేలుడు ప్రమాద ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ద్విసభ్య కమిటీ సభ్యులైన పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ సురేష్ కుమార్, ఈగల్ ఐజి ఆర్కే రవి కృష్ణ శుక్రవారం క్షేత్ర స్థాయి పర్యటన నిర్వహించి సంఘటన జరగడానికి గల కారణాలపై





స్థానిక రెవెన్యూ పోలీస్ ఫైర్ కార్మిక శాఖ అధికారులతో విచారించారు ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరంలోని గణపతి గ్రాండ్ ఫైర్ వర్క్స్ బాణసంచా తయారీ కేంద్రంలో ఈ నెల 8 న జరిగిన పేలుడు ఘటనపై విచారణకు రాష్ట్రప్రభుత్వం నియమించిన ద్విసభ్య కమిటీ క్షేత్ర స్థాయిలో బాణాసంచా ప్రేలుడు ప్రమాద ఘటనపై ప్రాథమిక విచారణ స్థాని కులు అధికారులతో విచారించినట్లు తెలిపారు. ప్రమాద సంఘటన జరిగిన వెంటనే అధికారులు నిర్వహించిన ప్రాథమిక విచారణ నివేదికలను పరిశీలించడం జరిగిందన్నారు. స్థానిక అధికారులు ఈ యొక్క తయారీ కేంద్రానికి భద్రతా ప్రమాణాలను నిబంధనల ప్రకారం ఉన్నాయని సంయుక్త తనిఖీలు నిర్వహించి అన్ని కోణాలలో ధ్రువీకరిస్తూ లైసెన్సు అనుమతులు జారీ చేసినో అబ్జెక్షన్ ధ్రువపత్రాన్ని జారీ చేశారన్నారు. బాణాసంచా తయారీలో కచ్చితంగా నిబంధనలు పాటించారా లేదా అన్న అంశంలో అనుమానాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రేలుడుకు సంబంధించి పోరెన్సీకి నివేదిక రావలసి ఉందని ఆయన వెల్లడించారు ఆనివేదిక వస్తే మరిన్ని విషయాలు తెలుస్తాయని తద్వారా ప్రేలుడు జరగడానికి గల కారణాలు కూడా తెలుసే అవకాశం ఉందన్నారు పేలుడు ఘటనలో మృత్యువాత పేద బాధిత కుటుంబాలకి నష్టప రిహారాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఆయన ఈసంధర్భంగా స్పష్టం చేశారు. విచారణ నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రాహుల్ మీనా, ఆర్డిఓ డి అఖిల, జిల్లా అగ్నిమాపక విపత్తుల స్పందన అధికారి పార్థసారథి, తాసిల్దార్ ఎస్ బి భాస్కర్, సహాయ కార్మిక కమిషనర్ టీ నాగలక్ష్మి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఎస్పీని కలిసిన నూతన కమిషనర్



ప్రజా భూమి ప్రతినిధి–జగ్గంపేట.

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన రాహుల్ మీనా బుధవారం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్(ఎస్పీ) డి. నరసింహ కిశోర్ ను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం.



ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు.

శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గం"ల వరకు 33/11 కే వీ గొల్లపాలెం సబ్ స్టేషన్ పరిధిలో గల 11 కే వీ ఫీడర్స్‌లో గల ఏరియాలైన బందన పూడి, మొగలిపాలెం ,శెలపాక, తనుకువాడ, శీల, ఒంటితాడి,మంజేరు, టి . మామిడాడ ,గొర్రి పూడి ,పెనుమళ్ళ, అంద్రంగి, తనుమళ్ళ,పెదపాటిగరువు,పెద్దాప్పురప్పాడు, యండమూరు,విజయరాయుడుపాలెం,జగన్నాధగిరి తదితర గ్రామాల గృహ విద్యుత్ వినియోగ దారులు, ఆక్వా ఇండస్ట్రియల్ ఏరియా లకు సబ్ స్టేషన్ అభివృద్ధి పనులు భాగంగా సప్లై నిలిపివేయిదురు కావున విద్యుత్ వినియోగదారులంతా సహకరించాలని ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఎన్.ఉదయ భాస్కర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ –కో ఆర్డినేటర్ డా.శ్రీకాంత్



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం ఎన్.కొత్తపల్లి గ్రామం నందు మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం అమలాపురం నియోజకవర్గం కో–ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ ఆధ్వర్యంలో రచ్చ బండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న అమలాపురం నియోజకవర్గం పరిశీలకులు కర్రి పాపరాయుడు ,మాజీ ఎంపీ చింత అనురాధ జడ్పిటిసి గెడ్డం సంపదరావు, మండల పార్టీ అధ్యకులు బద్రి బాబ్జీ, ఉంద్రు బాబ్జీ,జిన్నూరు బాబీ, జిన్నూరి వెంకటేశ్వర రావు, తోరం గౌతం, కుంచె చిన్ని, బొడ్డు బుజ్జి, మోటూరి సత్యంకాపు, నడింపల్లి వాసురాజు, లంకె సూరిబాబు గెడ్డం కిరణ్, ఓగూరి విజయ్ కుమార్, సాంబశివరరావు పాల్గొన్నారు.

## అమలాపురం ఇంచార్జ్ తహసీల్దార్‌గా దివాకర్

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఇంచార్జ్ తహసీల్దార్‌గా వసా దివాకర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు అమలాపురం తహసీల్దార్‌గా పని చేసిన పలివెల అశోక్ ప్రసాద్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హేండడ్ గా పట్టుబడిన విషయం తెలిసిందే. ఆయనకు కోర్టు రిమాండ్ విధించారు. అమలాపురం తాహసీల్దార్ పోస్ట్ ఖాళీ ఏర్పడడంతో ఉప్పలగుప్తం తహసీల్దార్ గా పని చేస్తున్న దివాకర్ కు ఎఫ్ఏసీ హోదాలో అదనపు తహసీల్దార్ బాధ్యతలను అప్ప గిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రెవెన్యూ శాఖలో ఎంతోఅనుభవం ఉన్న ఆయనకు ప్రజలలోను డిపార్ట్మెంట్ లోను మంచి గుర్తింపు ఉంది. తాహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన దివాకర్ ముందు జరిగిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతీ అంశాన్ని నిశితంగా పరిశీలించి ఆరా తీస్తున్నారు.

## ఘనంగా కిర్లంపూడి ఎంపీపీ తోట రవి పుట్టినరోజు వేడుకలు

### హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజాభూమి ప్రతినిధి–జగ్గంపేట

జగ్గంపేట, స్థానిక రాజమండ్రి రోడ్ లోని పరిణయ ఫంక్షన్ హాల్ లో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి పుట్టినరోజు వేడుకలు నియోజకవర్గ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ భూపాలపట్నం ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఈరోజు నా పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియా ద్వారా, ఫోన్ ద్వారా, ప్రత్యక్షంగాను, పరోక్షంగాను, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి



కృతజ్ఞతా వందనాలు తెలియజేసుకుంటున్నానని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, అడపా భరత్, జీను మణిబాబు, జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు, తోట గాంధీ, వీరం రెడ్డి కాశి బాబు, బుర్రి సత్తిబాబు, కోర్పు సాయి తేజ, కొత్త కొండబాబు, జనపరెడ్డి సుబ్బారావు, అనుకూల శ్రీకాంత్, రేఖ బుల్లి రాజు, బస్వా చినబాబు, బో ది రెడ్ల సుబ్బారావు తూము కుమార్, గోవింద నాయుడు, పాంద్రంగి రాంబాబు, దాపర్తి సీతారామయ్య, య సీఎం అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలకు సర్వం సిద్ధం చేసిన నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్



ప్రజా భూమి ప్రతినిధి–జగ్గంపేట.

జగ్గంపేట రాజమండ్రి రోడ్ లోని పరిణయ ఫంక్షన్ హాల్ లో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ శనివారం జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు ఐన జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్ తో కలిసి ఏర్పాట్లును పర్యవేక్షించారు. నేషనల్ హైవే కి ఎక్కడ ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఇక్కడికి వచ్చే వెహికల్స్‌కు పార్కింగ్ పాయింట్లు ఏర్పాటు చేయడం జరిగిందని రేపు ఎమ్మెల్యే నెహ్రూకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చే వేలాదిమంది అభిమానులకు మధ్యాహ్న భోజన ఏర్పాట్లు కూడా చేయడం జరిగిందని నవీన్ తెలియజేశారు.. ఎస్వీఎస్ అప్పల రాజు, కొత్త కొండబాబు, తోట రవి, వీరం రెడ్డి కాశిబాబు, జనపరెడ్డి సుబ్బారావు, బుర్రి సత్తిబాబు, తోట గాంధీ, అనుకుల శ్రీకాంత్, భూపాలపట్నం ప్రసాద్, తూము కుమార్, ముంద్ర ఎర్రబాబు, దాపర్తి సీతారామయ్య, యల్లమిల్లి సీఎం, పెనుమర్తి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. మార్, ముంద్ర ఎర్రబాబు, దాపర్తి సీతారామయ్య, యల్లమిల్లి సీఎం, పెనుమర్తి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటల సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతు శిక్షణ కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి–జగ్గంపేట

కాకినాడ జిల్లా, జగ్గంపేటనియోజకవర్గం. జగ్గంపేట మండలంలో గుర్రంపాలెం గ్రామ పంచాయతీలోని బలభద్రపురం గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడి, జీడీ మామిడి, కూరగాయల సాగులో యాజమాన్య పద్ధతులపై మండల ఉద్యాన అధికారిని ఎ.శ్రీవల్లి ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో క్రిషి విజ్ఞాన కేంద్రం కలవచర్ల శాస్త్రవేత ఎన్.వి. రఘునందన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీడీ మామిడి, మామిడిలో సమగ్ర ఎరువుల యాజమాన్యం, కత్తిరింపులు, సమగ్ర సస్యరక్షణ వంటి చర్యలు చెప్పట్టినట్లయితే నాణ్యమైన పంట దిగుబడులు పొందవచ్చునితెలిపారు. ముఖ్యంగా జీడిమామిడిలో ఎరువుల యాజమాన్యం గురించి మాట్లాడుతూ పశువుల ఎరువు 50 కేజీలు, యూరియా 1.1 కేజీ,సూపర్ 800 గ్రాములు,పోటాష్



600 గ్రాములు మొక్కకి అక్టోబర్ నుండి నవంబర్ మధ్యలో వేసుకోవాలని సూచించారు. వీటితో పాటు సూక్ష్మ పోషకాలైన ఐరన్ 250 గ్రాములు ఒక ఎకరానికి చిగురుపూత వచ్చే దశల్లో రెండు దఫాలుగా వేసుకోవాలని సూచించడం జరిగింది.చీడ పీడలైన "టీ" దోమ నివారణకు లామ్డా సైహలొత్రిన్ 2ఎం ఎల్/ లీటర్ మరియు తాయోమిథాక్సిన్ 0.5ఎం.ఎల్. / లీటర్ చిగురు, పూత వచ్చే దశలో రెండు దఫలుగా పిచికారీ చెయ్యాలి అని అన్నారు. ఈ కార్యక్రంలో అనంతరం తోటల పరిశీలన చేసి ఎరువులు, కొమ్మల కత్తిరింపులు ఏ విధంగా చేయ్యాలో తెలియ చేసారు. మామిడిలో తేనెమంచు పురుగు, పండు ఈగ, భూజు, పక్షి కన్ను తెగులు వివిధ పూత దశలో చేపట్టవలసిన నివారణ చర్యలు వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరోతి కృష్ణ, ఎర్ర పరమేశ్వరరావు, కట్టమూరి రామకృష్ణ ,రైతులు, ఉద్యాన సహాయకులు, పామ్ ఆయిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ పేదరిక నిర్మూలనా దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్, ఎకనామిక్స్ విభాగాల ఆధ్వర్యంలో "అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం"నిర్వహించారు. శుక్రవారం జిఎస్టీ 2.0 ఉత్సవాల్లో భాగంగా కళాశాలలో చిత్రలేఖన ప్రదర్శన ఏర్పాటు చేసారు. ఇందులో భాగంగా విద్యార్థులు విరివిగా పాల్గొని వారి యొక్క చిత్రలేఖనాలను ప్రదర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ రామకృష్ణ న్యాయ నిర్ణేతగా వ్యవహరించి, విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ , తృతీయ బహుమతులను విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కామర్స్ విభాగాధిపతి ఆర్ వెంకటేశ్వర్లు, ఎకనామిక్స్ విభాగాధిపతి బి.రవి కుమార్, కామర్స్ అధ్యాపకులు జి సత్య దుర్గారావు, జే.రాజేషు, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

### ప్రపంచ ట్రామా దినోత్సవం సందర్భంగా

## రోడ్ స్టేఫ్టీ అవగాహన ర్యాలీ నిర్వహించిన ఆశ్రం హాస్పిటల్

- రోడ్డు ప్రమాదం అంటే కేవలం ఒక వ్యక్తి మరణించడం కాదు ఒక కుటుంబం రోడ్డున పడ్డమేనన్న.
- ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

ప్రపంచ ట్రామా దినోత్సవం సందర్భముగా రోడ్ స్టేఫ్టీ అవగాహన ర్యాలీని శుక్రవారం ఆశ్రమం హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిధిగా జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.పి.ఎస్. కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంముగా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదం కారణంగా చనిపోతే, పోయేది ఒక ప్రాణం మాత్రమే కాదు ఒక కుటుంబం రోడ్డున పడుతుందని మనం జాగ్రత్తగా నడిపిని మరొకరి నిర్లక్ష్య దోరణి ప్రమాదానికి కారణం కావచ్చు అని నిర్దేశించిన ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, అందరూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరాలని సూచించారు. హైవేను అనుకొని వున్న ఆశ్రం హాస్పిటల్ ద్వారా రోడ్డు, ప్రమాదం సమయంలో ఎమర్జెన్సీ అలర్ట్ సిస్టమ్ను, ర్యాపిడ్ ట్రామా రెస్పాన్స్ టీమ్ ను ఏర్పాటుచేసి క్షతగాత్రులకు సరైన మెరుగైన వైద్య సేవలు అందజేయాలని కోరారు.ఆశ్రం హాస్పిటల్, సి.ఇ.ఓ డా. కె. హనుమంతరావు మాట్లాడుతూ, అవగాహన కల్పించడం మా బాధ్యతనితప్పకుండా ఎస్.పి సూచనల మేరకు ర్యాపిడ్ ట్రామా టీమ్ను ఏర్పాటుచేస్తామని గత 25 సంవత్సరాలు



ఎంతోమంది క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్య సేవలు అందజేయగలిగామని తెలిపారు. మన సిబ్బంది కాని వారి రక్త సంబంధులు కాని రోడ్డు ప్రమాదాలలో గాయపడ్డారో గుర్తుచేసి జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు.ఆశ్రం హాస్పిటల్లో ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ విభాగాధిపతి డా. ప్రణయ్ మాట్లాడుతూ, " గోల్డెన్ అవర్ " సమయంలో చికిత్స అందించడం చాలా అవసరమని తద్వారా తలకు తగిలిన దెబ్బలకు కాని, ఎముకలు విరిగినప్పుడుగాని కడుపుకు తగిలే గాయాలకు కాని శస్త్ర చికిత్స అందించి సరైన సమయంలో సరైన వైద్యం అందజేయవచ్చని ప్రజలకు అవగాహన లేక ఆలస్యంగా రావడం వలన ప్రమాద తీవ్రత పెరిగి ప్రాణాలు కోల్పోవడం లేక అంగవైకల్యం రావడం జరుగుతుందని తెలిపారు.ఈ ర్యాలీ ఆశ్రం హాస్పిటల్ నుండి మొదలై పాతబస్టాండ్, జ్యూట్మిల్, ఫైర్ స్టేషన్, సత్రంపాడు, వట్లూరు, రెడ్డి మహిళా కళాశాల నుండి కలపర్రు టోల్ గేట్ మీదుగా హనుమాన్ జంక్షన్ చేరి అక్కడి నుండి తిరిగి మరలా ఆశ్రం హాస్పిటల్నకు తిరిగి రావడం జరిగింది.

ఆశ్రం హాస్పిటల్ సిబ్బంది, సెక్యూరిటీ, స్టాఫ్, ఆశ్రం ఆటో డ్రైవర్లు, బైక్రై వాలంటీర్లు సుమారు 200 పైగా సిబ్బంది పాల్గొన్నారు. గ్రూప్ సి.ఓ.ఓ రాజా రాజన్, మెడికల్ సూపరింటెండ్ డా. కె.శాంతయ్య, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెండ్ డా. హరీష్ గౌతమ్ ట్రామా టీమ్ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆశ్రం ఆటో యూనియన్, కార్యవర్గ సభ్యులు త్రినాథ్ నేతృత్వంలో ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు. క్రమశిక్షణతో ర్యాలీలో భాగస్వాములైన ఆటోయూనియన్ సభ్యులకు సి.ఇ.ఓ హనుమంతరావు కృతజ్ఞతలు తెలియజేసారు.

## సిఐటియు మండల నూతన కమిటీ ఎన్నిక



ప్రజాభూమి ప్రతినిధి–యు.కొత్తపల్లి

సిఐటియు మండల నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం నిర్వహించారు. ఎండపల్లి లో సీతారాం ఏచూరి నగర్ లో యు.కొత్తపల్లి మండల సీఐటీయూ మహాసభ కాళ్ళ నాగేశ్వరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా సీఐటీయూ ఉపాధ్యక్షులు జి.బేబీరాణి ముఖ్య అతిధిగా హాజరై. ఈ సమావేశంలో సీఐటీయూ నూతన కన్వీనింగ్ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సీఐటీయూ మండల కన్వీనర్ గా కె.వి.వి.సత్యనారాయణ, మరియు 15 మంది కో కన్వీనర్ లు గా కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జి.అప్పారెడ్డి, జి. శ్రీను, ఎమ్.సూరిబాబు, ఎస్.సింహాచలం, డి. సోమరాజు, సిహెచ్. సాంబశివకుమార్, కె. నాగేశ్వరావు, ఎమ్.ఆశాజ్యోతి, డి.పద్మ, పి. సుశీల, మొదలగువారు పాల్గొన్నారు.

# ఎన్డీబీ రహదారులను త్వరితగతిన పూర్తి చేయడంపై దృష్టిసారించాలి

- కాంట్రాక్టర్లకు త్వరితగతిన బిల్లులు చెల్లించే ప్రయత్నం చేస్తాం
- మార్చి 2026 నాటికి పనులు పూర్తి చేస్తామని తెలిపిన ఎన్డీబీ కాంట్రాక్టర్లు
- రాష్ట్రంలో తీవ్రంగా దెబ్బతిన్న రహదారులను తొలి ప్రాధాన్యతగా అభివృద్ధి చేయాలి



ప్రజాభూమి ప్రతినిధి – విజయవాడ

రాష్ట్రంలో రహదారుల అభివృద్ధిలో ధీర్ఘకాలంగా అభివృద్ధికి నోచుకోని రహదారులకు తొలి ప్రాధాన్యత కల్పించడం ద్వారా ప్రజలకు మెరుగైన సమర్థవంతమైన రహదారులను కల్పించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి తెలిపారు. ప్రజలకు గుంతల – గోతుల రహిత రహదారుల కల్పనకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి స్పష్టం చేశారు.. నేడు విజయవాడలోని ఈఎన్సీ కార్యాలయంలో ఎన్డీబీపనులపై ఆర్ & బీ శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఎం. టీ కృష్ణబాబుతో కలిసి మంత్రి సమీక్షించారు.. ఈ సందర్భంగా ఎన్డీబీ పనుల స్థితి గతులపై ఆర్ & బీ శాఖ అధికారులు, ఎన్డీబీ కాంట్రాక్టర్ లతో స్వయంగా మంత్రి మాట్లాడారు. ఎన్డీబీ పనుల జాప్యం కావడంతో క్షేత్రస్థాయిలో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న క్రమంలో వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు మంత్రి సూచించారు.. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపులు త్వరతగతిన పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామని, కాబట్టి మిగిలిన పనులను కూడా వేగంగా పూర్తి చేయాలని వారిని కోరారు. అదే సమయంలో నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీపడవద్దన్నారు. ఎన్డీబీ ప్రాజెక్టు కింద తగ్గించిన పనులకు సంబంధించి కొత్త అంచనా వ్యయంతో కూడిన నివేదికను 15 రోజుల్లో సమర్పించాలని అధికారులను ఆదేశించారు.. అదే క్రమంలో కాంట్రాక్టర్లకు సంబంధించి బ్యాంకు గ్యారెంటీ విషయంలో వెసులుబాటు కల్పించే అంశాన్ని పరిశీలిస్తామన్నారు.. ఎన్డీబీ రహదారులను కుదించే క్రమంలో వంతెనలు, కల్వర్టులు మినహాయించి, కేవలం రహదారుల నిర్మాణం చేపట్టి, యాక్సిడెంట్ లకు ఆస్కారం కల్పించే పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిచిన ఎన్డీబీ రోడ్ల పనులను మా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక పట్టాలెక్కించి, కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు దాదాపు రూ. 239 కోట్ల మేర బిల్లులు చెల్లించామన్నారు.. అయితే అనంతరం అనివార్య కారణాలతో పనుల్లో వేగం పుంజుకోలేదని తెలిపారు. ఎన్డీబీ రహదారుల పనులకు సంబంధించి రూ. 1680.97 కోట్లతో 85 %చీణదీ% రోడ్ల పనులను 682 కి.మీ కు కుదించడం జరిగింది.. అనంతరం కాంట్రాక్టర్ లతో మాట్లాడి నిలిచిన పనులను తిరిగి పట్టాలెక్కించడం జరిగింది.. ఇందులో ఇప్పటికే 546 కి.మీ మేర పనులు ప్రారంభించగా, 236 కి.మీ మేర పనులు పూర్తి చేయడం జరిగింది. ఇప్పటికే రూ. 932.99 కోట్ల మేర పనులు పూర్తి చేయడం జరిగింది. ఫేజ్ 1 కింద ఇప్పటి వరకు ఇప్పటి వరకు దాదాపు 747.98 కోట్ల పనులు పూర్తి చేసి, రూ. 434 కోట్ల మేర నిధులు కాంట్రాక్టర్లకు చెల్లించడం జరిగింది. రూ. 161 కోట్ల బిల్లులు సీఎఫ్ఎంఎస్ కింద ఇప్పటికే అప్ లోడ్ చేయడం జరిగింది.. మరో దాదాపు 151 కోట్ల మేర బిల్లులు ఇంకా అప్ లోడ్ చేయాల్సి ఉంది. మొత్తంగా ఇప్పటి వరకు 44.49 % మేర పనులు పూర్తి చేశామన్నారు. అయితే దాదాపు 6 జిల్లాల్లో 50 శాతం కంటే తక్కువ పనులు మాత్రమే జరిగిన క్రమంలో ఆయా జిల్లాల్లో అధికారులు పనులు వేగం పెంచేందుకు మరింత దృష్టిసారించాలి. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు మాట్లాడుతూ.. మార్చి 2026 లోపు ఎన్డీబీ పెండింగ్ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.. అదే సమయంలో తమ పెండింగ్ బిల్లులు త్వరితగతిన అందజేయాలని మంత్రికి విన్నవించారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న రహదారుల అభివృద్ధి పనుల్లో... గతంలో రద్దయిన 650 కి.మీ పనులకు అత్యంత ప్రాధాన్యత కల్పించి అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకతను మంత్రి నొక్కిచెప్పారు.. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ ముగిసిన క్రమంలో రహదారులు మరమ్మతులు %ం% అభివృద్ధి పనులు వేగవంతం చేయాల్సిన అవసరాన్ని మంత్రి అధికారులు తెలియజేశారు. మంత్రి అధ్యక్షతన జరిగిన ఈ సమీక్షా సమావేశంలో ఆర్ & బి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఎం.టి కృష్ణబాబు, చీఫ్ ఇంజనీర్లు శేషు కుమార్, విజయశ్రీ, తదితర ఉన్నతాధికారులు, ఎన్డీబీ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## వైసీపీ ఆధ్వర్యంలో రచ్చబండ కోటి సంతకాల సేకరణ




ప్రజాభూమి ప్రతినిధి – కుకునూరు

కుక్కునూరు వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు తాంద్ర రాజేష్ ఆధ్వర్యంలో శుక్రవారం రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా తాంద్ర రాజేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటు పరం చేయటం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పేదలకు వైద్యం మరియు విద్యను అందకుండా కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు గతంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేద ప్రజలకు ఆరోగ్య శ్రీ ద్వారా కార్పొరేట్ వైద్యాన్ని అందించారని కానీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఆరోగ్యశ్రీ ద్వారా ఎటువంటి వైద్యాన్ని అందించటం లేదు అని ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్టు కూడా చేతులెత్తేసారని ఇంటింటికి ముందుకు ఇచ్చే కార్యక్రమాన్ని కూడా అటుకెక్కించారని ఆయన దుయ్య బట్టారు వైద్య వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిందని అందుకే ఈ ప్రభుత్వానికి బుద్ధి రావడానికి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు కోటి సంతకాల సేకరణ చేసి గవర్నర్ను కలవడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ప్రజల కూడా భాగస్వామ్యం కావాలని తాంద్ర రాజేష్ కోరారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాడిద రామచంద్ర సోషల్ మీడియా నియోజకవర్గం ఇంచార్జ్ మల్లెల చంటి నాయుడు కుచ్చర్లపాటి చిన్న నరసింహారాజు వేల్పుల శ్రీను సోషల్ మీడియా మండల కన్వీనర్ బి సంతోష్ వింజరం గ్రామ ఉపాధ్యక్షులు తాంద్ర సూరయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆదివాసి ఉద్యమ నేత సోదెం మల్లయ్య మృతి

### సంతాపం ప్రకటించిన పలువురు గిరిజన నేతలు



ప్రజాభూమి – బుట్టాయగూడెం

ఆదివాసి ఉద్యమ నేత,ఆదివాసి సంక్షేమ పరిషత్ ఏలూరు జిల్లా గౌరవ అధ్యక్షుడు సోదెం మల్లయ్య అకాల మరణం ఆదివాసి సమాజానికి లోటని, ఆయన మృతి ఆదివాసి సంఘానికి తీరని నష్టమని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు కాకి మధు అన్నారు. అన్నారు. గుబ్బల మంగమ్మ తల్లి జల్లేరు జలాశయం నీటి సంఘం అధ్యక్షుడు, ఆదివాసి ఉద్యమ నేత మండలంలోని జీడిపూడికి చెందిన సోదెం మల్లయ్య శుక్రవారం ఉదయం ఆకస్మికంగా మృతి చెందారు. 70 సంవత్సరాల వయసులో కూడా ఆదివాసి సమాజం కోసం, ఆదివాసి చట్టాల అమలు కోసం, గిరిజన జాతి అభ్యున్నతి కోసం మల్లయ్య చేసిన పోరాటం స్ఫూర్తిదాయ కమని కొనియాడారు. ఆదివాసీ సంక్షేమ ఉద్యమాలలో ముందు వరసలో ఉండేవారని, ఆదివాసి యువత, ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యకర్తలు మల్లయ్య ఆశయ సాధన కోసం ఉద్యమిం చాలని పిలుపునిచ్చారు. నేటి తరానికి ఆదర్శ నాయకుడు మల్లయ్య అని,సోదెం మల్లయ్య వంటి ఉద్యమకారులు ఆదివాసి సమాజానికి మార్గదర్శకులని అన్నారు. మల్లయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. మల్లయ్య మృతికి సంతాపంగా జిల్లా వ్యాప్తంగా సంతాప సభలు నిర్వహించాలని సూచించారు. మల్లయ్య పార్థివ దేహాన్ని సంద ర్శించి, సంతాపం ప్రకటించిన వారిలో ఎ.ఎస్.పి జిల్లా అధ్యక్షుడు కొమరం వెంకటేశ్వరరావు, ప్రధానకార్యదర్శి కుంజం కృష్ణం రాజు, డివిజన్ అధ్యక్షులు తెల్లం లక్ష్మణ్, సి.పి.ఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి. సుధాకర్,ఎ.ఐ.కె.ఎం. ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మల సురేష్, ఉపాధ్యాయ సంఘం నేత జలగం రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు తూర్పు వీధి గంగానమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాగంటి మురళీమోహన్



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

150 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన ఏలూరు తూర్పు వీధిలోని శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆలయాన్ని ప్రముఖ సినీ నటులు, నిర్మాత, మాజీ ఎంపీ , జయభేరి సంస్థల అధినేత మాగంటి మురళీమోహన్ శుక్రవారం ఉదయం దర్శించుకుని శ్రీ గంగానమ్మ అమ్మవారికి, శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యంత ఘనంగా జరగనున్న ఏలూరు తూర్పు వీధిలోని శ్రీ గంగానమ్మ అమ్మవారి జాతర 2025- 26 సందర్భంగా ఈనెల 31వ తేదీన అమ్మవార్లకు ముడుపు కట్టుట మరియు పందిరి రాటవేయుటతో జాతర మహోత్సవ ఘట్టం ప్రారంభం కానున్న నేపథ్యంలో జాతర కోసం జరుగుతున్న ఏర్పాటులను షెడ్యూల్ వివరాలను మురళీమోహన్ ఆలయ కమిటీ నిర్వాహకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు వంకినేని భాను ప్రకాష్ మాట్లాడుతూ గతం కన్నా మరింత వైభవముగా అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని , అమ్మవార్ల దర్శనాల కోసం విచ్చేసే లక్షలాదిమంది భక్తుల కోసం ఎటువంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించేలా కూడా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చేసిన మురళీమోహన్ స్థానికులు, భక్తులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## పోలవరం నిర్వాసితులకు ముందస్తుగా దీపావళి పండుగ

### రాష్ట్ర ప్రభుత్వంరూ. 1,100 కోట్ల పరిహారం చెల్లింపుతో నిర్వాసితుల్లో ఆనందం



ప్రజాభూమి ప్రతినిధి – జీలుగుమిల్లి

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ముందస్తు దీపావళి పండుగ వచ్చిందని వారి సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయని పోలవరం శాసనసభ్యులు చెర్రీ బాలరాజు అన్నారు. నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లింపుల్లో భాగంగా తాజాగా రూ: 1,100 కోట్లు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకిఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో తమ బ్యాంకు ఖాతాల్లో పరి హారం సొమ్ము జమ అయిన విషయం తెలు సుకుని, కృతజ్ఞతలు తెలియచేస్తూ కుక్కు నూరు, వేలేరుపాడు, దేవీపట్నం మండలాల కు చెందిన నిర్వాసిత కుటుంబాల నుంచి పలువురు ఎమ్మెల్యే కి ఫోన్ చేయగా ఆయన స్పందించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయ్యేలోపే ప్రతి ఒక్క నిర్వాసితునికి కూడా న్యాయం జరుగుతుందని స్పష్టం చేశా రు. కేంద్రంలో నరేంద్ర మోదీ నాయక త్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో చంద్ర బాబునాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు త్వరగా పూర్తిచేసేందుకు ఎంత చిత్తశుద్ధితో ఉన్నారు. నిర్వాసితులకు న్యాయం చేసేందుకు కూడా అంతే చిత్తశు ద్ధితో ఉన్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతోపాటు నిర్వాసి తుల పరిహారం విషయంలో కూడా నిర్ల క్ష్యంగా వ్యవహరించిందన్నారు. ఈ ఏడాది జనవరిలోనే 1,000 కోట్ల పరిహారం నిధులు ప్రభుత్వం విడుదల చేసినట్లు గుర్తు చేశారు. ఈ దీపావళి పండుగ ముందు తాజాగా మరో రూ: 1,100 కోట్లు విడుదల చేయటం నిర్వా సితుల కుటుంబాల్లో ఆనందాన్ని, వెలుగుల ను నింపుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇంకా పరిహారం అందాల్సినవారు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆర్అండ్ఆర్ ప్యాకేజీకి సంబంధించి గానీ, ఇళ్ళ నష్టపరిహారానికి సంబంధించి గానీ ఇంకా పెండింగులో ఉన్న బిల్లులతో పాటు కొత్తగా పెట్టబోయే బిల్లులను ప్రభుత్వానికి సమర్పిస్తే, నిర్వాసితుల ఖాతాల్లో పరిహారం జమచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వెల్లడించారు. అన్ని విషయాల్లో రాష్ట్రానికి మద్దతుగా నిలుస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి, యువనేత, మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

## కాజులూరు డిప్యూటీ ఎంపీడీవోగా చక్రపాణి


### మర్యాదపూర్వకంగా కలిసిన పంచాయితీ కార్యదర్శులు



ప్రజాభూమి ప్రతినిధి – కాజులూరు

కాజులూరు మండల డిప్యూటీ ఎంపీడీవో గా ఎం. చక్రపాణి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపిడివో జె.రాంబాబు అభినం దించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన కాజులూరు మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా చక్రపాణికి మండల పరిధిలో సచివాలయ కార్యదర్శి స్వాగతం పలికి మర్యాదపూర్వకంగా కలిశా రు. ఈ సందర్భంగా వీరంతా ఆయనకు పుష్ప గుచ్చం అందజేసి అభినందన తెలియజేశారు. డిప్యూటీ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన చక్రపాణి గతంలో కాజులూరు పంచాయతీ కార్యదర్శిగా కొన్ని సంవత్సరాలు పాటు సేవలు అందించారు. తూరంగి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఈయన సామర్లకోటలో శిక్షణ పొంది అక్కడ నుండి బదిలీ అయ్యి ప్రమోషన్ మీద కాజులూరు డిప్యూటీ ఎంపీడీవో గా వచ్చారు. అలాగే మండల పరిషత్ ఏవో, సిబ్బంది తదితరులు ఈసందర్భంగా ఆయనను కలిసిన వారిలో ఉన్నారు.

## విజయవాడలో 24న నకిలీ ఎరుకుల కుల పత్రాల రద్దుపై సదస్సు



ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం

ఈనెల 24న విజయవాడలో జరగనున్న నకిలీ ఎరుకుల కుల ధ్రువీకరణ పత్రాల రద్దు పై నిర్వహించనున్న సదస్సును జయప్రదం చేయాలని ఫేక్ ఎస్టి సర్టిఫికెట్స్ రద్దు రాష్ట్ర కమిటీ అధ్యక్షులు ఉప్పు శ్రీనివాస్ ఆదివాసి శుక్రవారం కోరారు. కొందరు అధికారుల నిర్లక్ష్యం కారణంగా కుల ధ్రువీకరణ పత్రాలు అనర్హులు పొందుతున్నారని శ్రీనివాస్ ఆగ్ర హం వ్యక్తం చేశారు. ఈ సదస్సుకు ఎస్టీ కమి షన్ మాజీచైర్మన్ కుంభ రవిబాబు. ఎస్సీ ఎస్టీ మాజీ నేత టిడిపి నాయకులు కొండారెడ్డి నర హరి. ఆదివాసి గిరిజన మేధావుల ఫోరం అధ్యక్షులు ఎనుముల వంశీ. గిరిజన సంక్షేమ రాష్ట్ర అధ్యక్షులు పొన్న లక్ష్మణరావు. నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ అధ్యక్షులు మానుపాటి నవీన్. పలువురు హాజరుకానున్నట్లు శ్రీని వాస్ తెలిపారు.

## నిబంధనలు పాటించాల్సిందే : సిఐ భీమరాజు



ప్రజా భూమి ప్రతినిధి – అయినవిల్లి

దీపావళి సందర్భంగా బాణసంచా విక్రయదారులకు పి.గన్నవరం సిఐ రుద్రరాజు భీమ రాజు హెచ్చరికలు జారీ చేశారు. అనుమ తులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా లేదా విక్రయించినా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. చట్టం చెప్పిన నిబంధనలు, జాగ్రత్తలు పాటిస్తూ దీపావళి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. పి.గన్నవరం నియోజకవర్గంలో ఎక్కడైనా టపాసులు అక్ర మంగా విక్రయించినా లేదా నిల్వ ఉంచిన విష యాన్ని డయల్ 100 లేదా స్థానిక పోలీసు స్టేషన్‌కు సమాచారమివ్వాలని ప్రజలకు సూ చించారు. అనుమతి లేకుండా లేదా నిబంధ నలకు విరుద్ధంగా టపాసులు నిల్వ ఉంచితే ప్రేలుడు పదార్థాల చట్టం, ఐపిసి సెక్షన్ల ప్రకారం చర్యలు తీసుకుంటామని, విక్రయదా రులు సరైన భద్రతా ప్రమాణాలు పాటించా ల్సిన అవసరం ఉందని చెప్పారు. బహిరంగ ప్రదేశాల్లో ప్రత్యేక షెడ్లలో మాత్రమే దుకా ణాలు ఏర్పాటు చేసుకోవాలి, అలాగే నీరు, ఇసుక వంటి అగ్నిమాపక సామాగ్రిని టపా సుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకో వాలని సిఐ సూచించారు. దుకాణాల పరిసరా ల్లో ఏమి చేయాలో, ఏమి చేయకూడదో స్పష్ట మైన సూచనలు అందిస్తూ బోర్డులు ఏర్పాటు చేయాలని, చిన్న పిల్లలను టపాసుల దుకాణా ల్లో విక్రయాలకు పెట్టవద్దని హెచ్చరించారు. లైసెన్సు కలిగిన దుకాణదారులు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతి లేకుండా బాణ సంచా నిల్వ ఉంచినా, విక్రయాలు జరిపినా, తయారుచేసినా, వాటిని వినియోగించినా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. ఎక్కడైనా ప్రమాదం జరిగినా లేదా అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నారని అనుమానం వచ్చినా వెంటనే డయల్ 100 లేదా సంబం ధిత పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సిఐ భీమరాజు తెలిపారు.

## సాక్షికి మద్దతుగా ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా సంఘీభావం



ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం

పత్రికా స్వేచ్ఛపై దాడి రాజ్యాంగ ఉల్లంఘ నకు వస్తుందని ప్రభుత్వాలు మారినా రాజ్యాంగానికి లోబడి నడుచుకోవాలని, సాక్షిలో ప్రచురితమైన వార్తలపై పదేపదే జర్నలిస్టలను పోలీసులు ప్రశ్నించి నోటీసులు ఇవ్వడం జర్నలిస్ట్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడమే అవుతుందని అమలా పురంలో జర్నలిస్టులు నిరసన తెలిపారు. సాక్షికి మద్దతుగా ఏపీయూడబ్ల్యూజే , అమలాపురం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రజా సంఘాలు నాయకులు మద్దతుగా అమలాపురం కలెక్టరేట్ వద్ద శుక్రవారం నిరసన తెలిపారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఎం ఎన్ వి ప్రసాద్. సీనియర్ పాత్రికేయులు టీకే విశ్వనాథం, నిమ్మకాయల సతీష్ బాబు, పరస సుబ్బా రావు మాట్లాడుతూ పత్రికల్లో ప్రతికూల వార్తలు వస్తే ప్రభుత్వం విచారణ జరిపి దానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలే కాని ఆ వార్తలు రాసిన జర్నలిస్టులపై కేసులు పెట్టడం సరికాదన్నారు. రాష్ట్రంలో జర్నలిస్ట్ పై జరుగుతున్న దాడులను చేయడం తగదన్నారు. 'సాక్షి' పత్రికా, ఎడిటర్ పై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు ప్రజాస్వామ్యబద్ధంగా నడుచుకోవాలని, భయపెట్టే విధంగా ప్రవర్తించ కూడాదన్నారు.

## వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎం.పి హరీష్ మధురు

ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

ఆత్రేయపురం – కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు శుక్రవారం అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మధుర్ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయన కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం అర్చకులు వేదాశీర్వ చనం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు , డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.



# రాజమహేంద్రవరం షాపింగ్ ఉత్సవ్ లో ప్రత్యేక ఆకర్షణగా స్టాల్స్

**వారాంతరంలో కుటుంబ సమేతంగా రాజమహేంద్రవరం ఉత్సవ్‌కి విచ్చేయండి!**
**మరో రెండు రోజుల పాటు ఉత్సవ్ ప్రదర్శన**
**ప్రదర్శన కు రండి లక్కీ డిప్ లో పాల్గొనండి**
**– జాయింట్ కమిషనర్ బి. సుధాకర్**




ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

సూపర్ జి ఎస్ టి సంస్కరణలు పారదర్శకత, పొదుపు, వృద్ధిని కలిపిన ప్రజల మేలుకై రూపొందించిన సంస్కరణల ప్రయోజనాలను ప్రతి ఇంటికి చేరవేయడం మనందరి బాధ్యత అని జాయింట్ కమిషనర్ బి. సుధాకర్ తెలిపారు.శుక్రవారం మధ్యాహ్నం స్థానిక పందిరి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రాజమహేంద్రవరం ఉత్సవ్"లో వివిధ విభాగాల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను జాయింట్ కమిషనర్ బి. సుధాకర్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలందరికీ సూపర్ జి ఎస్ టి సంస్కరణలు, ప్రయోజనాలు పై అవగాహన కల్పించే దిశగా రాజమహేంద్రవరం ఉత్సవ్ అక్టోబర్ 14 నుంచి 19 వరకు నిర్వహించడం జరుగుతోందని తెలియ చేశారు. జి ఎస్ టి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ వలన పొందే లాభాలు ప్రతి ఇంటికి ఉపయోగ కరమవుతాయనీ, ప్రజల్లోకి ఈ సమాచారాన్ని విస్తృతంగా తీసుకెళ్లడం కోసం అవగాహనా కల్పించడం కోసం ర్యాలీలు, ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగిందనీ తెలిపారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా పునరుత్పాదక ఇంధన పరికరాలపై పన్ను రేట్లు 12 శాతం నుండి 5 శాతం కి తగ్గించబడటం రైతులు, గృహ యజమానులు, చిన్న వ్యాపారులకు గణనీయమైన ఆర్థిక ఉపశమనాన్ని అందిస్తున్నదని ఆయన తెలిపారు.

ఈ సంస్కరణల వల్ల సౌర పంపులు, పైకప్పు సౌర వ్యవస్థలు, బయోగ్యాస్ యూనిట్లు, విండ్ ఎనర్జీ పరికరాలు మరింత సరసమైన ధరలకు అందుబాటులోకి వచ్చి పరిశుభ్రమైన శక్తి వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయని వివరించారు. రైతులకు డీజిల్ రహిత నీటిపారుదల దిశగా పెద్ద ఊతం లభిస్తోందని, మహిళా స్వయం సహాయక బృందాలు ( ఎస్ హెచ్ జి లు), రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్ పి ఓ లు ) సమూహ సోలార్ ప్రాజెక్టులలో పాల్గొనేలా ప్రోత్సహించాల్సిందిగా సూచించారు.గ్రీన్ టెక్ %-% లీన్ ట్యాక్స్ కేవలం 5 శాతం జి ఎస్ టి అనే ట్యాగ్‌లైన్‌తో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ సంస్కరణలు క్లీన్ ఇండియా, స్వచ్ఛ భారత్ మరియు విక్షిత్ భారత్ విజన్‌లకు బలమైన మద్దతునిస్తాయని ఆయన పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం షాపింగ్ ఉత్సవ్ పందిరి ఫంక్షన్ హాల్, ఆనంద్ రీజెన్సీ వద్ద అక్టోబర్ 14 నుండి 19 వరకు కొనసాగుతున్నదని తెలిపారు. ప్రదర్శనలో ప్రజల భాగస్వామ్యం ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. రానున్న అక్టోబర్ 18, 19 తేదీల్లో శనివారం, ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి ఈ ప్రదర్శనను తప్పక సందర్శించాలనీ ప్రజలను ఆయన కోరారు.ఎస్ జి ఎస్ ఎస్ ద్వారా పన్ను భారం తగ్గింపు మరియు ప్రజల ఉపశమనం. ఎస్ జి ఎస్ ఎస్ (సూపర్ జి ఎస్ టి సూపర్ సేవింగ్స్ ) ద్వారా ప్రభుత్వం సాధారణ ప్రజలపై పన్ను భారం గణనీయంగా తగ్గించిందన్నారు. గతంలో పునరుత్పాదక ఇంధన పరికరాలు, గృహ వినియోగ సౌర పంపులు, ఇన్వర్టర్లు, ఎలక్ట్రిక్ వాహన ఛార్జింగ్ యూనిట్లు, బయోగ్యాస్ ప్లాంట్లు వంటి వస్తువులపై 12 శాతం జి ఎస్ టి వసూలు చేయబడేదనీ, ఇప్పుడు 5%కి తగ్గించేస్తున్నారు. అదేవిధంగా, మట్టి పాత్రలు, చిన్న వ్యాపారుల చేతి వృత్తి ఉత్పత్తులు, గృహ వినియోగ ఉపకరణాలు వంటి అవసరమైన వస్తువులపై కూడా పన్ను తగ్గింపు జరిగింది.ఈ మార్పులు పేద మరియు మధ్యతరగతి వర్గాలకు ప్రత్యేకంగా లాభకరంగా ఉంటుందని తెలిపారు రైతులు, మహిళా స్వయం సహాయక బృందాలు ( ఎస్ హెచ్ జి లు), చిన్న వ్యాపారులు, గృహ యజమానులు తక్కువ ధరలో శాశ్వత, పర్యావరణ హితమైన వస్తువులు, సౌర పరికరాలు మరియు విద్యుత్ ఉపకరణాలను పొందగలుగుతున్నారు. దీని ద్వారా ఆర్థిక భారం తగ్గి, పునరుత్పాదక ఉత్పత్తుల విస్తరణకు ప్రోత్సాహం కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కమర్షియల్ ట్యాక్సెస్ శాఖ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ సాయి రామ్, అల్కాట్ గార్డెన్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ ఏ. వి. శ్రీనివాస్, జీఎస్టీ ఆఫీసర్ హుస్సేన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన నార్కో కోఆర్డినేషన్ కమిటీ సమావేశం

**ప్రజల్లో చైతన్యం పెంచి గంజాయి-మాదకద్రవ్యాలు రహిత సమాజం సాధించాలి**
**కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డి నరసింహ కిషోర్**



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

తూర్పు గోదావరి జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని ఆమె అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, జిల్లాను పూర్తిగా గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దే దిశగా అధికారులందరి సమిష్టి కృషి అవసరమని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వినియోగం కేవలం వ్యక్తిగత సమస్య కాదనీ , సామాజిక సమస్యగా పరిణమించిందని పేర్కొన్నారు. అందుకే ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో "ఈగల్ టీమ్‌లు" ఏర్పాటు చేసి విద్యార్థుల్లో మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో నిషేధిత మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా మరియు అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు తమ పరిధిలోని సమస్యాత్మక ప్రదేశాలను గుర్తించి, అటువంటి ప్రదేశాల్లో సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. రాత్రి వేళల్లో అటువంటి ప్రాంతాల్లో గస్తీ బృందాలను ఏర్పాటు చేసి సకాలంలో తనిఖీలు చేయాలని చెప్పారు.పోలీస్ శాఖ అధికారులు పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు మాదకద్రవ్యాల ప్రమాదాలపై అవగాహన కల్పించాలని సూచించారు.అదేవిధంగా గంజాయి మాదకద్రవ్యాల ప్రభావితుల పునరావాసానికి అవసరమైన సేవలు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలోని డీ-అడిక్షన్ సెంటర్ ద్వారా అందిస్తున్నా మని తెలిపారు. మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా అవగాహన ర్యాలీలు, పోస్టర్ క్యాంపెయిన్లు, యువజన సదస్సులు నిర్వహించాలని సూచించారు.జిల్లా ఎస్పీ డీ. నరసింహ కిషోర్ మాట్లాడుతూ గత జూన్ నుండి ఇప్పటివరకు జిల్లా పోలీస్ మరియు ఈగల్ టీమ్‌లు సుమారు 3,500 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా 93 మంది నిందితులపై 23 కేసులు నమోదు చేసినట్లు వివరించారు. గోకవరం, కోరుకొండ, సీతానగరం ప్రాంతాల్లో గంజాయి రవాణా ఎక్కువగా జరుగుతున్నట్లు గుర్తించామని చెప్పారు.తూర్పుగోదావరి జిల్లాలో 22 గంజాయి హాట్‌స్పాట్‌లను గుర్తించి, ఆ ప్రాంతాల్లో నిరంతర నిఘా ఉంచి పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించేలా చర్యలు చేపట్టామని తెలిపారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలు రవాణా లేదా వాడుతున్నట్లు సమాచారం లభించిన వెంటనే ప్రజలు ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై. మేఘస్వరూప్, ఎక్సైజ్ సూపరింటెండెంట్, డిటిఓ సురేష్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ డీ నాగమణి, జిల్లా ఎక్సైజ్ అధికారి సీహెచ్. లావణ్య, జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్, జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కె . వాసుదేవ రావు, ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ శాఖ అధికారులు షియాద్దీన్, జ్యోతి, శశాంక, తదితరులు పాల్గొన్నారు.

## మహిళకు కారుణ్య నియామక పత్రాన్ని అందించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామానికి చెందిన షేక్ శ్రీనివాసరావు ప్రత్తిపాడు మార్కెట్ కమిటీ కార్యాలయంలో విధులు నిర్వర్తించేవాడు, అనారోగ్య రీత్యా 2022 వ సంవత్సరంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శ్రీనివాస్ మృతి చెందాడు.శ్రీనివాసరావు భార్య షేక్ నాగూర్ బీబీ తను ఇద్దరు పిల్లలతో జీవనం కష్టతరమైంది. ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనలతో గ్రామ నాయకులు పలుమార్లు సంబంధిత శాఖ అధికారులతో చర్చించి మహిళలకు అదే శాఖలో నియమించే దిశగా పనిచేశారు. ఈ రోజు ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ నందు విధులు కు హాజరయ్యే విధంగా అనుమతి పత్రాని అందించారు. ఈ నియామక పత్రాన్ని గ్రామ టిడిపి నాయకులు బసా ప్రసాద్, మైరాల కనకారావు, ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చేతుల మీదుగా నాగూర్ బిబికి అందించారు. తన కుటుంబాన్ని పోషించుకునే దిశగా పనిచేసి సహాయాన్ని అందించిన ఎమ్మెల్యే సత్య ప్రభకు గ్రామ నాయకులకు నాగూర్ బీబీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బద్ది మణిరామారావు, ఖాదీ చిన్న పరిశ్రమల డైరెక్టర్ కొమ్ములు కన్నబాబు, ఏలేశ్వరం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, బదిరెడ్డి గోపి, ఇళ్ల అప్పారావు, తదితరులు తదితరులు పాల్గొన్నారు.



## సెల్యులార్ విప్లవం పై పట్టు సాధించాలి: వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ




ప్రజా భూమి ప్రతినిధి రాజానగరం

నేటి ఆధునిక యుగంలో 1జి నుండి 5జి వరకు సెల్యులార్ సాంకేతికత విప్లవాత్మకంగా పరిణామం చెందిందని, విద్యార్థులు దానిపై పట్టు సాధించి సమాజ హితంగా ఉపయోగించుకోవాలని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ సెమినార్ హాల్ లో శుక్రవారం ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సెల్యులార్ పరిణామం: 1G నుండి 5Gకి ప్రయాణం మరియు 6G వైపు మార్గదర్శకత్వం అనే అంశంపై వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ హాజరై మన సమాజాన్ని, మన ఆర్థిక వ్యవస్థను, మన జీవన విధానాన్ని ప్రాథమికంగా మార్చిన శక్తి – సెల్యులార్ టెక్నాలజీ పరిణామం గురించి చర్చించడానికి చక్కని వర్క్ షాప్ ను ఏర్పాటు చేసిన ఇసిఇ విభాగాన్ని అభినందించారు. ఈ ప్రయాణం కేవలం అప్‌గ్రేడ్‌ల యొక్క సాంకేతిక చెక్‌లిస్ట్ కాదని, ఇది మానవ చాతుర్యం మరియు అనుసంధానించబడిన భవిష్యత్తు కోసం మన అవిశ్రాంత అన్వేషణ యొక్క లోతైన కథనమన్నారు. పరిణామాత్మక ప్రయాణం 1980లో మొబైల్ టెలిఫోనీ జననం, పూర్తిగా అనలాగ్ నెట్‌వర్క్‌లు, వాయిస్ కాల్స్ మాత్రమే సాంకేతికత ప్రారంభం అయిందని గుర్తుచేశారు. 1990లో 2జి తో అనలాగ్ నుండి డిజిటల్‌కు భారీ మార్పు జరిగిందన్నారు. 2000లో 3జి తో మొబైల్ ఇంటర్నెట్ యుగానికి నాంది పలికిందన్నారు. మొబైల్ టీవీ, వీడియో కాల్స్, జి.పి.ఎస్ నావిగేషన్ వంటివి అందుబాటులోకి వచ్చాయన్నారు. 2010లో 4జితో బ్రాడ్‌బ్యాండ్ విప్లవం? ప్రారంభం అయిందన్నారు. ప్రస్తుతం 5జి కేవలం పెరుగుతున్న వేగాన్ని పెంచడం కాదని, ఇది ప్రతి పరిశ్రమను మార్చే ఒక పునాదికి సాంకేతికత అని తెలియజేశారు. మెరుగైన మొబైల్ బ్రాడ్‌బ్యాండ్, అల్ట్రా-విశ్వసనీయ తక్కువ-లేటెన్సీ కమ్యూనికేషన్, భారీ మెషిన్-టైప్ కమ్యూనికేషన్): స్మార్ట్ సిటీలు, వ్యవసాయం మరియు పారిశ్రామిక ఆటోమేషన్ కోసం బిలియన్ల ఐఓటి పరికరాలను కనెక్ట్ చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తుకు మార్గదర్శకత్వం 6జి హారిజన్? అని, 6జి అనేది 5జి పునాదిపై నిర్మించిన కొత్త ఆవిష్కరణ తరంగమని తెలియజేశారు. రిసోర్స్ పర్సన్ గా హాజరైన ఐఐటీ-తిరుపతి అసిస్టెంట్ ప్రొఫెసర్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ డాక్టర్ సర్వేంద్రనాథ్ రిమలపూడి సెల్యులార్ పరిణామం 1 జి నుండి 5జికి ప్రయాణం మరియు 6 జి వైపు మార్గదర్శకత్వంపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ అందించారు. అనంతరం అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.పి.వెంకటేశ్వరరావు, కన్వీనర్ పి. వెంకట రత్నం, సహ-కన్వీనర్లు బి. సుధాకిరణ్ ఎ. విజయ దుర్గ బి. కృష్ణ ఎన్ సంతోషి పాల్గొన్నారు.

## తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన టిటిడి జేఈవో



ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబరు 17 నుండి 25వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లను టిటిడి అధికారులతో కలిసి శుక్రవారం టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం పరిశీలించారు. ఈ సందర్భంగా జెఈవో మాట్లాడుతూ టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆదేశాల మేరకు అమ్మవారి బ్రహ్మోత్సవాలకు నవంబర్ 15 లోపు ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తుల రద్దీ నేపథ్యంలో ముందస్తుగా విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. చలువపందిళ్లు, రంగోళీలు, క్యూలైన్లు, బారికేడ్లు తదితర ఇంజినీరింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆలయం, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ అలంకరణల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. వాహనసేవల్లో పాల్గొనే ఇతర రాష్ట్రాల కళాబృందాల జాబితాను సిద్ధం చేయాలన్నారు. శుక్రవారపు తోటలో పుష్ప ప్రదర్శనశాలతో పాటు ఆకట్టుకునేలా పుష్పాలంకరణలు చేపట్టాలన్నారు. భక్తుల రద్దీని ముందుగా అంచనా వేసి అన్నప్రసాదాలను తయారు చేసుకోవాలన్నారు. భక్తులకు సరిపడా తాత్కాలిక, మొబైల్ మరుగు దొడ్లను అందుబాటులో ఉంచాలని మెరుగ్గా పారిశుద్ధ్యం ఉండాలని జెఈవో సూచించారు. భక్తులకు వైద్యసేవలు అందించేందుకు వైద్యులు, పారామెడికల్ సిబ్బందితో పాటు అంబులెన్సులు, మందులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. టీటీడీ నిఘా, భద్రతా అధికారులు స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకుని పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పంచమి తీర్థం రోజున భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు పారిశుద్ధ్యం పనులకు అదనపు సిబ్బందిని నియమించుకోవాలన్నారు. పంచమి తీర్థం రోజున విశేషంగా వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం పూడి రోడ్డు, మార్కెట్ యార్డ్ ప్రాంతాల్లో స్థలాలను సిద్ధం చేయాలన్నారు. భక్తులు సేదతీరేందుకు నవజీవన్ కంటి ఆసుపత్రి, హైస్కూలు, పూడి వద్ద జర్మన్ షెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. పుష్కరిణిలోకి వెళ్లేందుకు తిరిగి వెలుపలికి వచ్చేందుకు తగిన విధంగా గేట్లు ఏర్పాటు చేయాలన్నారు. టిటిడి జేఈవో అధికారులతో కలిసి పద్మసరోవరం, నాలుగు మాడ వీధులు, తోళ్ళప్ప గార్డెన్స్, ఫ్రైడే గార్డెన్స్, ఎగ్జిబిషన్ ప్రాంతం, ఉద్యానవన ప్రదర్శన శాల, జిల్లా పరిషత్ హైస్కూల్, పూడి హెూల్డింగ్ పాయింట్, నవజీవన్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో హరీంధ్రనాథ్, సెల్వం, ఎస్.ఈలు వేంకటేశ్వర్లు, జగదీశ్వర్ రెడ్డి, గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, అడిషనల్ హెల్త్ ఆఫీసర్ సునీల్, సీఎంవో నర్మద, ఏవీఎస్.వో రాధాకృష్ణ , అర్చకులు బాబు స్వామి, తదితర అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు...

## మంత్రి కందుల దుర్గేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాజమహేంద్రవరం నూతన కమిషనర్ రాహుల్ మీనా

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాజమహేంద్రవరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ని మర్యాద పూర్వకంగా శుక్రవారం కలిసిన రాజమహేంద్రవరం నూతన మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనాకలిశారు .ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ అభివృద్ధి పై అనేక సూచనలు చేశారు. నగరానికి మరింత సమర్థవంతమైన, ప్రజా వ్యవహారానికి అనుగుణమైన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ముఖ్యంగా సూచించారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాహుల్ మీనా కు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్ , కొత్త బాధ్యతలలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇతర మున్సిపల్ మరియు జిల్లా అధికారులు కూడా పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్ ఆర్ పి ఎస్ నాయకుల ఆధ్వర్యంలో నిరసన ధర్నా



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అనంతరపు రాజు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడంపై ప్రతి మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులంతా ధర్నా చేపట్టడం జరిగిందని, దేశవ్యాప్తంగా దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని,దళితులను చిన్నచూపు చూడడం తగదని ఆయన అన్నారు. ఈనెల 28 వ తేది న చలో అమరావతి కార్యక్రమానికి పిలుపు ఇవ్వడం జరిగిందని,ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని వారు అన్నారు.

## విశాఖకు గుగూల్ రాక దేశ సాంకేతిక రంగంలోమైలు రాయి

**మంత్రి నారా లోకేష్ కృషి ఓ సంచలన చరిత్ర**
**రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు హర్షం**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



విశాఖపట్నం సాగర్ తీరంలో గుగూల్ ఏఐ ( కృత్రిమ మేథ)డేటా సెంటర్ రావడం ప్రపంచంలోనే ఓ గొప్ప విషయమని, దేశ భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానానికి ,ఉపాధి అవకాశాలకు ఒక మైలు రాయి అని ఏపీ శెట్టి బలిజ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.లక్షా 33 వేల కోట్ల పెట్టుబడులతో గుగూల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకు రావడంలో మంత్రి నారా లోకేష్ కృషి అభినందనీయమన్నారు.నారా లోకేష్ కృషికి ఇది ఒక సంచలన చరిత్ర అని వ్యాఖ్యానించారు.నారా లోకేష్ 12 నెలల పాటు శ్రమించి, జాతీయ మార్గ దర్శకాలను సామరస్యంతో మార్పు చేయించి, ప్రపంచంలోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా గుగూల్ డేటా సెంటర్ ను తీసుకు రావడం గొప్ప విషయం అని పేర్కొన్నారు.హైదరాబాద్ కు మైక్రోసాఫ్ట్ రావడానికి నాడు చంద్రబాబు కృషి చేయగా, హైదరాబాద్ ప్రపంచ ప్రఖ్యాత నగరంగా పేరు పొందిందని గుర్తు చేశారు.అదే విధంగా లోకేష్ దార్శనిక దృష్టితో ఈ డేటా సెంటర్ రాకకు కృషి చేశారని వివరించారు.ప్రపంచంలోనే అమెరికా తర్వాత అతి పెద్దఏఐ హబ్ ను గుగూల్ క్లౌడ్ సంస్థ విశాఖ లో ప్రారంభించడానికి ఒప్పందం చేసుకోవడం చరిత్రలో మైలురాయి అని ఆయన అభిప్రాయపడ్డారు.

## తిరుపతి కలెక్టరేట్‌ను బాంబులతో పేల్చేస్తాం 15 రోజులుగా మెయిల్స్

**కలెక్టరేట్‌లో బాంబు పెట్టినట్లు మెయిల్ పంపిన దుండగులు**
**తనిఖీలు చేపట్టిన బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్**

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి నగరం



తిరుపతి నగరాన్ని ఉలిక్కిపడేలా మరోసారి బాంబు బెదిరింపులు వచ్చాయి. తిరుపతి కలెక్టరేట్‌ను బాంబులతో పేల్చేస్తామంటూ గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో రంగంలోకి దిగిన బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందం కలెక్టరేట్‌లోని వివిధ విభాగాలు, పరిసర ప్రాంతాలను పరిశీలించింది. కలెక్టర్ ఛాంబర్‌తో పాటు కార్యాలయంలోని వివిధ శాఖలకు చెందిన గదులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని నిర్ధరించారు. తిరుపతి కలెక్టర్ కార్యాలయ అధికారిక మెయిల్‌కు తమిళనాడు నుంచి బెదిరింపు మెయిల్ వచ్చినట్టు గుర్తించారు. గడచిన 15 రోజులుగా బాంబు బెదిరింపుల మెయిల్స్ వరుసగా రావడం కలకలం రేపుతోంది. కొద్ది రోజుల క్రితమే తిరుపతి ఎస్వీ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపు వచ్చింది. ఈమెయిల్‌లో సీఎం చంద్రబాబు పర్యటన కోసం ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద 5 ఆర్‌డీఎక్స్ ఐఈడీలు పెట్టినట్లు పేర్కొన్నారు. దీనికి ముందు ఈ నెల 3వ తేదీన ఈమెయిల్స్‌లో తిరుపతిలోని పలు ప్రాంతాల్లో ఆర్డీఎక్స్ పేలుడు పదార్థాలను పేల్చబోతున్నట్లు హెచ్చరికలు వచ్చాయి. ఐఎస్ఐ, మాజీ ఎల్?టీటీఈ మిలిటెంట్లు కలిసి కుట్ర పన్నుతున్నట్లు 2 అనుమానాస్పద ఈ-మెయిల్స్ వచ్చాయి. ఈ అనుమానాస్పద మెయిల్స్‌లో ఉగ్రవాదులు తిరుపతిలో 4 ప్రాంతాల్లో బాంబు పేలుస్తామని పేర్కొన్నారు. దీంతో ఆర్టీసీ బస్టాండ్, శ్రీనివాసం, విష్ణు నివాసం, కపిల తీర్థం ఆలయం, గోవిందరాజుల స్వామి ఆలయం పరిసర ప్రాంతాల్లో పోలీసులు, బాంబు నిర్వీర్య బృందాలు విస్తృతంగా తనిఖీలు చేశారు. నగరంలోని న్యాయమూర్తుల నివాస సముదాయం, కోర్టు ప్రాంగణం ప్రాంతాల్లోనూ పోలీసులు కట్టుదిట్టమైన భద్రత కల్పించారు. బీడీ టీమ్స్, స్నిపర్ డాగ్స్ సాయంతో ప్రతి మూలనూ పరిశీలించారు. ఐఎస్ఐ, ఎల్టీటీఈ మిలిటెంట్ల కుట్ర?: ఈమెయిల్ బెదిరింపుల్లో తమిళనాడు తిరువళ్లూర్ కేంద్రంగా ఐఎస్ఐ నెట్వర్క్, మాజీ ఎల్టీటీఈ మిలిటెంట్లు కుట్ర పన్నుతున్నట్లు సమాచారం ఉంది. దీన్ని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు, ఇంటెలిజెన్స్ విభాగం, సైబర్ సెక్యూరిటీ విభాగాలు కలిసి దర్యాప్తు చేస్తున్నారు. బాంబు బెదిరింపుల నేపథ్యంలో తిరుపతిలో పోలీసులు గస్తీ పెంచారు. ఇప్పుడు తాజాగా మళ్లీ మరోసారి బాంబు బెదిరింపు రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు...

# గొప్ప హిందూ ధర్మ పరిరక్షకుడు శ్రీకృష్ణ దేవరాయలు

**- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్**

ప్రజాభూమి, వేంపల్లె



గొప్ప హిందూ ధర్మ పరిరక్షకుడు శ్రీకృష్ణ దేవరాయలు అని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం నాడు స్థానిక పట్టణంలో శ్రీకృష్ణ దేవరాయలు 496వ వర్ధంతిని నిర్వహించారు. అనంతరం శ్రీకృష్ణ దేవరాయలు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు లెస్స అని 500 సంవత్సరాల క్రితం తెలుగు భాషను కీర్తించి గొప్ప పేరు తెచ్చిన మహనీయుడని అన్నారు. తన ఆస్థానంలో 8 మంది తెలుగు కవులకు చోటు ఇచ్చి అష్టదిగ్గజాలుగా కీర్తించారని తెలిపారు. భువన విజయం పేరుతో కళా వేదికను ఏర్పాటు చేసి ఎందరో కవులకు ఆశ్రయం ఇచ్చిన కవి పుంగవుడు అని అన్నారు. హిందూ ధర్మ రక్షణ కోసం వేణువేల భూముల ను ఆలయాలకు దానం ఇచ్చిన దానవేంద్రుడు అని అన్నారు. తన సామ్రాజ్యంలో ముత్యాలు రత్నాలు రాశులుగా పోసి అమ్మిన దృశ్యాలను కళ్ళకు కట్టినట్లు చూపించిన వ్యాపార ఆర్థికవేత్త అని అన్నారు. వ్యవసాయాన్ని సుసంపన్నం చేసేందుకు దేశ వ్యాప్తంగా పెద్ద పెద్ద చెరువులు కాలువలు ఆ కాలంలోనే నిర్మింపజేసిన రైతు బాంధవుడు అని తెలిపారు.

ప్రపంచంలోనే విజయనగర కీర్తి పతాకను ఎగరవేసిన గొప్ప చక్రవర్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతు సుమన్, శ్రీ లక్ష్మి వృషభాచలేశ్వర దేవస్థానం పాలకమండలి సభ్యులు సునీల్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివకృష్ణ, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు మునగల చంద్ర, రాము, ఎర్రబోయిన రవికుమార్, సాయి, వినోద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిఎం ప్రేమ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన ఆర్టీసీ సిబ్బంది



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల ఆర్టీసీ డిపో మేనేజర్ గా ప్రేమ్ కుమార్ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో పలువురు ఆర్టీసీ సిబ్బంది ఆయనకు శుక్రవారం శుభాకాంక్షలు తెలియజేశారు. డిఎంగా బాధ్యతలు స్వీకరించిన ప్రేమ్ కుమార్ గతంలో పులివెందుల డిపో పరిధిలో ఎం ఎఫ్ గా విధులు నిర్వహించి అదే స్థానంలో కుప్పం డిపోకు బదిలీ కాగా నేడు ప్రభుత్వ నిర్వహించినటువంటి బదిలీల్లో భాగంగా పులివెందుల డిపో మేనేజర్ గా పదోన్నతి కల్పిస్తూ బదిలీ అయి పులివెందులలో బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఆర్టీసీ సిబ్బంది, అసోసియేషన్ నాయకులు ఏ రామాంజనేయులు, ఏ డి సి సరస్వతి, గుజ్జారమ్మ,డి వై రత్నం,ఎల్ జి రాజు, ఎస్ నీలయ్య, బి మధు, ఎల్ ఆర్- వి ఆర్ సుధాకర్, నాయక్ ,ఎం నాయక్,వి జి వీరయ్య, ఆర్ఎస్ వాసులు, పెయింటర్ దాస్ రవి, మెకానికల్స్ మధు, చిన్నప్పలు గజమాల దుశాల్వతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ గతంలో ఇక్కడ పనిచేసిన అనుభవంతో సిబ్బందితో పరిచయంతో ఇక్కడ పరిస్థితులపై పూర్తి అవగాహనతో అందరి సహాయ సహకారా లతో కార్మికుల సంక్షేమం కోసం డిపో అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ సిబ్బంది కండక్టర్లు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## కృతజ్ఞతలు

**అసెంబ్లీలో వీఆర్ఏల సమస్యలను ప్రస్తావించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం**



ప్రజాభూమి, పులివెందుల

ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశా ల్లో, గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ) లుఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారి వాణిని అసెంబ్లీలో సమర్థవంతంగా వినిపించిన శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ) భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి శుక్రవారం ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం సభ్యులు ఆయన నివాసానికి వెళ్లి దుష్యాల్వాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సంఘం సభ్యులు ఎమ్మెల్సీ సన్మానిం చి, వారి సమస్యలను తెలియజేస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థలో వీఆర్ఏలు పోషిస్తున్న కీలక పాత్ర అయినప్పటికీ వారు ఎదుర్కొంటున్న వేతనాల సమస్యలు, ఇతర సౌకర్యాల లేమిని అసెంబ్లీలో చర్చకు తీసుకురా వడం ద్వారా వీఆర్ఏల ఆత్మవిశ్వాసాన్ని పెంచారని సంఘం నాయకులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా తమ సమస్యల పరిష్కారం కోసం ఆయన మద్దతు కొనసాగించాలని వారు కోరారు.ఈ సందర్భంగా భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం తన బాధ్యతగా భావిస్తున్నా నని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి తెలిపారు. గ్రామ రెవెన్యూ సహాయకులు తమ సేవలను నిస్వార్థంగా అందిస్తున్నారని, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘానికి చెందిన పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## అంధులకు అన్నదానం

ప్రజాభూమి, పులివెందుల(లింగాల)



సింహాద్రిపురం మండలం వైకాపా అధ్యక్షుడు శ్రీకాం త్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని పట్టణం లోని శ్రీనివాస థియేటర్ సమీ పంలో ఉన్న వీరనారాయణ అంధుల ఆశ్రమంలో జిల్లా చేనేత ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో అంధు లకు అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ముందుగా ఆయన జన్మదిన కేకును కట్ చేసి వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ,సుఖ సంతోషాలతో, ఉండాలని వారు ఆయనను దీవించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ శ్రీకాంత్ రెడ్డి ఇలాంటి పదవులు మరెన్నో అధిరోహించాలని ఆకాం క్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## శ్రీకృష్ణదేవరాయలు గొప్ప చక్రవర్తి

**పులివెందుల బలిజ సంఘం అధ్యక్షుడు**

ప్రజాభూమి పులివెందుల



భారతదేశ చరిత్రలో విజయనగర సామ్రాజ్య చక్ర వర్తి శ్రీకృష్ణ దేవరాయలు ఒక మరుపురాని చక్రవర్తి అని వక్తలు కొనియాడారు. శ్రీకృష్ణదేవరాయల వర్ధంతిని పురస్కరించుకొని పులివెందులలోని పూలంగల సర్కిల్లో ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం అధ్యక్షుడు ప్రసాద్, నాయకులు, ఆర్పిఎఫ్ నాయకులు ఇతర ఇతరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ దక్షిణ భారత దేశంలో గొప్ప పరిపాలనకు నిదర్శనంగా శ్రీకృష్ణదేవరాయ లు నిలిచారన్నారు. అంతే కాకుండా ఎన్నో ఆలయాల నిర్మించి ఆధ్యాత్మికంగా ఆయన ఎంతో సేవ చేశారన్నారు. ముఖ్యంగా దేశభాషలందు తెలుగు లెస్స అని తెలుగు భాష అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియారడారు. ప్రతి ఒక్కరూ శ్రీకృష్ణదేవరాయల బాటలో నడవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో, కార్యదర్శి ఐటిఐ ఆంజనేయులు, సంఘ నాయకులు ఏరువా వెంకటసుబ్బయ్య, బతాల శేఖర్, సోపాల వీర, సీనియర్ జర్నలిస్టు అల్లం రంగనాయకులు రాయల్ ,అమ్మకుపల్లి బాబు, యోగ గురుజి ఓం ప్రకాష్, ఆర్పిఎఫ్ నాయకులు శ్రీపతి చక్రవర్తి, శ్రీపతి పెద్దబాలుడు,పూల సాగర్ ,ప్రతాప్ ,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

**ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్**

**ప్రజాదర్బార్ లో బీటెక్ రవి**



ప్రజాభూమి,పులివెందుల

ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని బీటెక్ రవి అన్నారు. శుక్రవారం ఆయన టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గం నుండి వచ్చిన ప్రజల నుండి పలు సమస్యలను సావదానంగా విని , వారిచ్చిన అర్జీలనుస్వీకరించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను విని సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను అన్నారు. పులివెందుల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే నా ప్రధాన ధ్యేయం అని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒకటి ఒకటి నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. జెడ్పిటిసి ఎన్నికలలో రైతుల కు ఇచ్చిన హామీ మేరకు కృష్ణా జలాలను యర్రబల్లె చెరువుకు తెప్పించడం కూడా జరిగిందన్నారు. ఇంకా 40 రోజులు పాటు యర్రబల్లె చెరువుకు నీళ్లు వస్తూనే ఉంటాయన్నా రు. యర్రబల్లె చెరువుకు నీళ్లు తెప్పించడం వల్ల చుట్టుపక్కల బోర్లు రీఛార్జ్ అయ్యి బోర్లలో నీరు సమృద్ధిగా వస్తుందని, రైతుల కళ్ళలో ఆనందం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బొజ్జా వారి వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన రామగోపాల్ రెడ్డి దంపతులు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో కడప జిల్లా పార్లమెంటు కార్యదర్శి బొజ్జా మైసూరా రెడ్డి సోదరుడు బొజ్జా శివానంద రెడ్డి , యశోద కుమారి ల వివాహ మహోత్సవ వేడుకలకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆయన సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. తదనంతరం వివాహ వేడుకల్లో పాల్గొన్న వారిని ఆప్యాయంగా పలకరిస్తూ మాటామంతి కలిపి కాసేపు ముచ్చటించారు<.

## విజయనగర సామ్రాజ్య వీరుడు శ్రీకృష్ణ దేవరాయలు

**- జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్**




ప్రజాభూమి, వేంపల్లె

దేశ భాషలందు తెలుగు లెస్స అని జాతి వైభవాన్ని ప్రపంచ నలుమూలలకు తెలియచెప్పిన విజయ నగర సామ్రాజ్య వీరుడు అఖండ భారత మహా వీరుడు ఎందరికో ఆదర్శంగా నిలిచిన ధీర దిగ్గజం శ్రీకృష్ణ దేవరాయలు అని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత, ఛలో పిఠాపురం సమన్వయ కర్త డా దాసరి రవిశంకర్ అన్నారు. శుక్రవారం స్థానిక పట్టణంలోని ఆయన కార్యాలయంలో శ్రీకృష్ణ దేవరాయలు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ కృష్ణ దేవరాయలు 1509 ఫిబ్రవరి 4 న విజయనగర సింహాసనాన్ని అధిష్టించాడని చెప్పారు.1529 అక్టోబర్ 17 మరణించాడని అన్నారు. శ్రీకృష్ణ దేవరాయులు పాలనలో విజయ నగర సామ్రాజ్యం అత్యున్నత స్థితికి చేరుకుందని తెలిపారు. శ్రీకృష్ణ దేవరాయలను తెలుగు, కన్నడ ప్రజలు భారతదేశాన్ని పాలించిన గొప్ప చక్రవర్తులలో ఒకడుగా అభిమానిస్తారని దాసరి రవిశంకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంగులయ్య, ఆంజనేయులు నాయక్, బుజ్జమ్మ, రామసుబ్బయ్య, నాగిరెడ్డి, భాష తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల స్ఫూర్తి – ప్రస్తుత విద్యార్థుల ప్రగతి

**తొండూరు జెడ్పీ హైస్కూల్‌లో స్ఫూర్తిదాయక కార్యక్రమం**




ప్రజాభూమి, తొండూరు

తొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్ఫూర్తిదాయక కార్యక్రమం నిర్వహించబడింది. 2025 పదవ తరగతి ఫలితాలలో 500 మార్కులకుపైగా సాధించిన 13 మంది ప్రతిభావంతులైన విద్యార్థులను పూర్వ విద్యార్థుల నిధి ద్వారా నగదు బహుమతులతో సత్కరించారు.ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శ్రీ రామిరెడ్డి, వెంకటరామిరెడ్డి, పూర్వ విద్యార్థులు రమణారెడ్డి, గుజ్జుల కృష్ణారెడ్డి హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి. సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో, ఆయన స్వయంగా విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు. గణిత ఉపాధ్యాయుడు మచ్చా వెంకటరమణ కూడా తనవంతుగా గణితంలో అత్యధిక మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులను ప్రోత్సహిస్తూ బహుమతులు అందించారు. దీన బంధు వికలాంగుల సంక్షేమ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి 10000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, "పూర్వ విద్యార్థుల సహకారం పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ఉత్సాహానికి మూలస్తంభం. నేటి విద్యార్థులు రేపటి పూర్వ విద్యార్థులు కావాలి, అప్పుడు మాత్రమే ఈ స్ఫూర్తి శాశ్వతం అవుతుంది" అన్నారు.కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. ఈ పూర్వ విద్యార్థుల సహకారం ప్రస్తుత తరాలకు ఒక ప్రేరణగా నిలిచింది.



## ఇద్దరు ముఖ్యమంత్రులుగా ఉన్న వైయస్ కుటుంబానికి సతీష్ రెడ్డి సలహాలు ఇవ్వడం విడ్డూరంగా ఉంది

**దుష్యంత్ రెడ్డిని అడ్డం పెట్టుకున్న మేము తగ్గేదే లేదు**

**పులివెందుల మున్సిపాలిటీ కైవసం చేసుకుంటాం : బీటెక్ రవి**

ప్రజాభూమి,పులివెందుల

ఇద్దరు ముఖ్యమంత్రులుగా ఉన్న వైయస్ కుటుంబానికి సతీష్ రెడ్డి సలహాలు ఇవ్వడం విడ్డూరంగా ఉందని, ఐదేళ్లలో పులివెందుల ఏమి అభివృద్ధి చెందిందో చెప్పాలని,పులివెందులలో రియల్ ఎస్టేట్ కుదేలైందని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ వారిని నామినేషన్లు వేయనీయ రని వైసీపీ నేత సతీష్ రెడ్డి అనడం హాస్యాస్పదం అని పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) అన్నారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జరగబోయే ఎన్నికలలో వైకాపా నాయకులు ఓటమి భయంతో నే టీడీపీపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. మొన్న జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికలో 11 మంది నామినేషన్లు వేశారు. రీ పోలింగ్ జరిగిన చోట్ల మూడంచెల భద్రత మధ్య ఎన్నికలు జరిగినా వైసీపీకి డిపాజిట్ కూడా రాలేదన్నారు.65 వేల ఓట్లతో గెలిపించిన పులివెందుల ప్రజలను సతీష్ రెడ్డి ఉద్దేశించి చెత్త ఏరిపారేస్తా అనడం ప్రజలను అవమానించడం కాదా అన్నారు. టిడిపి నుంచి వైకాపాలో చేరిన సతీష్ రెడ్డి ఇప్పుడు నిద్రలేని రాత్రులు గడుపుతు న్నారన్నారు. ఎన్నో సంవత్సరాలుగా గెలుస్తున్న వైఎస్ కుటుంబానికి సతీష్ రెడ్డి సలహాలు ఇవ్వడం విడ్డూరం. నువ్వు వైసీపీలోకి రాకముందు వైఎస్ కుటుంబానికి ఎలాంటి అవమానాలు లేవన్న చర్చ పులివెందులలోనడుస్తోందిఅన్నారు. ఈవిషయం సతీష్ రెడ్డి ముందుతెలుసుకోవాలి అన్నారు. ఇద్దరు ముఖ్యమంత్రులుగా ఎన్నికైన పులివెందు లలో ఏం అభివృద్ధి జరిగింది? అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికలు లేకపోయినా చెప్పినట్లే య ర్రబల్లె చెరువుకు నీళ్ళు తెచ్చాం,యర్రబల్లె చెరువుకు ఇంకా 40 రోజులపాటు నీళ్లు వస్తూనే ఉంటాయి అన్నారు. జరగబోయే ఎన్నికలలో నామినేషన్లు వేయనీరు అనే అసత్య ప్రచారం వైకాపా నాయకులు మానుకోవాలని ఆయన హితవుపలికారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పులివెందుల సమస్యలు తీర్చడానికి టీడీపీని గెలిపించుకుని ముందుకు వెళతాం అన్నారు. దుష్యంత్ రెడ్డిని అడ్డం పెట్టుకున్నా,ఎవరు వచ్చినా మేము తగ్గేదే లేదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె వెంకటరామిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యమంలా కోటి సంతకాలు సేకరణ

**మెరిగ మురళీధర్**



ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు రూరల్

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ కోటి సంతకాలు సేకరణ కార్యక్రమాన్ని ఈ రోజు గూడూరు నియోజకవర్గం చిల్లకూరు మండలం నెల్లబల్లి రెట్టపల్లి, ముత్యాలపాడు, పరిచర్లవారి పాలెం, తిప్పగుంటపాలెం పంచాయతీల రచ్చబండ కార్యక్రమంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మరియు గూడూరు నియోజకవర్గ ఇంచార్జి మెరిగ మురళీధర్ పాల్గొన్నారు. ఎమ్మెల్సీ మేరీగా మురళీధర్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం పేదలకు వైద్య విద్యను దూరం చేసేలా ప్రైవేటీకరణ నిర్ణయం తీసుకుందని విమర్శించారు.

జగన్మోహన్ రెడ్డి పాలనలో 17 కొత్త మెడికల్ కాలేజీలు మంజూరై, 5 పూర్తికాగా, 12 నిర్మాణ దశలో ఉన్నాయని వీటిని ప్రైవేటీకరించడం దారుణమని ఆయన అన్నారు. ప్రజల ఆరోగ్యం, విద్య హక్కులను కాపాడేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలో ప్రవేట్ పరం చేసేందుకు కుట్ర పన్నడం దారుణమని ఎమ్మెల్సీ మేరీగా మురళి అన్నారు. విద్యార్థులకు మెడిసిన్ చదువు దూరం చేసేందుకు పి4 కింద మెడికల్ కళాశాలలో ప్రైవేట్ పరం చేస్తుందని దుయ్య బట్టారు. అనంతరం సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి చిల్లకూరు మండల అధ్యక్షులు యద్దల.మధుసూదన్ రెడ్డి, ఎస్ఇసి సభ్యులు వేమా రెడ్డి కుమార్ స్వామి రెడ్డి, ఓడూరు బాల కృష్ణ రెడ్డి, యళ్ల.శ్రీనివాసులు రెడ్డి, నంద వరం.సుబ్బారావు, సనత్ రెడ్డి, అశోక్ రెడ్డి, ఇస్మా యిల్, ప్రణీత్ రెడ్డి, చెన్నవరపు. కిషోర్, సునీల్ రెడ్డి, నక్క.మల్లికార్జున, గడ్డం.రాజేష్, తదితర నాయకులు, అనుబంధ సంస్థల నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# విద్యారంగ సమస్యలపై బస్సు జాత

**-పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి**
**-మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చర్యలు మానుకోవాలి**
**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షాబీర్ భాష**




ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇచ్చాపురం నుండి హిందూపురం వరకు బస్సు జాత నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు షాబీర్ భాషా, జిల్లా నిర్మాణ బాధ్యులు వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిర్వహిస్తున్న ఈ జాతను విజయవంతం చేయాలని కోరారు. శుక్రవారం స్థానిక ఎన్జీవో హోం లో బస్సు జాతకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షిస్తూ, ప్రభుత్వ విద్యను కాపాడాలన్నారు.

అలాగే మూసివేయన పాఠశాలలను పున ప్రారంభించాలని కోరారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు జీవో నెంబర్ 107, 108, 77 జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర పోస్టులు భర్తీ చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఇచ్చాపురం నుంచి హిందూపురం వరకు ఈ నెల 22 వ తేదీ నుండి నవంబర్ 12 వ తేదీ వరకు బస్సు జాత నిర్వహించడం జరుగుతుందన్నారు. అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పిపిపి విధానాన్ని ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం లో ఉన్న మెడికల్ కళాశాలను పిపిపి లో భాగంగా ప్రైవేటీకరణ చర్యలను మానుకొని వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. డిగ్రీ, ఇంజనీరింగ్ పీజీ, చదువుకున్న విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ.6400 కోట్లు విడుదల చేయాలని పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యను కాపాడాలని, గత ప్రభుత్వం లో మూసి వేయబడ్డ పాఠశాలలను పున ప్రారంభించాలని తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీ అరికట్టి ఫీజు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువుకున్న దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న 3420 ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు.

ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టల్ లో మౌలిక వసతులు కల్పించి పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు కాస్మోటిక్స్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలంలో జూనియర్ కళా శాల, నియోజక వర్గం లో డిగ్రీ, పాలిటెక్నిక, ఐటిఐ కళాశాలలను ఏర్పాటు చేయాలన్నారు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ విశ్వవిద్యాలయంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బస్సు జాతాలో భాగంగా నవంబర్ 11 తేదీన హిందూపురం పట్టణంలోకి రావడం జరుగుతుందని, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి, నరసింహమూర్తి , శేషం మహేంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు, చంద్ర శేఖర్, యశ్వంత్, తేజ, బన్ని, గణేష్ యాదవ్, కిరణ్, గణేష్, అజయ్, అశోక్, లోకేష్, ఎల్లాద్రి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
జనరల్
శనివారం, అక్టోబరు 18, 2025




## 'శుభప్రదం' షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి హాజరైన నైరుతి రెడ్డి

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:

గుంతకల్లు పట్టణంలో రైల్వేస్టేషన్ రోడ్డులో నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ లో శుక్రవారం ప్రారంభించిన శుభప్రదం షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక వైసిపి మాజీ ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి కుమార్తె వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి హాజరయ్యారు. ఈ మేరకు ఈ శుభప్రదం షాపింగ్ మాల్ శుక్రవారం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని యాజమాన్యం గత కొద్ది రోజులుగా పట్టణంలో విస్తృతంగా ప్రచారం చేసింది. ఈ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఇటీవల విడుదలైన మిరాయ్ చిత్ర కథానాయక రితిక నాయక్, సంక్రాంతికి వస్తున్నాం చిత్ర కథానాయక ఐశ్వర్య రాజేష్ ల చేతుల మీదుగా అట్టహాసంగా షాపింగ్ మాల్ ను ప్రారంభించారు. ఇందులో భాగంగా వీరితోపాటు స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి హాజరయ్యారు. ఈమెకు షాపింగ్ మాల్ యాజమాన్యం ఘన స్వాగతం పలికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ వి ఐ ఎస్ ఎంబీఏ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ ఓంకారప్ప, వైసిపి నాయకురాలు జయసుధ, జయరాం రెడ్డి, వాలంటరీ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు పవన్ కుమార్, బోనాల ప్రకాష్, మణి తదితరులు పాల్గొన్నారు.



## తూమకుంటలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తూమకుంట పంచాయతీ పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులను నిర్వహించినట్లు సర్పంచ్ రత్నమ్మ తెలిపారు. శుక్రవారం పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా ప్రజా ఆరోగ్యము నిమిత్తం రహదారులకు ఇరువైపులా ఉన్న చెత్త దిబ్బలు తొలగింప చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఇంటింటా చెత్త సేకరణపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పంచాయతీ పరిశుభ్రతకు ప్రజలందరూ సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కెంచరాయప్ప , ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పరిగి మండల పరిధి లోని శీగుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ఎం.చలపతి ఇటీవల సత్యసాయి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం పాఠశాలలో మండల విద్యాశాఖాధికారులు లక్ష్మీదేవి, శేషాచలం ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల శిక్షణలో రిసోర్స్ పర్సన్ గా, పర్యావరణ పరిరక్షణకు , మత్తు పదార్థాల వ్యసనానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేయడంలో, విద్యార్థుల కు బోధన లోను చలపతి చేసిన సేవలను కొనియాడారు. మంచి ఉపాధ్యాయుడు సమాజానికి మార్గదర్శకులని, మరిన్ని సేవలతో ఇంకా ఉన్నతికి చలపతి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం మండల పరిధిలోని ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రజలు,అధికారులు చలపతిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు క్రాంతి భాష, మనోజ్ ఆరాధ్య, జ్యోతిర్మయి, వనజ, లక్ష్మీనరసప్ప, రామమూర్తి, కృపాసత్య రాజు, బాబా ఫక్రుద్దీన్, బుక్కపట్నం డైట్ కళాశాల ఆచార్యులు ఆదర్శ్, ప్రభాకర్, యూటీఫ్, ఏ పి టి ఎఫ్, సంఘాల నాయకులు, సత్యవతి, వెంకటేష్, రవిశేఖర్, మహంతేష్, ఉపాధ్యాయులు సుదాకరరెడ్డి, కె.గోపాల్, ఏ.గోపాల్ విశ్వనాథ్, నాగరాజు, ప్రదీప్, సోమశేఖర్, ఇతర పాఠశాలలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## మీడియా పాత్ర ఎంతో కీలకం

**అభినందన సభలో ఎస్పీ ప్రశంస**
**ప్రజా కళావేదిక ఆధ్వర్యంలో ఘనంగాసీనియర్ జర్నలిస్టులకు సత్కారం**

ప్రజాభూమి, తిరుపతి

ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా పాత్ర ఎంతో కీలకమని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు అన్నారు. సామాజిక మాధ్యమాలను కూడా మంచి పనుల కోసమే వినియోగించాలని ఆయన సూచించారు. ప్రజా కళావేదిక ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో పలువురు సీనియర్ జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సంస్థ వ్యవస్థాపక చైర్మన్ అరవ జయపాల్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, సుధీక్ష గ్రూప్ కంపెనీల అధినేత, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ - డా. వి.వి గిరిల మనవడు డాక్టర్ గౌరవరం సుబ్రహ్మణ్యం శర్మ పాల్గొని ప్రసంగించారు. విశిష్ట అతిథులుగా శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఉపాధ్యక్షుడు, ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, విశ్రాంత లెక్చరర్ కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ సి. నారాయణస్వామి హాజరై మాట్లాడారు. సమాజ అభివృద్ధి శాంతిభద్రతల పరిరక్షణలో మీడియా సహకారం మరువలేనిదని ఎస్పీ అన్నారు. మీడియా సంస్థలు, జర్నలిస్టులు అందించే సహాయం ఎంతో విలువైనదని, ఎప్పటికీ గుర్తుండిపోయేదని అన్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంలో, అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలియజేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తారన్నారు. మీడియా సహకారంతోనే ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం అవుతాయన్నారు.

శాంతిభద్రతలు, జిల్లా అభివృద్ధి వంటి అంశాలలో అధికారులకు మీడియా తన వంతు సహకారం అందిస్తుందన్నారు. డాక్టర్ సుబ్రమణ్య శర్మ మాట్లాడుతూ, సామాజిక, రాజకీయ సంఘటనలను ప్రజల ముందుంచడంలో మీడియా ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. జర్నలిస్టులకు సహకరించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. తన సంస్థల ద్వారా ఎంతో మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంపొందించానని వివరించారు. ఈ సందర్బంగా జర్నలిజం ప్రాముఖ్యతను వివరించేలా అరవ జయపాల్ రాసిన చైతన్య గీతాన్ని కళాకారులు చలపతి, సుమతి, కృష్ణకుమారి బృందం ఎంతో చక్కగా ఆలపించారు. అనంతరం పలువురు సీనియర్ జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల జర్నలిస్టులు, ఉప సంపాదకులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, వెటరన్ జర్నలిస్టులు, విశ్రాంత పాత్రికేయులు, కవులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ హాస్టల్ విద్యార్థినిలకు రక్షణ కల్పించాలి

**-కళాశాల ముందు పిడిఎస్ యూ ధర్నా**



నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థినిలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్ లో ఉంటున్న విద్యార్థినిలకు రక్షణ కల్పించాలని పిడిఎస్ యూ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి డిమాండ్ చేశారు. ఇటీవల పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్ లోకి గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించి విద్యార్థినుల సెల్ ఫోన్, నగదు దోచుకెళ్లాడు. దీంతో శుక్రవారం విద్యార్థులకు రక్షణ కల్పించాలని విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థినిలు కళాశాల ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్ లో దాదాపుగా 175 మంది విద్యార్థినిలు విద్యాభ్యాసం సాగిస్తున్నట్లు తెలిపారు. కొన్ని రోజుల క్రితం హాస్టల్ లో దొంగతనం జరిగిందని, అది జరిగినప్పటి నుండి విద్యార్థులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నట్లు వాపోయారు. రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు హాస్టల్ బయట నుంచి లైట్లు వేస్తూ భయపెట్టిస్తున్నారని విద్యార్థినిలు చెబుతున్నట్లు పేర్కొన్నారు. ఈ హాస్టల్ స్టూడెంట్ మేనేజ్ మెంట్ హాస్టల్ కావడంతో ప్రతి రూపాయి విద్యార్థులే వేసుకొని ఈ హాస్టల్ వార్డెన్ ద్వారా నిర్వహణ చేస్తారని, అలాంటి హాస్టల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థిలకు అందించడం లేదని ఆరోపించారు. హాస్టల్ వద్ద ప్రహరీ గోడ కూలిపోయి పడిపోయిందని తెలిపారు. కూలిపోయిన ప్రహరీ నిర్మించి హాస్టల్ లో ఉంటున్న విద్యార్థినిలకు రక్షణ కల్పించాలన్నారు. దీనికి తోడు రాత్రి సమయంలో సెక్యూరిటీని ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థినిలు హాస్టల్ మేనేజర్ తో ఏమైనా సమస్యలు చెప్పడానికి వెళ్తే సరిగా స్పందించకుండా నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తున్నారని వాపోయారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థినిల సమస్య లను పరిష్కారం చేయాలని కోరారు. ఈ సమస్యలను పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ఇన్చార్జి ప్రిన్సిపాల్ కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థినిలు, విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## కేఎస్ఆర్ గర్ల్స్ హైస్కూల్లో ఎంపీ నిధులతో ఆర్వో ప్లాంట్



**పరిష్కారమైన నీటి సమస్య**
**అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు కృతజ్ఞతలు**

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి

అత్యధికంగా విద్యార్థులు ఉన్న కె ఎస్ ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు, అనంతపురం ఎంపీ నిధుల ద్వారా ఆర్ఓ ప్లాంట్ ద్వారా నీటి సమస్యను అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పరిష్కరించారు. శుక్రవారం అనంతపురం పట్టణంలోని వేలాది పేద విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చినటువంటి, జిల్లాలో అనేకమంది విద్యార్థులకు ఉన్నత అవకాశాలు కల్పించిన కే ఎస్ ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ, దాదాపు 1,500 మంది విద్యార్థులు చదువుతున్న ఈ పాఠశాలకు తాగునీటి సౌకర్యం అత్యవసరమని తెలుసుకున్న అనంతరం అనంతరం, ఎంపీ తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల ద్వారా రూ.5 లక్షలు కేటాయించి ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయించామన్నారు.ఇకపై విద్యా ర్థులు నీటి కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని తక్షణమే పూర్తి చేశామని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం ద్వారా పేద విద్యార్థులకు ఉచిత భోజనంతో పాటు మంచినీటి సదుపాయం కల్పించడం ద్వారా వారి ఆరోగ్యం బాగుంటూ, చదువులో మరింత ముందుకు సాగడానికి ఇది ఉపయోగపడుతుందన్నారు. అలాగే , విద్యార్థులను ఉద్దేశించి ఎంపీ మాట్లాడుతూ "ప్రతి విద్యార్థి హార్డ్ వర్క్‌తో పాటు స్మార్ట్ వర్క్ నేర్చుకోవాలి. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడూ చెబుతున్నట్లుగా తెలివిగా పని చేయడం ద్వారానే విజయాన్ని సాధించ వచ్చు" అని సూచించారు. అలాగే యువ గళం పాదయాత్ర ద్వారా మంత్రి నారా లోకేష్ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు.ప్రభుత్వం రాష్ట్రా నికి, దేశానికి అనేక పెట్టుబడులు రాబట్టి, ఉపాధ్యాయ నియామక ప్రక్రియను పూర్తి చేసి, నిరుద్యోగిత తగ్గించేందుకు కట్టుబడి ఉందని ఎంపీ "భారత ప్రధాని నరేంద్ర మోడీ.. దేశం కోసం 'ఆపరేషన్ సింధూర్' ద్వారా ప్రజలందరిలో ధైర్యం నింపారు. మనమందరం ఆ స్ఫూర్తితో సమాజానికి ఉపయోగపడేలా కృషి చేయాలి" అని కోరారు.తన ప్రసంగంలో ఎంపీ అందమైన ఉదాహరణలు ఇస్తూ.. మొక్క జీవితం లాగానే మనిషి జీవితమూ ఇతరులకు ఉపయోగపడేలా ఉండాలని, మొక్క నీడ, గాలి, ఆహారం అందించి చివరికి నేలలో కలిసిపోయినట్టే మనిషి కూడా తన జీవితాన్ని సమాజానికి అంకితం చేయాలని తెలిపారు.అలాగే పట్టుపు రుగు తన జీవితం అంతా ధారపోసి మనుషుల కోసం పట్టు వస్త్రాలు అందించినట్టుగా ప్రతి మనిషి కూడా తన జీవితంలో సమాజానికి ఏదో ఒక విధంగా ఉపయోగపడాలని విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. విద్యార్థులందరూ మంచి మార్కులు సాధించి, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ప్రసాద్ బాబు, అనంతపురం మండల విద్యాధికారి లక్ష్మీదేవి, పాఠశాల హెడ్మాస్టర్ బాలకృష్ణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు నారాయణస్వామి, ఆంజ నేయులు, స్థానిక నాయకులు స్వామి దాసు, పరమేష్, సత్యరామ్, నరసింహు లు, కృష్ణ య్య, ఆదినారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా జిల్లా విద్యాధికారి శ్రీ ప్రసా ద్ బాబు గారు మాట్లాడుతూపేద విద్యార్థుల అవసరాలను తీర్చేందుకు, నీటి వంటి మౌలిక వసతులను కల్పించినందుకు ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ గారిని అభినందిం




## ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం మంత్రి లక్ష్యం : హరీష్ బాబు



ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తాడిమర్రి మండలంలోని సీ.సీ.రేవు, మరి మేకలపల్లి గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న రాకపోకల సమస్యపై తక్షణ స్పందన వ్యక్తం చేశారు. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (సిబిఆర్) ద్వారా ముంపు కారణంగా ప్రస్తుత రహదారి పూర్తిగా ఉపయోగించరానిదిగా మారి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సమాచారం అందిన వెంటనే, మంత్రి సత్య కుమార్ యాదవ్, ఆర్ & బి శాఖ మరియు పులివెందుల బ్రాంచ్ కెనాల్ (పి బి సి) అధికారులకు కొత్త రహదారి నిర్మాణంపై సంయుక్త ఇన్స్పెక్షన్ నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాల మేరకు, శుక్రవారం ఆర్ & బి అధికారులు, పి బి సి ఇంజినీర్లు, ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు లు సంయుక్తంగా ఆ ప్రాంతాన్ని సందర్శించి, కొత్త రహదారి వేయడానికి అనువైన ట్రాక్ మరియు సైట్ పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ,.. ముంపు కారణంగా ఈ ప్రాంత ప్రజలు చాలా కాలంగా రాకపోకల్లో ఇబ్బందులు పడుతున్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కృషి జరుగుతోంది. రోడ్ పనులు త్వరితగతిన ప్రారంభమై ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు అదే విధంగా ఆయన ఆ ప్రాంత ప్రజలకు భరోసా ఇస్తూ, సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది. ఈ రహదారి నిర్మాణం పూర్తవగానే సీ.సీ. రేవు మరియు మరి మేకలపల్లి ప్రజల రాకపోకల సమస్యలు శాశ్వతంగా తీరతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డి.ఈ పుల్లంరావు, ఏ.ఈ.ఈ. మహాలక్ష్మి, పీబీసీ డి.ఈ. చంద్ర సురేష్, ఏ.ఈ.ఈ. హనీఫ్, బిజెపి నాయకులు సీసీ రేవ్ సోమశేఖర్ రెడ్డి, రమేష్ రెడ్డి, రమణ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677